

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

3-2-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 3 పేజీలు: 12 వెల: 6.50



తిరుమలలో రథసప్తమికి విస్తృత ఏర్పాట్లు 3లో

ఢిల్లీలో ఆప్, బిజెపి పోటా పోటీ నిరసనలు 3లో







శుక్రవారం న్యూఢిల్లీలో దీక్ష చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల, నాయకులు

# ప్రత్యేక హోదా ఇకనైనా ఇవ్వండి

## ఢిల్లీలో షర్మిల దీక్ష

**విజయవాడ,ఫిబ్రవరి 2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా,విభజన హామీల అమలు కోరుతూ ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఢిల్లీలో దీక్ష చేపట్టారు.ఏపీ భవన్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట రాష్ట్ర కాంగ్రెస్‌నేతలతో కలిసి దీక్ష చేసారు.ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ ఏపీకి 10యేళ్ళ పాటు ప్రత్యేక హోదా కొనసాగిస్తున్నారు.తిరుపతిలో జరిగిన సభలో ప్రధాని నరేంద్రమోడీ ఈ మాట చెప్పారు.విభజనచట్టంలోని హామీలను ఎందుకు ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు.దుగ్గరాజపట్టణం పోర్టు నిర్మిస్తామన్నారు. సీమాంధ్రను స్వర్ణాంధ్ర చేస్తామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రజలకు మాటిచ్చారు.ఇచ్చిన హామీలన్ని ఏమయ్యాయని కాంగ్రెస్ పార్టీ,ఏపీ ప్రజలు తరపున తాను అడుగుతున్నా,ఇవాళ రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయిం దన్నారు. కేవలం ఓటు బ్యాంకు కోసం ఏవేవె మాయ మాటలు చెప్పి, వాటిలో ఏ ఒక్కటి నేరవేర్చ లేద న్నారు.చివరకు విశాఖ స్టీల్‌ను ప్రైవేటీ కరించాలని ప్రయత్నిస్తూ మరోసారి ఏపీ

>>2

# ఎస్సీ, ఎస్టీలకు వెన్నుదన్నుగా ఉంటాం



## అత్యాచారం, హత్యకు గురైనవారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం

## బాధితులకు రూ.10లక్షల పరిహారం

## ఎస్సీ, ఎస్టీల కాలనీల పరిశీలనకు కలెక్టర్లు, ఎస్పీలు: సిఎం జగన్

**విజయవాడ, ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎస్సీ.ఎస్టీ వర్గాల సామాజిక పరిరక్షణ కోసం పూర్తి స్థాయి కార్యచరణను ప్రభుత్వం చేపట్టింది.ఈ విషయంలో అత్యంత పకడ్బందిగా వ్యవహారించాలని సీఎం జగన్ పోలీసుశాఖ,సాంఘిక సంక్షేమశాఖ అధికారులకు ఆదేశించారు. ఈ చట్టానికి సంబంధించి ఆయన అధికారులతో మౌఖికంగాను,వర్చువల్‌గాను పలు అంశాలపై చర్చించారు.రాజ్యాంగం పట్ల మనం అపారగౌరవంతో ఉన్నామన్నారు.బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో మనం రాజ్యాంగ నిర్దేశిత చట్టాలను అమలు చేస్తున్నామన్నారు. విజయ వాడలోని అంబేద్కర్ శిలాశిల్పం స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ మన పాలనా విధానాలకు నిదర్శనమన్నారు.గత ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీల ఆత్మ గౌరవానికి భంగం కలిగించే రీతిలో వ్యవహారించాయన్నారు. వారి కనీస హక్కులకు భంగం కలుగుతున్నా,నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహారించాయన్నారు.ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలులో గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్నారు.ఎస్సీ,ఎస్టీల పట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహారించిందన్నారు.ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ,ఎస్టీల సంక్షేమంపైన దృష్టి పెట్టలేదన్నారు.అయితే తమ ప్రభుత్వం ఇకపై ఈ శోచనీయ పరిస్థితులుండవన్నారు. జరిగిందెదో జరిగిపోయిందన్నారు.ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు.ఇప్పటికి విపక్షం బుద్ధి మారలేదన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తు ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని సీఐడీలోని ఎస్సీ,ఎస్టీ యాక్ట్ పరిధిలోని కేసుల దర్యాప్తు వింగ్ స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దర్యాప్తునకు సంబంధించి ఎస్ఓపీ పంపాలన్నారు. దర్యాప్తులో ఈ ప్ర క్రియను అనుసరిస్తున్నారా,లేదా అన్న దానిపై సమీక్ష చేయాల్సి వుందన్నారు.లోటు పాట్లును సరిదిదుకుంటూ ముందుకు వెళ్ళాలన్నారు.అణగారిన వర్గాలకు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు.ఇప్పటికే గ్రామ సచివాలయాలను వారంలో ఒక సారి కలెక్టర్లు సందర్శించడాన్ని తప్పని సరి చేసామన్నారు.ఇకపై వారానికి ఒక సారి జిల్లా కలెక్టరు,జిల్లా ఎస్పీలు కలిసి ఎస్టీ,ఎస్సీ కాలనీల్లోకి వెళ్ళాలన్నారు. తద్వారా పోలీసులు అణగారిన వర్గాల సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు వారికి దగ్గరవుతారన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న నేరాల్లో బాధితులకు రూ.10లక్షల నష్ట పరిహారం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం దేశంలోనే ఒక్క ఆంధ్రప్రదేశ్ అని ప్రశంసించారు.ఆరేళ్ళ డేటాను చూస్తే 2021లో ఎస్సీ,ఎస్టీల హత్య కేసుల్లో కేసుల్లో భారీ తగ్గుదల కన్పించిందన్నారు.అత్యాచార కేసుల్లో(376ఐపిసి) 20శాతం వరకు తగ్గుదల కన్పించిందన్నారు. ఆస్తులకు నిప్పుపెట్టిన కేసుల్లో 46శాతానికిపైగాఇతర ఐపీసీ కేసుల్లో 11శాతంపైగా ఎస్సీ,ఎస్టీ 18శాతం పైగా తగ్గుదల కన్పించిందన్నారు. గతంలో ఈ కేసుల దర్యాప్తుకు 178 నుంచి 264 రోజులు పట్టేదన్నారు ఈ కేసులను 50 రోజుల్లో పరిష్కరించడం జరిగిందన్నారు. గతంలో ఆయా కేసుల్లో చార్జ్ షీటు నమోదులో 55శాతం కుడాలేని పరిస్థితులున్నాయన్నారు..ఎస్టీ,ఎస్సీ అత్యాచార నిరోధక చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసు శాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు.తప్పుచేసిన వారు తమ వారైనా సరే.సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు.అణగారిన వర్గాలు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచారం. హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభు త్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు.ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలు నేంవేరు స్తుందన్నారు.ఎస్సీలకు,ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు.కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహారించిందన్నారు.అయితే తమ ప్రభుత్వం బలహీన, బడుగు వర్గాలను ఎవ్వరెన్ని

>>2



విజయవాడలో నిర్మాణంలో ఉన్న రివర్‌ఫ్రంట్ పార్కు

# విజయవాడలో రివర్ ఫ్రంట్ పార్కు

## రూ.12.3 కోట్లతో ఏర్పాటు

**విజయవాడ.ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజకీయ రాజధాని విజయవాడకు కొత్త శోభను తీసుకుని వచ్చే దిశలో నగర పాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రూ.12.3కోట్లుతో బెజవాడ కృష్ణానది తీరంలో రివర్ ఫ్రంట్ పార్కును నిర్మిస్తోంది. నది తీరంలో ఆహ్లాదకర వాతావరణలో పర్యాటకులను విశేషంగా ఆకర్షించే దిశలో ఈ ఉద్యాన వనం నిర్మాణ సువిశాల స్థలంలో నిర్మిస్తున్నారు.పార్కు నిర్మాణం పనులు అత్యంత వేగవంతంగా జరుగుతుంది. కనకదుర్గ వారధి నుంచి రామలింగేశ్వరసగర్ డీపీ స్టేషర్ వరకు 1,25 కిలోమీటరు పొడువులన రిటర్నింగ్‌వాల్‌ను అనుసరించి పార్కు నిర్మాణం జరుగుతుంది.ఇందులో రూ.7.8కోట్లు నగరపాలక సంస్థ రూ.4.5 కోట్లు అర్బన్ గ్రీనరీ నిధులు వినియోగిస్తున్నారు.రిటైనింగ్‌వాల్ వద్ద పార్కును ప్రజలకు త్వరలో అందుబాటులోకి తేవడానికి పనులు త్వరితగతిన సాగుతున్నాయి. ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ట్రీకెనాఫి,వాకింగ్, సైక్లింగ్ ట్రాక్,రోడ్లు,బెస్మెంట్ పనులు వేగంగా జరుగుతున్నాయి.ఇప్పటికై రిటైనింగ్ వాల్ వెంట ఫిల్లింగ్ చేసారు.రక్షణగోడ వెంట 21 మీటర్లు వెడల్పుతో ఆ ప్రాంతంలో ఫిల్లింగ్ చేసి, 19మీటర్లు మేరకు బండ్(కట్ట) తీర్చిదిద్దుతున్నారు.విజయవాడ నగం వాసులకు ,పర్యాటకులకు కృష్ణమ్మ చెంత ఆహ్లాదకర వాతావరణంలో సేద తీరే అవకాశం కలుగనుంది. నది వెంట గ్రీనరీతో కృష్ణమ్మ అందాలు ఇక ప్రజలకు కనువిందు చేయనున్నాయి.పార్కులో నడకదారి, సైక్లింగ్, పార్కులో ఓపెన్ జిమ్,రాత్రి వేళల్లో మిరుమిట్లు గొలిపేలా లైటింగ్ ఏర్పాటు చేస్తున్నారు.దీనిని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ తెలిపారు.

# 'సంధ్యాయక్' యుద్ధనౌక నేడు ఆరంభం

## విశాఖ చేరిన రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

## నేవల్‌డాక్‌యార్డులో ఏర్పాట్లు పర్యవేక్షించిన నావికాదళ ప్రధానాధికారి అడ్మిరల్ హరికుమార్



**జ్ఞానాపురం ,ఫిబ్రవరి 2 , ప్రభాతవార్త:** తూర్పు నావికాదళం ఐఎన్ఎస్ సంధ్యాయక్ యుద్ధనౌకను భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారం కమీషనింగ్ చేయనున్నారు. ఈ మేరకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విశాఖపట్టణం చేరుకున్నారు. ఆయనకు నౌకాదళ ప్రధానాదికారి అడ్మిరల్ ఆర్. హరికుమార్ , తూర్పు నౌకాదళం ప్రధానాదికారి వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్‌కర్‌లు స్వాగతం పలికారు. నేవల్‌డాక్‌యార్డు జెట్టీలో కమీషనింగ్ కార్యక్రమాన్ని శనివారం ఉదయం రాజ్‌నాథ్ సింగ్ లాంఛనంగా ప్రారంభించి దేశ రక్షణకు ఈ యుద్ధనౌకను అంకితం చేయనున్నారు. ఐఎన్ఎస్ సంధ్యాయక్ సీరిస్ యుద్ధ నౌకను 4 జూన్ 2021లో డీకమీషనింగ్ కార్యక్రమాన్ని నేవీ నిర్వహించింది. అనంతరం ఇదే సీరీస్‌తో కూడిన ఐఎన్ఎస్ సంధ్యాయక్ యుద్ధనౌకను కోల్‌కత్తాలోని గార్డెన్ రీచ్‌షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీరింగ్ (జిఆర్ఎస్ఇ) సంస్థ తయారు చేసింది. 80 శాతం ఇండీజినెస్‌తో రూపొందించిన ఈ యుద్ధ నౌక జాతీయ నినాదంతో రూపుదిద్దుకుని నేవీ అమ్ములపొదిలో చేరనుంది. ఆత్మనిర్భాన్ భారత్‌కు ఈ యుద్ధ నౌక నిదర్శనంగా నిలుస్తుందని భారత నౌకాదళం పేర్కొంది. ఈ యుద్ధ నౌక అత్యంత శక్తి సామర్థ్యాలు ఉండటంతో పాటు సుదూర ప్రాంతాల నేవల్ ఆపరేషన్స్ కూడా అత్యంత కీలకంగా నిర్వహించనుంది. ఈ యుద్ధ నౌక పూర్తిస్థాయిలో సముద్ర ట్రైల్స్‌ను పూర్తి చేసుకుని రక్షణమంత్రితో ప్రారంభించే కార్యక్రమానికి ముస్తాబైంది. సర్వే వెజల్స్ నాలుగు జాబితాలో తొలి నౌకగా సంధ్యాయక్‌ను నేవీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దింది. ఈ యుద్ధ నౌక 110 మీటర్ల పొడవుతో 3800టన్నుల బరువుతో రూపుదిద్దుకుంది. ఈ నౌకలో రెండు పవర్ డీజిల్ ఇంజన్లు ఏర్పాటు చేయడం ద్వారా 18 నాటికల్ వేగంతో సముద్రంలో ప్రయాణం సాగించనుంది. ఐఎన్ఎస్ సంధ్యాయక్ యుద్ధ నౌక స్టేట్ -ఆఫ్ ద ఆర్ట్ హైడ్రోగ్రాఫిక్ ఎక్యుప్‌మెంట్‌గా పేర్కొన్నారు. ఈ నౌక లోతైన ప్రాంతాలు, షేలో వాటర్ మల్టీ బీమ్, ఎకో-సౌండ్, ఆటోనమస్, అండర్ వాటర్ వెహికల్‌గా రూపుదిద్దుకున్నట్టు నేవీ పేర్కొంది. ఈ యుద్ధ నౌక అత్యంత ఆదునికంగా రూపుదిద్దుకుని రిమోట్ ఆపరేటెడ్ వెహికల్‌గా రూపుదిద్దుకుని, సైడ్ స్కాన్ సోనార్స్, అత్యాధునిక ప్రోససింగ్ సిస్టమ్స్, సాటిలైట్ పొజిషినింద్ సిస్టమ్స్, టెరిటోరియల్ సర్వే ఎక్యుప్‌మెంట్ తదితర సౌఖర్యాలు సంధ్యాయక్‌లో లబించనున్నాయి. అత్యంత ప్రాదాన్యత క్రమంలో తయారు చేయబడిన ఈ యుద్ధ నౌక(వెజల్)ను భారత్ రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారం ఉదయం ప్రారంబించనున్నారు.

రక్షణ మంత్రి విశాఖ నేవల్‌డాక్‌యార్డులో పర్యటించనున్న నేపథ్యంలో శనివారం ఉదయం నుంచి మద్యాహ్నం వరకు కాన్వెంట్ జంక్షన్ నుంచి సింధియా వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఏర్పాటు చేసున్నారు. సిటీ పోలీసులతో పాటు నేవీ పోలీసులు కూడా పహారా కాస్తున్నారు. నేవల్‌డాక్‌యార్డులో యుద్ధనౌక కమీషనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో నేవల్‌డాక్ యార్డును మద్యాహ్నం వరకు సెలవు ప్రకటించారు. అలాగే ప్రైవేటు,

>>2

# వల్లభనేని వంశీ అరెస్టుకు వారంట్

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం శాసనసభ్యుడు వల్లభనేని వంశీకి విజయవాడ ప్రజా ప్రతినిధుల కోర్టు అరెస్ట్ వారెంట్‌ను జారీ చేసింది.1019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రసాదంపాడు లోని ఓ పోలింగ్ బూత్ వద్ద జరిగిన ఘటనలో వంశీతో సహా మొత్తం 38మందిపై పోలీసులు నాలుగు కేసులు నమోదు చేసారు.వంశీ ఈ కేసు విచారణకు సంబంధించి కోర్టు హాజరుకావడం లేదు.దీంతో న్యాయస్థానం ఆయనకు నాన్‌బెయిల్‌బుల్ వారెంటును గత విచారణ సందర్భంగా బెయిల్‌బుల్ వారెంట్‌ను న్యాయస్దానం జారీ చేసింది.శుక్రవారం విచారణకు వల్లభనేని వంశీ హాజరుకాలేదు.దాంతో న్యాయస్దానం ఆయన అరెస్ట్‌వారెంట్‌ను అమలు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.ఈ ఆదేశాలను వెంటనే అమలు పర్చాలని న్యాయస్థానం పోలీసులకు సూచించింది.

# వేల టీచర్ పోస్టులను మాయం చేశారు..

## మేం రాగానే జిఒ 117ను ఎత్తివేస్తాం

## అప్రెంటిస్ విధానం రద్దు చేసి పూర్తిస్థాయి పేస్కేల్ అమలు చేస్తాం

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

**అమరావతి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌మోస్‌తోనిండా మునిగిన నిరుద్యోగులారా ఆందోళన వద్దు.. అధైర్యపడొద్దని, త్వరలో టిడిపి- జనసేన ప్రభుత్వం వస్తుందని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ బహిరంగ లేఖ విడుదల చేశారు. టిడిపి-జనసేన ప్రభుత్వం ఖాళీ టీచర్ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేస్తుందన్నారు.. 2019 ఎన్నికలకు ముందు అధికారంలోకి రాగానే 23 వేల ఖాళీ టీచర్ పోస్టుల భర్తీకి మెగా డిఎస్సీ తెస్తానని జగన్ హామీ ఇచ్చారన్నారు. నమ్మి ఓట్లేసి గెలిపించిన నిరుద్యోగులకు ఇచ్చిన హామీని ఐదేళ్లపాటు మర్చిపోయారన్నారు. ఇపుడు దిగిపోయే ముందు 6వేల పోస్టుల భర్తీకి డిఎస్సీ వేస్తున్నామంటూ జగన్ మరోసారి చేస్తున్న మోసాన్ని గుర్తించండి.. అని కోరారు.. 2023లో రద్దయిన అప్రెంటిషిప్ విధానాన్ని మళ్లీ తేవటం జగన్ నాటకంలో భాగమే అని పేర్కొన్నారు. 2019 ఎన్నికలముందు



డిఎస్సీ హామీ ఇచ్చారని, 2024 ఎన్నికలొస్తున్నపుడు ఆ హామీని అమలు చేస్తానంటున్న జగన్ మాయమాటలు నమ్మొద్దు నిరుద్యోగులారా..అంటూ లోకేష్ కోరారు. ఎన్నికల ముందు 23 వేల ఖాళీలు ఉన్నాయన్న జగన్, ఎన్నికల తర్వాత 18 వేల ఖాళీల

>>2

# ఇంకా కొనసాగుతున్న మార్పులు, చేర్పులు

## వైఎస్సార్సీ ఇన్‌చార్జిల మార్పుతో ఆరో జాబితా విడుదల

## మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణను పక్కన పెట్టిన సిఎం జగన్

## ఆ నియోజకవర్గ ఇన్‌చార్జిగా బిసి నాయకుని నియామకం

**విజయవాడ,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంట్,అసెంబ్లీ ఇన్‌చార్జీల మార్పు ప్రక్రియ కసరత్తును,ఆ పార్టీ అధ్యక్షుడు, ఏపీ సీఎం జగన్ కొనసాగిస్తున్నారు.ఇప్పటి వరకు ఇన్‌చార్జీల మార్పుతో అయిదు జాబితాలను వైకాంగ్రెస్ విడుదల చేసింది.ఈ నేపథ్యంలో అనుకున్నట్లుగానే శుక్రవారం రాత్రి ఆరవ జాబితాను విడుదల చేసింది.ఇందులో నాలుగు పార్లమెంటు నియోజకవర్గాలను ఇన్‌చార్జీలను ప్రకటించింది. వీటిలో అత్యంత వ్యూహాత్మకంగా నర్సాపురం నియోజకవర్గానికి బీసీ సామాజిక వర్గానికి చెందిన అడ్వకేట్ గూడిరి ఉమాబాలను ప్రకటించింది. గుంటూరు విషయంలోను ఉమ్మారెడ్డి వెంకటరమణను ఇన్‌చార్జిగా నియమించింది. రాజమహేంద్రవరం నుంచి గూడూరి శ్రీనివాస్‌ను, చిత్తూరు(ఎస్సీ) నియోజకవర్గం నుంచి ఎన్, రెడ్డప్పను ప్రకటించారు. అసెంబ్లీల ఇన్‌చార్జీలగా మైలవరం నుంచి సర్నాల తిరుపతిరావు యాదవ్‌ను వ్యూహాత్మకంగా నియమించారు.ఇక్కడ ప్రస్తుత శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్ స్థానంలో మంత్రి జోగి రమేష్ నిలుపుతారని ఆయన వర్గం భావించినా, అందుకు సీఎం జగన్ సముఖతను చూపలేదు.ఈ సీటును వసంతకే కేటాయించాలని సీఎం జగన్ స్థిరంగా వ్యవహరించినా, జోగి రమేష్‌తో వసంత విభేధాలకు ప్రాధాన్యతను ఇవ్వడంతో రేపు జరుగనున్న దెందులూరు "సిద్ధం" కు దూరం గా ఉంటున్నట్లు ప్రకటించారు..ఈ పరిణమాల మధ్య సీఎం జగన్ అంతరంగిక వ్యవహారాల ఇన్‌చార్జీ తలశిల రఘురామ్ బరిలో దిగుతారని భావించినా, రఘురామ్ సీఎం జగన్‌తోనే అంగరంగిక వ్యవహారాల చూసుకుంటూ ఉండటం పట్ల ఆసక్తి చూపారంటున్నారు.

దీంతో సీఎం జగన్ కేశినేని నాని ద్వారా ప్రజాభిప్రాయం తీసుకుని ఈ సీటును బీసీలకు కేటాయించారు.ఇదొక రకంగా సంచలనత్మాకమే. మార్కాపురానికి అన్నా రాంబాబును.,గిద్దలూరు కె.నాగార్జునరెడ్డిని, నెల్లూరు సిటీకీ నగర డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్‌ను ఇన్‌చార్జిగా నియమించారు.జీడీ నెల్లూరుకు కె.నారాయణ స్వామిని, ఎమ్మిగనూరుకు బుట్టారేణుకను నియమించారు.

# ఎసిబి కస్టడీలో శివబాలకృష్ణ

## ఆదాయానికి మించిన ఆస్తుల కేసు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన నేరంపై అరెస్టయిన హెచ్ఎండిఎ మాజీ అధికారి శివబాలకృష్ణ మూడవ రోజు ఎసిబి క స్టడీ శుక్రవారం ముగిసింది. ఉదయం పది గంటల సమయంలో ఎసిబి అధికారులు చంచల్‌గూడ జైల్లో వున్న శివబాల కృష్ణను తమ అదుపులోకి తీసుకు ని ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించిన తరువాత బంజారాహిల్స్‌లోని ఎసిబి ప్రధాన కార్యాలయానికి తర లించారు. అనంతరం అతన్ని సాయంత్రం ఐదు గంటల వ రకు ఎసిబి అధికారులు నిందితుడి న్యాయవాది సమక్షం లో విచారించారు. దీని తరువాత తిరిగి వైద్య పరీక్షలు నిర్వహించి భద్రత మధ్య చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా మూడవ రోజు విచారణలో ప్రధానంగా శివబాల కృష్ణను రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు, లింకుల గురించి ఎసిబి అధికారులు ప్రశ్నించారని తెలిసింది.

3-2pg2exHMNWJQE.qxd:3-2pg2exHMNWJQE.qxd 1/1/02 7:02 AM Page 1





హర్యానా సూరజ్‌కుండ్‌లో జరిగిన హస్తకళలమేళా దృశ్యం

# ప్రత్యేక హోదా ఇవ్వండి

>> ప్రజలకు ద్రోహం చేయాలని చూస్తున్నారని షర్మిల విమర్శించారు. ఏపీలో భారతీయ జనతాపార్టీ ఒక్క ఎంపీ ,ఒక్క ఎమ్మెల్యే స్థానంలో గెలవలేదన్నారు..అయినా ఆ పార్టీయే రాష్ట్రంలో రాజ్యమేలుతుందన్నారు. సీఎం జగన్ భారతీయ జనతాపార్టీకి గులాంగిరి చేస్తున్నారన్నారు.ఏపీ ప్రజలను మోదీకి బానిసలుగా చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. రాష్ట్రప్రజలకు ఇచ్చిన మాట తప్పితే ద్రోహం చేసినవారు అవుతారు.కచ్చితంగా ఈ విషయంలో ప్రజలకు మీరు సమాధానం చెప్పాలి. కేంద్రంలో ఉన్న భారతీయజనతాపార్టీ ఏపీ ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు.అయినా సరే అన్ని అంశాల్లో భారతీయ జనతాపార్టీకే మద్దతు ప్రకటిస్తున్నారు. మీ మధ్య ఉన్న ఒప్పందం ఏమిటో ప్రజలకు చెప్పాలన్నారు.పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రత్యేక హోదా అంశంపై సీపీఎం నేత సీతారామ్ ఏచూరి.ఎన్‌సీపీ అధ్యక్షులు శరద్‌పవార్, డీఎంకె నేత తిరుచ్చి శివను కలిసారు.ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో తమకు సహకరించాలని వారిని అభ్యర్ధించారు.ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేను ఆమె కలుసుకున్నారు. రాష్ట్ర పరిస్థితులను ఆయనకు వివరించారు.మాజీకేంద్రమంత్రి జెడీశీలం,ఎఐసీసీ సీడబ్ల్యుసీ సభ్యుడు డాక్టర్ రఘువీరారెడ్డి,పీసీసీ మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు.కెవిపి రామచంద్రరావు, తులసిరెడ్డి.మస్తాన్‌వలీ, సుంకర పద్మశ్రీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మేడారానికి ముస్తాబవుతున్న పనులు!

### సమీపిస్తున్న దేవతల పండుగలు
### 7న గద్దెల శుద్ధి చేసి ప్రత్యేక పూజల నిర్వహణ
### గుట్ట గడ్డితో నాలుగు ఊర్లల్లో గుడుల అలంకరణ
### 14న అమ్మవార్ల గద్దెలను శుద్ధి చేసి పండుగ నిర్వహణ

**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతర సమీపిస్తుందని భక్తుల రద్దీ పెరుగుతున్నందున సమ్మక్క దేవతల పండుగ ఆరంభం అవుతుంది. ఈ క్రమంలో పూజార్లంతా పండుగకు సమీపిస్తున్నారు. ఈ నెల 7న గద్దెల శుద్ధి చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహణ ఉంటుంది. గుట్ట గడ్డితో నాలుగు ఊర్లలో గుడుల అలంకరణను సిద్దబోయిన వంశస్తులు ఐదుగురు వెళ్ళి ఉదయాన్నే అడవిలోని గుట్ట గడ్డి తెస్తారు. 14న అమ్మవార్ల గద్దెలను శుద్ధి చేసి పండుగ చేస్తారు. ఇదే రోజు గ్రామ దేవతలకు పండుగ నిర్వహణ చేశారు. దీంతో మాఘశుద్ధ పౌర్ణమి ప్రారంభం అవుతుంది. మహాజాతర సందర్భంగా పండుగ ప్రారంభం అవుతుందని పూజార్లు కూడా సన్నద్ధం అవుతున్నారు. ఈ క్రమంలోనే సమ్మక్క సారలమ్మ పండుగకు 15 రోజుల ముందుగానే మేడారంలోని సమ్మక్క పూజార్లు కన్నెపెల్లిలోని సారలమ్మ పూజా రులు దేవతల పండుగను అట్టహాసంగా చేసేందుకు అంగరంగవైభవంగా జరపాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఈ నెల 7న ఆలయాలు శుద్ధి చేయాలని ఇటు సమ్మక్క పూజా రులు, అటు సారలమ్మ పూజారులు ఈ పండుగను వైభవంగా చేసేందుకు పూజార్లు పూజాలు చేస్తున్నారు. గుట్ట గట్టితో నాలుగు ఊర్లలోని సమ్మక్క పూజార్లు, సారలమ్మ పూజార్లు, పగిడిద్దరాజు పూజారులు, గోవిందరాజు పూజార్లు ఉదయాన్నే వెళ్ళి గుట్ట గట్టి తీసుకుని ఊరిలోని గుడి సమీపంలో చేరుస్తారు.

# ఎస్సీ,ఎస్టీలకు వెన్ను దన్నుగా ఉంటాం

>> ప్రటికి ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు.ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్పై.సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు. వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నా మన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసుల్లో అత్యాచారాలు,హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు,రూ.10లక్షల వరకు నష్ట పరిహారం అందిస్తామన్నారు.జిల్లాస్థాయిలో హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశంకావాలన్నారు.ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులపై జరిగే సమీక్షలో పాల్గొనాలన్నారు.ఈ సమావేశాల నివేదికలు ఎప్పటికప్పుడు సీఎంవోకి చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు ఆయా కేసుల విచారణ వేగవంతం చేసే విధంగాచర్యలు తీసుకుంది. ఈ కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షించేందుకు చర్యలు తీసుకుంది.ఈ కేసుల్లో దోషులు తప్పించుకోకుండా అన్ని సాక్ష్యాధారాలను సేకరించాలని సీఎంపోలీసు యం త్రాంగాన్ని ఆదేశించారు. అంతేకాకుండా ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్ట పరిధిలో కేసుల విచారణ వేగవంతంగా జరగాలని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేశారు.

# వేల టీచర్ పోస్టులను మాయం చేశారు..

>> అని మాట మార్చారన్నారు. మంత్రి బొత్స ఖాళీగా ఉన్న 8,366 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారని, చివరికి 6వేల పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని ఎలక్షన్ డ్రామా మొదలుపెట్టారని అన్నారు. ఎపిలో50వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంట్‌లో కేంద్రం వెల్లడించిందని లోకేష్ గుర్తుచేశారు..ఐదేళ్లకు ముందు 23 వేల పోస్టులుంటే... జగన్‌పాలనలో ఒక్క పోస్టూ భర్తీచేయలేదన్నారు. ఈ కాలంలో రిటైరైన పోస్టులు కలిపితే రెండింతలు కావాల్సి ఉండాన్నారు. అంతే జగన్ మాయతో వేల టీచర్ పోస్టులు గల్లంతయ్యాయన్నారు.. డీసీ నిరుద్యోగ యువతకు జగన్ సర్కారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల దగ్గరపడుతున్నప్పుడు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే కనీసం పరీక్ష నిర్వహణ కూడా సాధ్యం కాదన్నారు.. ఇలాంటి పరిస్థితుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ అంటే మరోసారి నిరుద్యోగుల్ని వంచించే కుట్ర అని లోకేష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వాలు ఇప్పటి వరకూ 1,70,000 టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీచేసిన ఘనత దక్కించుకున్నాయన్నారు.. ఇదే అనుభవంతో టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీ ఉన్న టీచర్ పోస్టులను భర్తీచేస్తామన్నారు. కొత్త పోస్టులు భర్తీ చేయకపోగా, ఉన్న పోస్టులు ఎత్తేసేందుకు జగన్ ప్రభుత్వం తెచ్చిన 117 జీవో వల్ల 65 వేల పోస్టులు రద్దయిపోయాయని తెలిపారు. వేల టీచర్ పోస్టుల్ని మాయం చేసేందుకే జగన్‌నాటకం జీఓ 117ను ఎత్తేస్తామన్నారు.. 2013లోర్లదయిన అప్రెంటిషిప్ విధానాన్ని అమలు చేస్తూ జగన్ చేస్తున్న అన్యాయాన్ని సరిదిద్దుతామన్నారు. అప్రెంటిషిప్ విధానం రద్దు చేసి పూర్తిస్థాయి పేస్కేల్ అమలు చేస్తామని లోకేష్ వెల్లడించారు.. 2014, 2019లోరెండు మెగా డీఎస్సీల ద్వారా 16,790 నిరుద్యోగులకు టీచర్ ఉద్యోగాలు కల్పించిన చంద్రబాబు మళ్లీ వస్తున్నారు, జగన్ మోసంతో నిరాశ చెందకుండా డీఎస్సీకి ఇప్పటి నుంచే సిద్ధం అవ్వండి..అని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## 'సంధ్యాయక్' యుద్ధనౌక నేడు ఆరంభం

>> కాంట్రాక్ట్ కార్మికులు కూడా శనివారం సేవలందించేలా చర్యలు తీసుకునేలా పేర్కొంది. ముఖ్యమైన విధుల్లో ఉండాల్సిన ఉద్యోగులు మాత్రమే ఉదయమే విధులకు హాజరు కావాలని యాజమాన్యం ఆదేశాలు జారీ చేసినట్టు యాజమాన్యం పేర్కొంటుంది.

# దేశంలో కరోనా తాజా కేసులు 187

## మరో ముగ్గురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 187 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,25,792కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,90,960 మంది కోలుకోగా 1381 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,451కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరి రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,75,220 కి చేరగా,80,26,410మంది వరకు కోలుకున్నారు.1,48,585 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,502కి చేరింది.అందులో 68,45,344మంది కోలుకున్నారు. 72,099 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,95,231కి చేరింది. అందులో 40,54,677మంది కోలుకున్నారు. 40,396మంది మరణించారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:02/02/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 997945
2nd Prize Rs.7000/- 35757
3rd Prize Rs.3500/-
13534 16825 31966 45463 45546
49962 56671 73319 77371 89428
4th Prize Rs.200/-
0812 2750 2984 5211 6175 6787 7355
8407 8959 9050
5th Prize Rs.100/-
1620 2261 3110 6332 6727 7611 7849
9111 9321 9547
6th Prize Rs.50/-
0023 2265 3520 4629 5957 6992 9360
0342 2424 3524 4698 6012 7084 9390
0382 2540 3574 4704 6103 7090 9514
0386 2575 3609 4705 6166 7247 9558
0695 2637 3636 4802 6225 7280 9664
0741 2684 3641 4817 6288 7559 9706
0797 2720 3718 4950 6415 7708 9745
0861 2967 3806 4978 6470 7850 9819
0887 2970 3865 5036 6547 8058 9862
1025 3011 3960 5250 6559 8137 9951
1074 3061 4164 5361 6601 8296
1328 3402 4182 5461 6647 8554
1583 3427 4339 5634 6750 8824
1960 3443 4383 5729 6768 9082
2128 3513 4591 5851 6912 9206

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 148217
2nd Prize Rs.7000/- 52160
3rd Prize Rs.3500/-
14655 32276 44252 50299 53012
74182 79917 89298 93816 95765
4th Prize Rs.200/-
0340 1283 1773 2284 2916 3964 4981
6323 8218 8339
5th Prize Rs.100/-
0085 1314 1497 2183 4522 5570 6008
7049 7150 7594
6th Prize Rs.50/-
0194 1569 3328 4865 6051 7416 9347
0210 1665 3332 4894 6282 7467 9416
0283 1724 3382 5162 6624 7706 9507
0347 1738 3507 5186 6632 7780 9527
0523 1739 3634 5286 6700 8085 9540
0536 2078 3915 5298 6951 8138 9625
0567 2414 3949 5308 6993 8290 9870
0619 2428 4050 5316 7010 8472 9962
0677 2518 4096 5380 7052 8904 9970
0700 2665 4139 5493 7147 8968 9996
0723 2683 4237 5589 7210 9033
0751 2849 4263 5621 7286 9084
0822 2972 4379 5636 7292 9200
0958 3102 4720 5725 7329 9271
1307 3158 4844 5904 7336 9303

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:02/02/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 447671
2nd Prize Rs.7000/- 27171
3rd Prize Rs.3500/-
03149 04431 28980 43031 49371
55726 63569 67355 71763 99482
4th Prize Rs.200/-
0608 1314 1488 3152 3674 3943 4197
7321 7610 9112
5th Prize Rs.100/-
0662 3040 3263 3962 4248 5640 7099
7831 9567 9840
6th Prize Rs.50/-
0122 1823 3151 4789 5873 7871 9252
0143 1841 3472 4805 5879 7889 9495
0343 2129 3496 4827 5919 7911 9556
0586 2155 3501 4974 5956 7921 9641
0783 2171 3581 5095 6021 7942 9798
0819 2310 3640 5120 6165 7999 9808
0856 2387 3849 5157 6183 8231 9833
0904 2425 3890 5254 6214 8293 9897
0953 2427 4028 5295 6405 8297 9934
1100 2505 4203 5328 6409 8389 9981
1435 2734 4474 5379 6647 8401
1569 2839 4577 5522 7125 8681
1618 2912 4622 5621 7197 8986
1752 3004 4642 5733 7712 9105
1758 3070 4659 5775 7856 9156

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 367964
2nd Prize Rs.7000/- 91393
3rd Prize Rs.3500/-
00106 06504 10874 11099 15564
17906 27076 38736 78935 95743
4th Prize Rs.200/-
0349 1337 3014 3492 3564 4692 5436
7932 8031 9441
5th Prize Rs.100/-
1603 2788 3163 4363 5135 6189 7082
8034 8886 8926
6th Prize Rs.50/-
0019 1294 2740 3976 5009 7211 8858
0066 1367 2771 3983 5231 7284 9087
0156 1492 2813 4088 5481 7302 9277
0251 1640 2985 4181 5501 7368 9359
0336 1740 3008 4253 5552 7393 9550
0344 1792 3115 4358 5989 7430 9643
0509 1920 3409 4463 6064 7569 9663
0581 2095 3454 4467 6076 7655 9769
0630 2310 3515 4469 6124 7700 9882
0662 2407 3552 4559 6428 8062 9946
0855 2410 3731 4723 6462 8180
1014 2427 3781 4768 6729 8262
1068 2465 3887 4780 6766 8486
1249 2561 3900 4781 6854 8513
1270 2610 3918 5002 6987 8826

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:02/02/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 221116
2nd Prize Rs.7000/- 77824
3rd Prize Rs.3500/-
11682 25952 28158 38607 45379
70504 70708 71278 73370 90470
4th Prize Rs.200/-
0933 1162 1254 2594 2921 3725 3731
5886 8611 9667
5th Prize Rs.100/-
0364 2666 4518 5152 6058 6200 6946
8347 9216 9876
6th Prize Rs.50/-
0057 1730 2957 4202 5430 7516 8958
0307 1786 3006 4268 5542 7534 9135
0336 1813 3040 4466 5821 7682 9138
0370 2015 3127 4594 6043 7796 9336
0451 2099 3246 4846 6084 8022 9412
0479 2127 3250 4875 6097 8096 9576
0717 2443 3313 5109 6248 8408 9652
0819 2458 3593 5132 6296 8409 9902
0868 2601 3658 5168 6321 8464 9915
1091 2736 3663 5172 6412 8558 9945
1241 2761 3734 5188 6828 8569
1509 2786 3750 5206 7053 8576
1539 2813 3807 5218 7140 8614
1621 2917 4007 5301 7184 8730
1651 2938 4198 5403 7266 8754

DAY - VAIRAM SERIES Dr No:83
1st Prize Rs.50000/- 532304
2nd Prize Rs.7000/- 95934
3rd Prize Rs.3500/-
03682 27901 33970 42991 62810
62878 74350 76100 92727 92752
4th Prize Rs.200/-
0208 0727 1406 1521 6184 6833 7795
7921 9161 9365
5th Prize Rs.100/-
1255 1635 3172 5070 5671 6909 7188
7830 8504 9681
6th Prize Rs.50/-
0141 2029 3292 5109 6865 7873 9001
0144 2247 3366 5302 6900 7893 9011
0262 2289 3399 5391 6993 7955 9038
0391 2403 3414 5431 7006 8021 9057
0417 2444 3686 5556 7024 8238 9230
0656 2449 3813 5647 7220 8252 9267
0714 2506 3946 5698 7365 8426 9598
0954 2639 3988 5764 7480 8438 9727
1068 2737 4071 5943 7481 8543 9863
1073 2916 4454 5987 7556 8622 9926
1197 2938 4607 6004 7649 8670
1554 2941 4625 6162 7666 8673
1710 3002 4778 6208 7746 8690
1796 3108 5072 6413 7765 8770
1959 3157 5096 6544 7802 8973

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:02/02/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 631186
2nd Prize Rs.7000/- 64031
3rd Prize Rs.3500/-
17157 17942 18786 33139 42315
52912 72934 84391 90585 91648
4th Prize Rs.200/-
0882 1143 1578 2308 6342 7340 7371
7628 8617 9039
5th Prize Rs.100/-
0240 0977 1272 2881 4004 5211 8221
8890 9382 9446
6th Prize Rs.50/-
0018 1171 2784 4389 6535 7478 9142
0164 1196 2839 4673 6551 7761 9144
0193 1481 3044 4812 6633 7861 9166
0231 1513 3055 4851 6636 7957 9280
0233 1520 3236 4937 6796 8189 9431
0260 1690 3273 5241 6904 8258 9436
0305 2020 3301 5342 6978 8484 9570
0614 2116 3550 5577 6998 8541 9856
0767 2246 3999 5625 7014 8619 9961
0771 2294 4047 5748 7017 8632 9963
0845 2487 4054 5842 7027 8658
0884 2529 4086 6176 7074 8783
0887 2579 4096 6420 7141 8784
1079 2726 4234 6451 7215 8794
1099 2776 4239 6477 7313 9009

DAY - MANI SERIES Dr No:83
1st Prize Rs.50000/- 735320
2nd Prize Rs.7000/- 34674
3rd Prize Rs.3500/-
20272 37421 40306 50034 60897
66484 72560 77333 88606 89627
4th Prize Rs.200/-
1405 4008 4272 4511 5946 5988 6069
6728 6848 7799
5th Prize Rs.100/-
0356 0519 0535 1981 2545 2688 3006
3513 6408 7041
6th Prize Rs.50/-
0039 0870 2673 4143 6503 7735 9093
0179 0892 3004 4184 6622 7776 9245
0304 0946 3122 4356 6738 7819 9304
0358 0949 3317 4389 6842 7925 9422
0379 1129 3425 4787 6884 7961 9651
0560 1244 3462 4838 6888 8003 9678
0590 1290 3574 4980 6932 8062 9698
0595 1464 3733 5105 6995 8263 9712
0602 1539 3890 5196 7054 8374 9760
0627 1860 3899 5283 7056 8413 9904
0655 1895 3971 5316 7234 8511
0756 2029 3991 5386 7259 8601
0761 2226 3993 5428 7385 8797
0762 2607 3999 5638 7667 9017
0827 2670 4087 5871 7728 9019

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:02/02/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 835400
2nd Prize Rs.7000/- 64810
3rd Prize Rs.3500/-
09319 12001 18938 43073 53614
59349 62073 74283 91618 95904
4th Prize Rs.200/-
1002 1976 2364 2643 4433 5124 5547
7466 7952 8556
5th Prize Rs.100/-
0533 3181 3218 4741 7954 8420 8455
8647 8900 9806
6th Prize Rs.50/-
0143 1708 2927 3814 5231 7240 8632
0180 1734 2950 3955 5453 7254 8639
0194 1842 2976 4262 5488 7584 8644
0251 1853 2983 4268 5533 7633 8757
0383 1937 3149 4357 5582 7738 9314
0455 2133 3190 4422 5707 7886 9386
0487 2192 3404 4435 5735 7958 9466
0552 2228 3443 4441 5789 7973 9601
0678 2554 3487 4539 5833 8014 9698
0707 2556 3551 4585 6205 8040 9998
0782 2557 3559 4803 6405 8132
1020 2581 3600 4852 6406 8258
1164 2839 3660 4924 6763 8396
1317 2845 3741 5195 6833 8541
1645 2909 3755 5207 7061 8555

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 937951
2nd Prize Rs.7000/- 56923
3rd Prize Rs.3500/-
20002 21991 41143 47175 62749
66538 81792 83909 84815 91326
4th Prize Rs.200/-
1621 2006 3334 3581 4982 5890 5954
8279 9117 9180
5th Prize Rs.100/-
0360 1413 3167 5370 6284 6861 7271
8431 8731 9114
6th Prize Rs.50/-
0124 2313 4016 5454 7059 7789 9262
0438 2659 4047 5456 7063 7881 9416
0747 2745 4057 5634 7096 7929 9501
0779 2846 4137 5832 7169 8040 9567
0808 2905 4193 5893 7214 8168 9569
0950 2953 4264 5933 7237 8295 9613
1037 3276 4297 6115 7325 8327 9632
1138 3356 4569 6235 7340 8347 9649
1149 3398 4930 6249 7443 8478 9703
1257 3416 5085 6468 7454 8744 9812
1387 3449 5173 6472 7465 8824
1656 3469 5218 6520 7498 8850
1864 3638 5265 6639 7616 8970
2159 3675 5269 6714 7633 8995
2214 3888 5433 6835 7669 9006

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:02/02/24

SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 824940
2nd Prize Rs.7000/- 57220
3rd Prize Rs.3500/-
13372 24308 35926 46703 57949
68785 79866 81627 81893 92272
4th Prize Rs.200/-
0160 0577 1747 2263 4047 4355 6592
6708 7971 9079
5th Prize Rs.100/-
0928 1334 2095 2530 3796 3817 5238
6638 9134 9851
6th Prize Rs.50/-
0013 1624 2996 4141 5228 7139 8850
0040 1637 3154 4189 5249 7153 8929
0306 1794 3369 4204 5274 7221 9043
0388 1811 3382 4207 5569 7460 9280
0479 1862 3387 4440 5815 7480 9301
0497 1922 3480 4464 5890 7595 9345
0570 2016 3517 4465 6157 7614 9412
0807 2050 3589 4514 6294 8219 9499
0897 2242 3648 4679 6399 8224 9703
0904 2377 3721 4763 6492 8320 9903
1066 2455 3739 4911 6702 8346
1214 2487 3767 5036 6856 8356
1247 2523 3824 5096 6914 8460
1255 2797 3915 5097 6933 8542
1412 2983 3945 5110 7099 8800

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 178282
2nd Prize Rs.7000/- 91974
3rd Prize Rs.3500/-
12160 12977 23657 34785 45233
56119 67988 78509 89398 91426
4th Prize Rs.200/-
0013 0121 2415 2852 2892 6628 6935
7560 8068 9774
5th Prize Rs.100/-
0913 0939 1178 1596 2929 3754 5215
5398 5722 6647
6th Prize Rs.50/-
0109 1637 2859 4770 6485 7468 8758
0315 1641 2881 4901 6540 7582 8789
0317 1701 2971 5008 6661 7916 8942
0390 1813 3043 5065 6847 8034 9091
0440 1827 3050 5081 6855 8187 9110
0733 1849 3577 5174 6903 8202 9211
0783 1863 3642 5352 6909 8335 9572
0817 2007 3847 5357 6923 8398 9735
1073 2009 3940 5690 7112 8412 9790
1130 2272 4246 5765 7121 8421 9897
1132 2464 4300 5845 7154 8662
1272 2522 4523 6007 7175 8679
1449 2579 4566 6078 7337 8736
1494 2590 4665 6159 7377 8738
1630 2696 4742 6330 7441 8747



శుక్రవారం హర్యానాలోని సూరజ్‌కుండ్‌లో హస్తకళల మేలాను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

# తెలంగాణకు చేరిన జార్ఖండ్ రాజకీయం

## హైదరాబాద్‌లో జేఎంఎం,కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
## చేజారకుండా కాంగ్రెస్ క్యాంప్ రాజకీయాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి2:** జార్కండ్ కొత్త ముఖ్యమంత్రిగా చంపాయ్ సోరెన్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఈనెల ఐదో తేదీన అక్కడ అసెంబ్లీలో బల పరీక్షను ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో జెఎంఎం,కాంగ్రెస్‌కు చెందిన 43 మంది ఎమ్మెల్యేలతో చంపాయ్ క్యాంప్ రాజకీయాలకు తెర తీశారు. అధికార జెఎంఎం కూటమిలో కాంగ్రెస్ కూడా ఉండటంతో ఎమ్మెల్యేలను హైదరాబాద్‌కు తరలించారు. ఎమ్మెల్యేలు బేగంపేట ఎయిర్‌పోర్టులో దిగారు. రెండు ప్రత్యేక విమానాల్లో బేగంపేటకు చేరుకున్నారు. జార్కండ్ ఎమ్మెల్యేలు వీరికి తెలంగాణ కాంగ్రెస్ నేతలు,మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ స్వాగతం పలికారు. అనంతరం జార్కండ్ ఎమ్మెల్యేలను బేగంపేట నుంచి శామీర్‌పేటలోని రిసార్ట్స్‌కు తరలించారు. శామీర్‌పేట్‌లోని లియోనియో హోటల్, గచ్చిబౌలిలోని ఎల్లా హోటల్‌లో జార్కండ్ ఎమ్మెల్యేలకు వసతి ఏర్పాటు చేశారు. కాగా, ఇక్కడకు వచ్చిన ఎమ్మెల్యేలు చేజారకుండా కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు తీసుకుంది. ఈ క్యాంప్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్, సంపత్‌కుమార్‌లకు కోఆర్డినేషన్ బాధ్యతలు అప్పగించారు. మరోవైపు సిఎంగా ఉన్న హేమంత్ సోరెన్‌ను ఈడీ ఆరెస్ట్ చేయడంతో ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో అధికార జెఎంఎం కూటమి శాసనసభా పక్ష నేతగా చంపై సోరేన్ జార్కండ్ కొత్త ముఖ్యమంత్రిగా శుక్రవారం(ఫిబ్రవరి 2) ప్రమాణ స్వీకారం చేశారు. రాంచీలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ చంపాయ్‌తో ప్రమాణం చేయించారు. చంపాయ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు కూడా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మరోవైపు కొత్త ప్రభుత్వం బలనిరూపణకు గవర్నర్ రాధాకృష్ణన్ 10 రోజుల గడువు ఇచ్చారు. అప్పటి వరకు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌లోనే బస చేయనున్నారు. కాగా,81 మంది సభ్యులున్న జార్కండ్ అసెంబ్లీలో కాంగ్రెస్,జెఎంఎం బలం 48గా ఉంది. బిజెపికి 33 సభ్యులు ఉన్నారు. చంపై ప్రభుత్వం బలపరీక్షలో నెగ్గాలంటే 42 మంది సభ్యుల బలం అవసరం. దీంతో ఎమ్మెల్యేలు ఏ ఒక్కరూ చేజారకుండా కాంగ్రెస్ చూస్తున్నది.

# ఈసారి మీకు 400 సీట్లు ఖాయం!

## రాజ్యసభలో ఖర్గే వ్యాఖ్యలపై పడిపడి నవ్విన బిజెపి ఎంపీలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి మెజార్టీ ఈసారి 400కంటే ఎక్కువ ఉంటుందని కాంగ్రెస్ అధనయక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. రాజ్యసభలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రధానిమోడీతోపాటు బిజెపి ఎంపిలు సైతం పడిపడి నవ్వుకున్నారు. ఇపుడు ఈ విడియోక్లిప్ వైరల్ అవుతోంది. బడ్జెట్‌సమావేశాలు జరుగుతున్న క్రమంలో శుక్రవారం రాజ్యసభలో కాంగ్రెస్ అద్యక్షుడు ఎంపి మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ మీకు ఇపుడు 330-334 సీట్ల మెజార్టీ ఉంది. ఈ సారి అది 400 కంటే ఎకునకవ ఉంటుందని అని అన్నారు. ఖర్గేచెప్పింది అక్షరాలా నిజమేనని కేంద్రమంత్రి పియూ ష్‌గోయల్ సమర్థించారు. ఈ వ్యాఖ్యలకు రాజ్యసభ ఛైర్మన్ ధంకర్‌తోపాటుట్రెజరీ బెంచ్‌లో కూర్చుని ఉన్న ప్రధానిమోడీ, కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపిలు పడిపడి నవ్వుకున్నారు. ఈవిడియోక్లిప్‌ను బిజెపి సోషల్‌మీడియాలో వైరల్‌చేసింది. నాకు కొత్త ద్వేషులు కావాలి. పాతవారు నా అభిమానులుగా మారారు అన్నట్లుగా ప్రధానిమోడీ ఉంటారని బిజెపి అందులో వెల్లడించింది. ఇదిలా ఉండగా వర్ణ వ్యవస్థనుద్దేశించి అస్సోం సిఎం హిమంతబిశ్వశర్మ సోషల్‌మీడియాపోస్టుపై దుమారంరేగింది. దేశంలోని ఒక రాష్ట్ర సంఎం స్థాయి వ్యక్తి ఈ తరహా భాషను వాడటం సిగ్గుచేటని తక్షణమే ఆయనను తొలగించాలనికాంగ్రెస్ అద్యక్షుడుకూడా అయిన మల్లిఖార్జున్‌ఖర్గే డిమాండ్‌చేసారు.

# మా ప్రభుత్వాన్ని పడగొట్టే దమ్ము ఎవరికీ లేదు

### మొత్తం దోచేశారు, రూ.7లక్షల కోట్ల అప్పులు మిగిల్చారు
### 15 రోజుల్లో 15వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తాం
### ఇంద్రవెల్లి నుంచి ఎన్నికల శంఖారావం పూరించిన టిఎస్ సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి2:** త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలోఆదిలాబాద్ జిల్లా నుంచి లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంద్రవెల్లినుంచి ఎన్నికల శంఖారావం పూరించారు. పార్లమెంట్ నియోజకవర్గాల పర్యటనలో భాగంగా తొలి సభను ఇంద్రవెల్లి నుంచే రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం ఇంద్రవెల్లిలో ఏర్పాటు చేసిన 'తెలంగాణ పునర్నిర్మాణ సభ'లో రేవంత్‌రెడ్డి పాల్గొని సమర శంఖం పూరించారు. ఇంద్రవెల్లి సభా వేదికగా ప్రసంగించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. అందినకాడికి దోచుకుని... కాంగ్రెస్ ప్రభుత్వానికి నిధులు లేకుండా చేశారని ఆరోపించారు. రూ.7లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా కెసిఆర్ కుటుంబం మిగిల్చిందని దుయ్యబట్టారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణనను విధ్వంస రాష్ట్రంగా మార్చారని, బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పు తెచ్చిందన్నారు. కెసిఆర్ కుటుంబం కోసమే రాష్ట్రం వచ్చిందా? అని ప్రశ్నించారు. మిషన్ భగీరథ పేరుతో రూ.40వేల కోట్లు దోచుకు న్నారని ఆరోపించారు. విద్యార్థులు, నిరుద్యో గులకు మాత్రం మొండిచేయి చూపిన కెసిఆర్... తన బిడ్డ కవితను ప్రజలు ఓడించినా ఎమ్మెల్సీ తో ఉద్యోగం ఇచ్చారంటూ తీవ్ర విమర్శలు చేశారు. మూడు నెలల్లో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సిఎం అవుతారని కొందరు అంటున్నారని, ఎవడ్రా ప్రభుత్వాన్ని కూల్చేది? ఇదేమైనా మీరు దోపిడి చేసిన లక్ష కోట్ల కాళేశ్వరం కూలినట్లు అనుకున్నారా? ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం. ప్రజా ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తే ప్రజలు బోర్లా పడుకోబెట్టి తొక్కుతరు అని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే దమ్ము ఎవరికీ లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలను నట్టేట ముంచిన కెసిఆర్‌కు ముఖ్యమంత్రి పదవి కాదు కదా... మంత్రి పదవి కూడా రాదన్నారు. 'ఇంద్రవెల్లి మట్టికి గొప్పదనం ఉంది. ఇక్కడ వేసే ప్రతి అడుగులో పోరాట పటిమ ఉందని, చరిత్ర పుటలో పౌరుషం గురించి చర్చించాలంటే రాంజీగోండ్ గురించి ప్రస్తావించాలన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకున్నామన్నారు. అమరవీరుల స్తూపం సాక్షిగా కెసిఆర్ పాలనను అంతం చేశామన్నారు. ఆదిలాబాద్ జిల్లాలను దత్తత తీసుకుంటామన్నారు. గూడేలకు రోడ్లు, నాగోబా ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు. ఆదివాసీ ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపించే బాధ్యత తీసుకుంటున్నట్లు తెలిపారు.

**ఇంద్రవెల్లి దారుణంపై ఆనాడే క్షమాపణ చెప్పా**

1981లో కాంగ్రెస్ వాళ్లే ఇంద్రవెల్లిలో ఆడవి బిడ్డలను పొట్టన పెట్టుకున్నారని కొందరు విమర్శించారు. ఇంద్రవెల్లి దారుణంపై నేనను ఆనాడే క్షమాపణ చెప్పా. సీమాంధ్ర పాలకుల హయాంలో ఆ తప్పు జరిగింది. అప్పుడు జరిగిన తప్పులు సరి చేసేందుకే సోనియా తెలంగాణ ఇచ్చారని తెలిపారు. ఆ కృతజ్ఞతతోనే తెలంగాణ ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్‌కు అధికారం అప్పగించారని అన్నారు. పదేళ్లలో ఏనాడైనా ఇంద్రవెల్లి అడబిడ్డల గురించి ఆలోచించారా? సమస్యల పరిష్కారం కోసం ప్రజాగాయకుడు గద్దర్ ప్రగతి భవన్‌కు వెళ్తే గేటు బయట నిలబెట్టారు. కెసిఆర్‌కు గద్దర్ ఉసురు తగిలిందన్నారు. కోటి ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పి రూ.వేల కోట్లు దోచుకున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు మెచ్చేలా చర్యలు తీసుకుంటామని, అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తామని చెప్పారు. జల్,జమీన్,జంగల్ నినాదంతో కొమురంభీం పోరాటం చేశారని, ఆ స్ఫూర్తితోనే తాము పని చేస్తామన్నారు. ఇంద్రవెల్లి అమరుల స్థూపం సాక్షిగా ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుంటామని మాట ఇచ్చామని, ఖచ్చితంగా ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకుంటామన్నారు.

**15 రోజుల్లో 15వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తాం:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కాలేదని, అప్పుడే బిఆర్ఎస్ నేతలు శాపనార్థాలు పెడుతున్నారని, కెసిఆర్ పదేళ్లలో ఏమీ చేయలేదన్నారు. మేము 2 నెలల్లో ఏలా చేయగలం? అని ప్రశ్నించారు. 15 రోజుల్లో 15వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేసే బాధ్యత మంత్రివర్గం తీసుకుంటుందని హామీ ఇస్తున్నామన్నారు. త్వరలో రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రియాంకగాంధీ ప్రారంభిస్తారని తెలిపారు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్నీ అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో 2లక్షల పోస్టులు భర్తీ చేసే బాధ్యత మాది అని చెప్పారు. ఇప్పటికే 7వేల ఉద్యోగాలు ఇచ్చామని, తెలంగాణ ఎవరి చేతుల్లో భద్రంగా ఉంటుందో.. ఎవరు అభివృద్ధి పథంలో నడిపిస్తారో ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ దేశంలో ఉన్నది రెండే కూటములు... ఒకటి ఎన్డీఏ, రెండోది ఇండియా కూటమి, బిఆర్ఎస్ ఎంపీలు గెలిస్తే మోదీ దగ్గర తాకట్టు పెట్టి కెసిఆర్ గులాంగిరి చేస్తారన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాని కావాలంటే ఆదిలాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 03-02-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
అష్టమి సా.5.22, విశాఖ పూర్తి,
వ.ఉ.11.52-1.33,
దు.ఉ.6.47-8.21, శ్రావణ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** వివాదాలకు దూరంగా వుండడం మంచిది. వ్యక్తిగత గౌరవం పెంపొందుతుంది.

**వృషభం :** కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి. కొనుగోలు అమ్మకాలను సాగిస్తారు.

**మిథునం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. బంధువుల నుండి శుభవార్తలు వింటారు.

**కర్కాటకం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. విస్తారమైన చర్చలను సాగిస్తారు.

**సింహం :** ఋణాలు కొంతవరకు తీరుస్తారు. ఎదుటివారు చెప్పేది ఆసాంతం విని ప్రత్యుత్తరం ఇవ్వండి.

**కన్య :** వివాదాలకు ఆమడదూరంలో ఉంటారు. ఇష్టదైవాన్ని దర్శించుకుంటారు.

**తుల :** వ్యాపారంలో పురోగతికి ఉపకరించే ఒప్పందాలను చేసుకుంటారు. వాహనయోగం.

**వృశ్చికం :** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అదృష్టాన్ని ఎక్కువగా నమ్ముతారు.

**ధనుస్సు :** వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది.

**మకరం :** వృత్తి,ఉద్యోగాలపరంగా మీ స్థాయి యథాతథంగా ఉంటుంది. ఋణాల నుండి విముక్తి పొందుతారు.

**కుంభం :** నమ్మిన సిద్ధాంతాల కోసం కొన్ని త్యాగాలు చేయవలసి వస్తుంది. అధిక ధన వ్యయ సూచన.

**మీనం :** ఆధ్యాత్మిక చింతన కలిగి ఉంటారు. ఆశించిన ఋణాలు లభించవు. దైవదర్శనం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నాగార్జునసాగర్,శ్రీశైలం ప్రాజెక్టుల పరిధిలో కంపోనెంట్ల నిర్వహణ కృష్ణా రివర్‌బోర్డుదే!

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ.తెలంగాణాల్లో నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల కింద ఉన్న కాంపోనెంట్ల నిర్వహణను కృష్ణారివర్‌బోర్డుకు అప్పగించేందుకు ఆ రాష్ట్రాలు అంగీకరించాయి .అయినప్పటికి జలవిద్యుత్తు కేంద్రాల నిర్వహణంశంలో కొన్ని అంశాలకు సంబంధించి కీలక విషయాలు కొలిక్కిరాలేదు. అదే విధంగా కంపోనెంట్లు నిర్వహణకు సంబంధించిన అంశాల్లో ఉభయరాష్ట్రాలు బోర్డు పరిధిలో నీటి పంపిణీ అంశాల్లో అవగాహనకు వచ్చాయి.ఈ అంశాలన్నింటిపైన .ఉమ్మడి ప్రాజెక్టులైన ఈ రెండు జలాశయాల పరిధిలో పలు చోట్ల నుంచి తెలంగాణ,ఏపీలకు నీటిని విడుదల చేసే మార్గాలకు సంబంధించిన హెడ్ రెగ్యులేటర్లున్నాయి.కృష్ణా బోర్డు15వ సమావేశంలోనే ప్రాధాన్యం ఉన్న15 అవుట్‌లెట్లను గుర్తించారు.శ్రీశైలం జలాశయం కింద ఏడు,సాగర్ పరిధిలో ఎనిమిది ఉన్నాయి.తెలంగాణ భూభాగంలో శ్రీశైలం కింద రెండు,సాగర్ పరిధిలో ఏడు ఉండగా,ఏపీ భూభాగంలో శ్రీశైలం కింద అయిదు,సాగర్ కింద ఒకటి ఉన్నాయి.ఏపీ అన్ని కాంపొనెంట్లను అప్పగించేందుకు గతంలోనే ఉత్తర్వులు జారీ చేసింది.కానీ తెలంగాణ కూడా అప్పగిస్తేనే తమ రాష్ట్రంలోని కాంపొనెంట్లను తీసుకోవాలని ఏపీ ఉత్తర్వుల్లో పేర్కొంది.ప్రస్తుతం అన్నిటినీ ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నామని స్పష్టం చేసింది.జల విద్యుత్కేంద్రాలు మినహా మిగిలిన వాటిపై తెలంగాణ సానుకూలత వ్యక్తం చేసింది.ఏపీ పరిధిలోని కాంపొనెంట్లును గమనిస్తే శ్రీశైలం జలాశయం స్పిల్‌వే-నది తూములు,పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్,హంద్రీ నీవా సుజల స్రవంతి ఎత్తిపోతల,ముచ్చుమర్రి ఎత్తిపోతల,కుడిగట్టు జల విద్యుత్కేంద్రం, నాగార్జునసాగర్ కుడి కాలువ జల విద్యుత్కేంద్రం,తెలంగాణ పరిధిలోని కాంపొనెంట్లును గమనిస్తే నాగార్జునసాగర్ ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్,వరద కాలువ హెడ్ రెగ్యులేటర్,ఎలిమినేటి మాధవ రెడ్డి ఎత్తిపోతలు,పంపుహోస్ జలాశయం స్పిల్‌వే,దిగువ తూములు,కుడి కాలువ హెడ్ రెగ్యులేటర్,శ్రీశైలం కింద మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతలు,తెలంగాణ సానుకూలత తెలపని అంశాలను గమనిస్తే శ్రీశైలం ఎడమ గట్టు జల విద్యుత్కేంద్రం.నాగార్జున సాగర్ ప్రధాన జల విద్యుత్కేంద్రం. ఎడమ కాలువ జల విద్యుత్తుకేంద్రం ఉన్నాయి.ఇక కృష్ణా రివర్‌బోర్డు పరిధిలో రెగ్యూలేటరి నిర్వహణంశాలపై ప్రస్తుత ఒడంబడికలపై సర్వత్రా ఆసక్తి వ్యక్తమగుతుంది.

# భక్తులకు అసౌకర్యం లేకుండా రథసప్తమికి విస్తృత ఏర్పాట్లు

### -సనాతన హైందవ ధర్మపరిరక్షణకే ధార్మిక సదస్సు: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఫిబ్రవరి 2 ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిధిన ఈనెల 16వతేదీ శుక్రవారం సూర్యజయంతి పురస్కరించుకుని రథసప్తమి వేడుకలు తిరుమలలో నిర్వహిస్తున్నా రు. రథ సప్తమినే మినీబ్రహ్మోత్సవమ్‌గా తిరుమల తిరుపతి దేవస్థానం పరిగణిస్తుంది. ఒకేరోజు ఏడు వాహనాలపై దేవదేవుడు శ్రీవేంకటే శ్వరుడు మాఢవీధుల్లో భక్తులకు అనుగ్రహిస్తాడు. ఉదయం 5.30గంటలకు సూర్యప్రభవాహనం నుండి రాత్రి 7గంటలకు చంద్రప్రభవాహనం వరకు వరుసగా ఏడువాహనాలు ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. 16వతేదీ రథసప్తమి వేడుకలను టిటిడి అధికా రులు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృతంగా సకల సౌకర్యాలు కల్పించేలా చూస్తున్నారు. రథసప్తమి వేడుకల ఏర్పాట్లు, భక్తులకు కల్పించే సౌకర్యాలపై శుక్రవారం ఉదయం "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం ముందు భక్తుల నుద్దేశించి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రసంగించారు. టిటిడి జెఈఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒ లు భా స్కర్, శెల్వం, రా జేంద్రు డు, ఆరోగ్య అధికారిణి డాక్టర్ శ్రీదేవి,ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్టేట్ అధికారి మల్లికార్జున, ఐటి జీఎం సందీప్‌రెడ్డి, పిఆర్ఒ నీలిమతో కలసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 16వతేదీ రథసప్తమి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నా మన్నారు. మలయప్పస్వామి సూర్య ప్రభవాహనం, చిన్నశేష, గరుడవాహనం, హనుమంత,కల్పవృక్ష, సర్వ భూపాల, చంద్రప్రభ వాహనాలపై భక్తులకు దర్శనమివ్వ నున్నారు. వాహనాలను వీక్షించేందుకు ఉదయం నుండి రాత్రి వరకు గ్యాలరీల్లో నిరీక్షించే భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు అందించేందుకు శ్రీవారి సేవకులు, సిబ్బందిని నియమించారు. తిరుమలలో నేటినుండి మూడురోజులు జరిగే సనాతన హైందవ ధార్మికసదస్సులో 57మంది పీఠాధిపతులు, మఠాధిపతులు విచ్చేస్తున్నారన్నారు. మతాంతీ కరణకు అడ్డుకట్టవేసేందుకు ,చిన్నవయసు నుండే పిల్లల్లో మానవతా విలువలను పెంపొందించేందుకు ఈ ధార్మిక సదస్సు దోహదపడుతుందన్నారు. తిరుమల ఆస్థాన మండపంలో ఈనెల 8వతేదీ నుండి 10వతేదీ వరకు పురందరదాసు ఆరాధనా మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. 7వతేదీ కల్యాణవేదికలో యువ కళాకారులతో "శ్రీవేంకటేశ్వర నవరత్నమాలిక"సంగీత కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 20వతేదీ నాదనీరాజనం వేదికపై లోకకల్యాణం కోసం విష్ణుసహస్రనామస్తోత్ర సామూహిక పారాయణం నిర్వహిస్తున్నట్లు ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. పద్మావతి చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సల ఆస్పత్రిని పద్మావతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ పేరున తీర్చిదిద్దుతున్నామన్నారు.తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో అవయవ మార్పిడికి అధునాతనమైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న ఆలయాల్లోనూ రథసప్తమి వేడుకలు, వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. మార్చి 1వతేదీ నుండి 10వతేదీ వరకు తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఢిల్లీలో ఆప్, బిజెపి హోరాహోరీ నిరసనలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** ఆప్, బిజెపి కార్యకర్తలు హోరాహోరీ నిరసనలతో ఢిల్లీలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. చండీగఢ్ ఎన్నికల్లో మోసం చేశారని ఆరోపిస్తూ బిజెపి ప్రధాన కార్యాలయం వద్ద ఆప్ నిరసన చేపట్టింది. అటు కేజ్రీవాల్ ప్రభుత్వ అవినీతికి వ్యతిరేకంగా ఆప్ కార్యాలయం వద్ద బిజెపి కూడా ఆందోళన నిర్వహించింది. పరిస్థితుల్ని అదుపు చేయడానికి పోలీసులు భారీ భద్రతను మోహరించారు. బిజెపి ప్రధాన కార్యాలయం వద్ద నిరసనలో పాల్గొనటానికి వెళుతున్న ఆప్ వాలంటీర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆప్ ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. 25 మందికి పైగా నాయకులను సింగు సరిహద్దు వద్ద నిర్బంధించారు. వీరిలో హర్యానా ఆప్ చీఫ్ సుశీల్‌గుప్తా కూడా ఉన్నారని పోలీసులు తెలిపారు. ఆప్‌కార్యాలయం వద్ద బిజెపి కార్యకర్తలు భారీ స్థాయిలో చేరారు. కేజ్రీవాల్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేజ్రీవాల్ ప్రభుత్వం అవినీతికి పర్యాయపదంగా మారిందని బిజెపి ఢిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా అన్నారు. ఢిల్లీ ఆప్ సర్కార్ రోజుకో స్కామ్ బయటపడుతుందని దుయ్యబట్టారు. ఢిల్లీ జల్ బోర్డులో కుంభకోణంజరిగిందని ఆరోపించారు. భారీ స్థాయిలో జనం రావడంతో పం డిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌కు వెళ్లే అనేక రహదారుల్లో పోలీసులు బారికేడ్లు వేశారు.

# భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదాలు

### -అన్నప్రసాదాలకు మిల్లర్ల ద్వారా నాణ్యమైన బియ్యం సేకరణ
### -భక్తులు వేచిఉండేందుకు మరో కాంప్లెక్స్‌నిర్మించండి
### -'డయల్ యువర్ ఇఒ'కు భక్తులు



**తిరుమల,ఫిబ్రవరి 2 ప్రభాతవార్తప్రతినిధి** దేశవిదేశాల నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులకు నాణ్యమైన రుచికరంగా అన్నప్రసాదాలు అందిస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇందుకోసం తెలుగు రాష్ట్రాల్లోని మిల్లర్ల ద్వారా నాణ్యమైన బియ్యం సేకరిస్తున్నట్లు చెప్పారు. తిరుమలలో అగ్ని ప్రమాదాలు నివారించేందుకు టిటిడి వంటశాలలు, హోటళ్ళు,స్థానికులకు ఎల్‌జి పైపులైన్ ద్వారా గ్యాస్‌అందించేందుకు టిటిడి బోర్డులో చర్చించి చర్యలు తీసుకుంటున్నా మన్నారు. తిరుమలకు విచ్చేస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతోందని, ఇప్పటికే భక్తులు వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో లక్షన్నరమందికిపైగా కొండకు వస్తే వెలుపల నాలుగుకిలోమీటర్లు ఎండకు,వానకు ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయని కర్నాటకు నుండి ఆనంద్ తెలిపాడు. దీనిపై స్పందించిన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి భక్తులు ఎక్కువ సమయం క్యూలైన్లలో వేచివుండకుండా చూసేందుకు టైమ్‌స్లాట్ విధానాన్ని అమలుచేస్తున్నా మన్నారు. ప్రస్తుతం తిరుపతిలో రోజుకు 25వేల టైమ్‌స్లాట్ దర్శన టోకెన్లు జారీచేస్తున్నామని, శిలాతోరణం వరకు క్యూలైన్లో ఫ్యాన్లు, మరుగు దొడ్లు, తాగునీరు తదితర వసతులు 15కోట్లతో కల్పిస్తున్నామన్నారు. మంచిర్యాలనుండి శ్రీకాంత్ మాట్లాడుతూ తిరుమలలో పారిశుద్యం అక్కడక్కడా లోపించిందని ఫిర్యదు చేశారు. దీనిపై ఇఒ మాట్లాడుతూ శుక్రవారం రోజు స్వామివారి అభిషేకంసేవలో మేల్‌ఛాట్ వస్త్రం కోటా ఉందని, అడ్వాన్స్‌బుకింగ్ పోను విచక్షణ కోటాలో ఐదు టిక్కెట్లు మాత్రమే ఉంటాయ న్నారు. ప్రాధాన్యత ప్రకారం వీటిని కేటాయించడం జరుగుతుందన్నారు. తిరుమలలో ఎలక్ట్రానిక్ డిప్‌లో అభిషేకం టిక్కెట్లు పొందే అవకాశం ఉందన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం గంటపాటు సాగింది. టిటిడి జెఈఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒలు భాస్కర్, శెల్వం,రాజేంద్రుడు, ఆరోగ్య అధికారిణి డాక్టర్ శ్రీదేవి,ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్టేట్ అధికారి మల్లికార్జున,ఐటి జీఎం సందీప్‌రెడ్డి, పిఆర్ఒ నీలిమతో కలసిఈ కార్యక్రమంలో భక్తులు అడిగిన ప్రశ్నలకు ఇఒ ధర్మారెడ్డి సంయమనంతో సమధానమిచ్చారు. పాండిచ్చేరినుండి రంగనాథన్ మాట్లాడుతూ తాను వయోవృద్ధుడినని, పలుమార్లు ప్రయత్నించినా ఆన్‌లైన్‌లో కల్యాణంసేవా టిక్కెట్ దొరకడంలేదన్నారు. దీనిపై స్పందించిన ఇఒ ధర్మారెడ్డి ఆన్‌లైన్‌లో కల్యాణం టిక్కెట్ బుక్‌చేసు కోవచ్చని, ఒకరోజు ముందు తిరుమలలో లక్కీడిప్‌ద్వారా పొందవచ్చన్నారు.హిందూపురం నుండి బసవరాజు మాట్లాడుతూ ఇష్టదైవమ్ ఏడుకొండల స్వామిని మరీ దగ్గరగా దర్శించుకోవాలని కోరిక ఉందని, లడ్డు,వడ కౌంటర్ల వద్ద రద్దీగా ఉంటుందన్నారు. నియంత్రించాలని కోరారు. ఇఒ స్పందిస్తూ లక్కీడిప్‌ద్వారా స్వామివారి సేవలు ముందుగా పొందవచ్చని, విఐపిల సిఫార్సు లేఖలద్వారా పొందవచ్చన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో 10వేల రూపాయలు చెల్లించి బ్రేక్‌దర్శనం టిక్కెట్ పొంది స్వామివారిని దగ్గరగా వీక్షించవచ్చన్నారు. 10లక్షల రూపాయలకంటే ఎక్కువ విరాళం ఇచ్చిన భక్తులకు సంవత్సరంలో మూడుసార్లు కుటుంబంతో కలసి బ్రేక్ దర్శనం చేసుకునే అవకాశం టిటిడి కల్పిస్తోందన్నారు. పర్వదినాల్లో వయోవృద్దులకు దర్శనం కల్పించాలని హైదరాబాద్‌నుండి లక్ష్మి కోరారు. దీనిపై స్పందించిన ఇఒ పర్వదినాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఆ సమయంలో వయోవృద్ధులు, దివ్యాంగులు,చిన్నపిల్లలు తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారు. విశాఖ పట్నం నుండి శర్మ మాట్లాడుతూ టిటిడి సాహిత్యం, పురాణాల పుస్తకాలు లభించడంలేద న్నారు. ఇందుకు సమాధానంగా సమాజానికి ఉపయోగపడే పుస్తకాల ప్రచురణకు టిటిడి సహకరిస్తుందని ఇఒ తెలిపారు.

# భార్యకు శిరోముండనం చేసిన భర్తపై కేసు నమోదు

**సీతానగరం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో మరో శిరోముండనం నమోదైంది. చినకొండేపూడి పంచాయితీ పరిదిలో ఉన్న పెదకొండేపూడి గ్రామానికి చెందిన షేక్ అశకు భర్త కర్రి రాంబాబు అలియాస్ అబిరామ్ శిరోముండనం చేసినట్లు అశ పిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. సీతానగరం ఎస్సై టి రామక్రిష్ణ మాట్లాడుతూ పిర్యాదురాలు తెలిపిన వివరాల ప్రకారం బాదితురాలుకు 2019లో రాంబాబుతో వివాహం జరిగిందని అనంతరం వీరి ఇరువురి మధ్య వచ్చిన గోడవల కారణంగా బార్య పిర్యాదు మేరకు ఏడాది క్రితమే కేసు నమోదై ఉందని అన్నారు. గోడవల కారణంగా గత కొన్నేళ్ళుగా అశ హైదరాబాద్ లో ఉంటూందని రెండు నెలల క్రితం వచ్చి భర్తతో ఉందామని వచ్చానని తనను మానసిక రోగిగా చిత్రీకరించి భర్తకు మరో పెళ్ళి చేసేందుకు సిద్దమయ్యారని, రెండు నెలలుగా భర్త ఇంటికి దూరంగా ఒక పాకలో తనను ఉంచారని, దానివల్ల వచ్చిన గోడవల కారణంగా ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో భర్త తన ఇంటికి తీసుకెళ్ళి తనను బలవంతంగా నేలపై పడుకోబెట్టి జుత్తు కత్తిరించినట్లు పిర్యాదులో పేర్కొంది. వైద్య పరీక్షల నిమిత్తం బాదితురాలిని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. రాంబాబు మాట్లాడుతూ రెండు నెలల క్రితం హైదరాబాద్ నుంచీ వచ్చినా అప్పటి నుంచీ తన మాట వినటం లేదని, గోడవ విషయం అందరితో చర్చిస్తూ నిరంతరం ఫోనులో మాట్లాడుతూందని అందుకే గుండు కోట్టానని తెలుపుతూండగా రాంబాబు పోలవరం ప్రాజెక్టులో డ్రైవరుగా పనిచేస్తూన్నాడు. వీరికి మూడు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. 2018వ సంవత్సరంలో రాంబాబు ఉపాది నిమిత్తం హైదరాబాద్ వెళ్ళగా అక్కడ ఇరువురూ ఇష్టపడి ప్రేమ వివాహం చేసుకున్నారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు, మహిళా శిశు సంక్షేమశాఖ పీడి విజయలక్ష్మి పరిశీలించారు.


శ్రీ సీతారామస్వామి దేవాలయం
వై.గోపులాపురం (గ్రా), దువ్వూరు (మం).
e-Procurement Tender
NIT NO. P1/COE/1526/2023 Dt: 02.12.2023
దేవాలయ పున: నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : ధర్మకర్త


# అమ్మవారికి బంగారు చీరెతో అలంకరణ



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి.ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు,అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు.ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ధనుర్మాసం మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. సాధారణంగానే శుక్రవారం అమ్మవారిని దర్శించుకొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది.ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది.

**నిత్యోత్సవం భక్తులకు సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది.ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారుపుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు.దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.

**ఎనలేని మధురానుభూతి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్మాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

# డ్రైన్‌క్లీనర్ పౌడర్ తిని పిల్లలకు అస్వస్థత

**రంపచోడవరం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త** రంపచోడవరం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న జీవికే ప్రైమరీ స్కూల్లో ఒకటో తరగతి చదువుతున్న ఐదుగురు పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థి ఇంటి వద్ద నుంచి హార్లిక్స్ ప్యాకెట్ అనుకుని డ్రైన్ క్లీనర్ పౌడర్ ప్యాకెట్‌ని స్కూల్‌కి తీసుకువచ్చాడు. శుక్రవారం మధ్యాహ్నం భోజనం చేసిన అనంతరం విద్యార్థి ఇంటగి వద్ద నుంచి తీసుకువచ్చిన డ్రైన్ క్లీనర్ పౌడర్ తోటి విద్యార్థులతో కలిసి హార్లిక్స్ ప్యాకెట్ అనుకుని తినడం జరిగింది. దీంతో ఐదుగురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకకు గురవడంతో స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఐదుగురిలో ఇద్దరు పిల్లలకు మెరుగైన వైద్యం కోసి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పిల్లలకు ఎటువంటి ప్రాణా పాయం లేదని వైద్యాధికారులు తెలిపారు.

## CSB Bank — Trusted Heritage Smart Future

### PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 13th February 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 30-01-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 401 | SRIKAKULAM | KANURU SIMHACHALAM | 4601933 | 1 | 44048.69 | 10 |
| 402 | SRIKAKULAM | TARAKESH JAGGUSETTI | 4611012 | 1 | 104400.15 | 25.7 |
| 403 | SRIKAKULAM | KUPPILI VIJAYASANKAR | 4613019 | 2 | 122617.53 | 25.25 |
| 404 | SRIKAKULAM | JITANDER SINGH RATHORE | 4625145 | 1 | 60765.69 | 12.85 |
| 405 | SRIKAKULAM | SAMPATIRAO SANYASIRAO | 4642373 | 3 | 277274.23 | 57.33 |
| 406 | SRIKAKULAM | TAMMINENI | 4642376 | 1 | 99564.13 | 22.34 |
| 407 | SRIKAKULAM | GUDISA SATYAVATHI | 4642379 | 1 | 99564.13 | 22.2 |
| 408 | SRIKAKULAM | GORLE GOWRI SANKARA RAO | 4642751 | 1 | 125066.49 | 25.15 |
| 409 | SRIKAKULAM | MURALI KRISHNA KINJARAPU | 4642791 | 1 | 153609 | 30.89 |
| 410 | SRIKAKULAM | LOTLA MOHANARAO | 4644713 | 1 | 15400.66 | 3.4 |
| 411 | SRIKAKULAM | SUVVARI SUPRIYA | 4644864 | 1 | 189237.72 | 38.47 |
| 412 | SRIKAKULAM | GONDU SRINIVASARAO | 4646491 | 1 | 88195.08 | 18.9 |
| 413 | SRIKAKULAM | TANDASA CHANDRASEKHAR RAO | 4647413 | 1 | 189527.5 | 44.27 |
| 414 | SRIKAKULAM | AMPOLU NAVEEN | 4648495 | 1 | 136918.13 | 28.81 |
| 415 | SRIKAKULAM | KUPPILI PRAMEELA RANI | 4648843 | 2 | 158017.92 | 33.18 |
| 416 | SRIKAKULAM | PEYYALA SRIDEVI | 4652414 | 1 | 113717.82 | 23.48 |
| 417 | SRIKAKULAM | BATCHALA SUNIL | 4652840 | 2 | 419747.15 | 85.39 |
| 418 | SRIKAKULAM | BATCHALA KRUPAVATHI | 4653281 | 1 | 78324.54 | 15.82 |
| 419 | SRIKAKULAM | KOTTAKOTA PAVAN KUMAR | 4654686 | 2 | 128262.16 | 26.43 |
| 420 | SRIKAKULAM | GEETHA ANURADHA | 4656044 | 1 | 149033.57 | 34.07 |
| 421 | SRIKAKULAM | KURMAPU LALITHA | 4656180 | 2 | 236738.26 | 49.77 |
| 422 | SRIKAKULAM | BEHERA DEVI | 4658400 | 1 | 12234.95 | 2.5 |
| 423 | SRIKAKULAM | KOMMU KALYAN CHAKRAVARTHY | 4671153 | 1 | 57266.03 | 11.8 |
| 424 | SRIKAKULAM | KALIMAHANTY DEVI VARAPRASAD | 4671244 | 1 | 190251.09 | 38.85 |
| 425 | SRIKAKULAM | ALAJANGI RAM BABU | 4672534 | 1 | 20044.34 | 4.1 |
| 426 | SRIKAKULAM | MUGI SATYAM | 4672951 | 1 | 187063.83 | 41.57 |
| 427 | SRIKAKULAM | GORLE LAXMI | 4695718 | 1 | 98939.21 | 24.4 |
| 428 | SRIKAKULAM | SURADA GOWRI KUMAR | 4696311 | 1 | 98266.86 | 24.3 |
| 429 | SRIKAKULAM | RAYAPU REDDY GOVINDA RAO | 7349539 | 1 | 87663.1 | 18.4 |
| 430 | SRIKAKULAM | PANKU SANTOSHI KUMARI | 7377711 | 1 | 469572.14 | 94.45 |
| 431 | SRIKAKULAM | BATNNA ESWARAMMA | 7489249 | 1 | 685064.54 | 147.42 |
| 432 | SRIKAKULAM | POTNURU KISHOR | 7495997 | 1 | 341640.66 | 70.5 |
| 433 | SRIKAKULAM | GORLA VIJAY KUMAR | 7541084 | 1 | 452929.22 | 91.4 |
| 434 | SRIKAKULAM | SIMHADRI NAGESWARARAO | 7581152 | 1 | 296137.59 | 77 |
| 435 | SRIKAKULAM | PITCHIKA VENKATARAMANA | 7589127 | 2 | 348398.68 | 73.68 |
| 436 | SRIKAKULAM | GURUGUBELLI KAMALANADHA RAO | 7633599 | 1 | 37482.28 | 7.62 |
| 437 | SRIKAKULAM | DUMMU YARRAMMA | 7641284 | 1 | 795745.14 | 170.2 |
| 438 | SRIKAKULAM | MAGUPALLI YARRAYYA | 7644528 | 1 | 815195.62 | 171.05 |
| 439 | SRIKAKULAM | SIMHADRI RADHIKA | 7651181 | 1 | 858672.29 | 188.8 |
| 440 | SRIKAKULAM | KORNU NAGARJUN | 7659229 | 1 | 368120.15 | 74.4 |
| 441 | SRIKAKULAM | UTA RAMU | 7679266 | 1 | 309619.59 | 80.2 |
| 442 | SRIKAKULAM | BORA SYAMALA RAO | 7681562 | 2 | 386405.76 | 79.44 |
| 443 | SRIKAKULAM | AMPOLU RAMA RAO | 7748659 | 1 | 260743.62 | 54.38 |
| 444 | SRIKAKULAM | CHEEKATI RUPA PADMINI | 7751641 | 1 | 463025.08 | 96.6 |
| 445 | SRIKAKULAM | YENDA APPALARAJU | 7753471 | 2 | 128781.61 | 31.11 |
| 446 | SRIKAKULAM | YERRANNAIDU BODDEPALLI | 7754003 | 5 | 704258.6 | 149.7 |
| 447 | SRIKAKULAM | YENDA SURESH | 7754185 | 1 | 855263.12 | 175 |
| 448 | SRIKAKULAM | GOVINDARAJULU DONDAPATI | 7755726 | 1 | 179166.82 | 38.81 |
| 449 | SRIKAKULAM | KUNA RANGAMMA | 7756629 | 1 | 195388.64 | 43.3 |
| 450 | SRIKAKULAM | KORADA SWATHI | 7777271 | 1 | 325607.72 | 98.4 |
| 451 | SOMPETA | YERUKOLA LAXMI NARAYANA | 4482234 | 1 | 35992.9 | 7.5 |
| 452 | SOMPETA | SIMANCHAL ROULO | 4482427 | 1 | 120699.85 | 24.5 |
| 453 | SOMPETA | KAKARLA PRASAD | 4489400 | 1 | 153649.36 | 32 |
| 454 | SOMPETA | PINNINTI TIRUPATI RAO | 4505529 | 3 | 239545.63 | 52.1 |
| 455 | SOMPETA | NARTHU CHANDRAYYA | 4507908 | 1 | 104244.88 | 21.6 |
| 456 | SOMPETA | PROBA ROWLO | 4509599 | 1 | 24179.94 | 5 |
| 457 | SOMPETA | NEYYALA SIMHACHALAM | 4513399 | 1 | 41999.3 | 8.7 |
| 458 | SOMPETA | PONDURU KRISHNARAO | 4523072 | 2 | 419803.86 | 85.4 |
| 459 | SOMPETA | DOKI RAMESH | 4531620 | 1 | 165807.78 | 35 |
| 460 | SOMPETA | GAJJI NETAJI YADAV | 4536424 | 1 | 171161.7 | 34.5 |
| 461 | SOMPETA | BISAI BASANTI | 4540587 | 1 | 162971.19 | 34.2 |
| 462 | SOMPETA | SOHADEVO DOLAI | 4542742 | 1 | 170454.14 | 37.1 |
| 463 | SOMPETA | LOLLA VENKATA RAO | 4545406 | 1 | 11125.39 | 2.3 |
| 464 | SOMPETA | PRAKASH BADITYA | 4545714 | 2 | 173651.19 | 35.9 |
| 465 | SOMPETA | V SUMAN | 4545964 | 1 | 72073.26 | 19.3 |
| 466 | SOMPETA | DEVARAJU PURIYA | 4546216 | 1 | 55347.97 | 11.4 |
| 467 | SOMPETA | KARAGANA MANIKYAM | 4547612 | 1 | 177902.89 | 42.4 |
| 468 | SOMPETA | JAVVADI PRAMEELA | 4547724 | 1 | 107633.34 | 27.9 |
| 469 | SOMPETA | TALAGANA THUMBAYYA | 4551943 | 1 | 283891.23 | 60.5 |
| 470 | SOMPETA | DOKKARI DHARMARAO | 4553996 | 1 | 137817.07 | 34 |
| 471 | SOMPETA | YARADI GURUNADHA RAO | 4554846 | 1 | 226924.49 | 54.4 |
| 472 | SOMPETA | YARADI MADHAVARAO | 4554848 | 1 | 88302.4 | 21.2 |
| 473 | SOMPETA | BALAKRISHNA TEKI | 4558118 | 2 | 158000.56 | 37 |
| 474 | SOMPETA | KURA BEHERA | 4561316 | 1 | 39502.65 | 10.8 |
| 475 | SOMPETA | DOKKARA SUDHAKAR | 4562414 | 1 | 178285.05 | 43 |
| 476 | SOMPETA | TAMARALA LATHA | 4566236 | 1 | 85253.6 | 20.8 |
| 477 | SOMPETA | BANJU ARAVIND | 4566396 | 1 | 68291.69 | 16 |
| 478 | SOMPETA | KONCHADA PADMAVATHI | 4573049 | 1 | 211774.14 | 42.7 |
| 479 | SOMPETA | GUMMIDI VENKATARAO | 4577082 | 1 | 101746.73 | 21 |
| 480 | SOMPETA | TALAGANA KURMARAO | 4584036 | 3 | 175935.2 | 36.6 |
| 481 | SOMPETA | KARAGANA DHARMA RAO | 4584847 | 1 | 54775.46 | 11.5 |
| 482 | SOMPETA | KARRI MINNARAO | 4603689 | 2 | 483951.57 | 98.8 |
| 483 | SOMPETA | AARDHOLU CHANDAR RAO | 4606258 | 1 | 49810.22 | 11 |
| 484 | SOMPETA | NEYYALA LAXMI | 4628062 | 1 | 123474.59 | 25.2 |
| 485 | SOMPETA | PEDAKOTA ANANTA RAO | 4631502 | 1 | 113860.53 | 28.4 |
| 486 | SOMPETA | PONDARA JAGADEESH | 4636988 | 1 | 140128.22 | 28.5 |
| 487 | SOMPETA | GANNI NARESH | 4642583 | 1 | 101643.93 | 21 |
| 488 | SOMPETA | MADDU MADHAVARAO | 4643021 | 1 | 54306.78 | 11 |
| 489 | SOMPETA | MADDILA LAXMINARAYANA | 4645963 | 1 | 70591.67 | 14.6 |
| 490 | SOMPETA | TUNGANA BALAYYA | 4646550 | 2 | 180810.32 | 37.6 |
| 491 | SOMPETA | PONDURU RAJESWARI | 4646799 | 1 | 192914.09 | 40 |
| 492 | SOMPETA | MANGI LAKSHMI NARAYANA | 4647591 | 2 | 319242.8 | 65.7 |
| 493 | SOMPETA | GANDETTI VIJAYA | 4648076 | 1 | 18828.53 | 22.5 |
| 494 | SOMPETA | PITTA NAGESWARARAO | 4649683 | 1 | 23360.99 | 5.2 |
| 495 | SOMPETA | PURIYA JAYSON | 4654336 | 1 | 92040.44 | 22 |
| 496 | SOMPETA | ADURU ASHOK | 4657161 | 1 | 49687.95 | 10.2 |
| 497 | SOMPETA | PUDIYA RAMACHANDRA | 4664291 | 1 | 23138.33 | 4.7 |
| 498 | SOMPETA | JERRI BHASKARA RAO | 4664865 | 1 | 128015.75 | 26.5 |
| 499 | SOMPETA | BANJU PARVATHI | 4666888 | 1 | 135981.45 | 35 |
| 500 | SOMPETA | CHELLURI RAMESH | 4667191 | 1 | 106477.29 | 26.3 |
| 501 | SOMPETA | DURYODHANA SAHU | 4669177 | 1 | 144593.15 | 36 |
| 502 | SOMPETA | LANDA NAVEEN | 4669446 | 1 | 81807.69 | 17.1 |
| 503 | SOMPETA | VOONA MANOJKUMAR | 7525743 | 1 | 266584.87 | 66.4 |
| 504 | SOMPETA | MAJHI SIVAPRASAD | 7527439 | 1 | 223019.04 | 55.7 |
| 505 | SOMPETA | BOMMIDI DEVI | 7533586 | 1 | 24255.33 | 6 |
| 506 | SOMPETA | KORLAPU VISWANADHAM | 7544022 | 1 | 104477.22 | 21.6 |
| 507 | SOMPETA | KORNANA RAJESH | 7545297 | 1 | 338650.11 | 84.4 |
| 508 | SOMPETA | VOONA SATYANARAYANA | 7569804 | 1 | 188124 | 45 |
| 509 | SOMPETA | BAVANA SRIKANTH | 7572257 | 2 | 958754.76 | 240 |
| 510 | SOMPETA | YERUMAKU VINOD | 7589405 | 1 | 39626.29 | 8.2 |
| 511 | SOMPETA | PATNALA MANOOJKUMAR | 7595003 | 1 | 257661.64 | 61.7 |
| 512 | SOMPETA | BENDALAM SANGEETA | 7605747 | 2 | 509068.55 | 128.5 |
| 513 | SOMPETA | KAKARLA JAGADISH | 7619062 | 1 | 63370.74 | 20.9 |
| 514 | SOMPETA | LOKANADHAM SARAT KUMAR | 7624241 | 1 | 273101.23 | 56.3 |
| 515 | SOMPETA | KARRI RAMU | 7624751 | 2 | 313969.02 | 65.2 |
| 516 | SOMPETA | LINGAM KESAVARAO | 7625648 | 1 | 72587.45 | 17.5 |
| 517 | SOMPETA | SAVARA MEENAKSHI | 7633167 | 1 | 195757.56 | 41 |
| 518 | SOMPETA | KAMBE RAMARAO | 7643275 | 2 | 190235.4 | 48.9 |
| 519 | SOMPETA | TAMARALA HEMALATA | 7643773 | 4 | 399209.9 | 93.1 |
| 520 | SOMPETA | YANNI NIRMALA | 7644324 | 1 | 87446.81 | 18.3 |
| 521 | SOMPETA | GULLA KURMARAO | 7646040 | 3 | 419973.29 | 101.6 |
| 522 | SOMPETA | BELLANA THANSIRANI | 7732329 | 2 | 350208.94 | 77.3 |
| 523 | SOMPETA | MUPPINETI NAVEEN KUMAR | 7736682 | 1 | 608035.63 | 123.3 |
| 524 | SOMPETA | YERRA SAI SAGAR | 7741783 | 2 | 414695.45 | 85.5 |
| 525 | SOMPETA | BODDA RAJU | 7756949 | 1 | 452026.63 | 112.8 |
| 526 | SOMPETA | MADINA KRANTHIKUMAR | 7757189 | 1 | 498798.37 | 104.5 |
| 527 | AMADAVALASA | ANNEPU SURYADEV | 4500348 | 1 | 343665.79 | 70.3 |
| 528 | AMADAVALASA | ARAVALA VYKUNTA RAO | 4502679 | 1 | 77257.53 | 15.9 |
| 529 | AMADAVALASA | PEDADA RAMMOHAN | 4508716 | 1 | 28299.02 | 6 |
| 530 | AMADAVALASA | PAILA NEELAM NAIDU | 4526208 | 1 | 699519.28 | 142.4 |
| 531 | AMADAVALASA | NANUPATRUNI RANJITH KUMAR | 4526807 | 1 | 326321.82 | 66.65 |
| 532 | AMADAVALASA | BODDAPALLI RAJESWARARAO | 4529591 | 1 | 46180.66 | 9.5 |
| 533 | AMADAVALASA | CHIPURU MUKUNDARAO | 4531335 | 1 | 8845.19 | 1.95 |
| 534 | AMADAVALASA | BENIYA NAGARAJU | 4531679 | 1 | 11118.69 | 2.8 |
| 535 | AMADAVALASA | SANAPALA LAXMI | 4532350 | 1 | 56651.05 | 11.7 |
| 536 | AMADAVALASA | KOTIPATHRUNI RAGHURAM | 4532360 | 1 | 74349.19 | 15.25 |
| 537 | AMADAVALASA | MOBAGAPU VASANTA RAO | 4536605 | 3 | 599950.85 | 122.95 |
| 538 | AMADAVALASA | VAKADA NAGARAJU | 4550569 | 2 | 258708.34 | 52.6 |
| 539 | AMADAVALASA | PAIDI VENKATA LAXMI NARAYANA | 4551083 | 1 | 87129.99 | 17.6 |
| 540 | AMADAVALASA | PATHINA SRINIVASA RAO | 4556845 | 1 | 178565.19 | 36.2 |
| 541 | AMADAVALASA | BATTALA JANARDHANARAO | 4561124 | 1 | 122499.34 | 25.34 |
| 542 | AMADAVALASA | KUPPILI VIDYASAGAR | 4561507 | 1 | 22193.55 | 4.47 |
| 543 | AMADAVALASA | NAYINI PATRUNI SANTHOSH KUMAR | 4565675 | 1 | 16510.07 | 3.6 |
| 544 | AMADAVALASA | KUNA SRINIVASARAO | 4573585 | 1 | 18920.04 | 3.95 |
| 545 | AMADAVALASA | LAKINENI PAVAN KUMAR | 4616677 | 2 | 236244.35 | 47.8 |
| 546 | AMADAVALASA | PUTREVU KALPANA | 4636168 | 1 | 90970.22 | 18.4 |
| 547 | AMADAVALASA | AMPOLU SANTOSH KUMAR | 4641338 | 1 | 27214.7 | 6.2 |
| 548 | AMADAVALASA | HARI LAKSHMI | 4642836 | 1 | 241985.64 | 48.7 |
| 549 | AMADAVALASA | GANGILLA SATYANARAYANA | 4643744 | 3 | 569101.48 | 117.1 |
| 550 | AMADAVALASA | DEVARA RAJU | 4644178 | 1 | 127126.67 | 25.65 |
| 551 | AMADAVALASA | ATMAKURI SIVAKUMAR | 4644921 | 2 | 210765.81 | 42.5 |
| 552 | AMADAVALASA | ATMAKURI RATNAKUMARI | 4644938 | 1 | 61939.68 | 12.5 |
| 553 | AMADAVALASA | MAHAPATRUNI BALAJI | 4645455 | 1 | 75895.45 | 15.39 |
| 554 | AMADAVALASA | TARLA DEVAKI VANI | 4646104 | 1 | 192993.72 | 39.4 |
| 555 | AMADAVALASA | MADDILA GANDHI | 4646654 | 1 | 11186.72 | 2.5 |
| 556 | AMADAVALASA | VISSAPRAGADA PRADEEP KUMAR | 4646702 | 1 | 79384.43 | 16 |
| 557 | AMADAVALASA | SIVARCHANA RAMALAKSHMI | 4648246 | 1 | 61846.09 | 12.65 |
| 558 | AMADAVALASA | AMPOLU KAMALAHASAN | 4651032 | 1 | 11191.03 | 3.15 |
| 559 | AMADAVALASA | GUGGILI SIMHACHALAM | 4653649 | 2 | 270137.15 | 55.85 |
| 560 | AMADAVALASA | ANUSURI JHANSI RANI | 4654391 | 1 | 17714.91 | 4.1 |
| 561 | AMADAVALASA | SEEPANA SWAPNA SREE | 4654845 | 1 | 33104.87 | 8.7 |
| 562 | AMADAVALASA | SURAVARPU PAVANI | 4657154 | 1 | 134187.09 | 27.3 |
| 563 | AMADAVALASA | BELAMANA GOVINDA RAO | 4660283 | 1 | 69259.14 | 14.7 |
| 564 | AMADAVALASA | PATNANA SAIKUMAR | 4660591 | 1 | 196163 | 39.9 |
| 565 | AMADAVALASA | PATNANA LAXMI | 4660592 | 1 | 97585.74 | 19.9 |
| 566 | AMADAVALASA | THONDRAPU JANAKI | 4661196 | 1 | 76789.18 | 17.1 |
| 567 | AMADAVALASA | POGIRI KURMI NAIDU | 4667661 | 1 | 23591.87 | 5.3 |
| 568 | AMADAVALASA | LABBA APPALA RAJU | 4673755 | 1 | 63077.24 | 12.95 |
| 569 | AMADAVALASA | MAHESWARAM SANTHOSH | 4673843 | 1 | 18625.16 | 4.4 |
| 570 | AMADAVALASA | MODALAVALASA RAMINAIDU | 4674461 | 1 | 165707.88 | 43.35 |
| 571 | AMADAVALASA | YARRIPELLI RAJESH | 7579567 | 1 | 23291.25 | 5.95 |
| 572 | AMADAVALASA | GURUGUBELLI AMMAJAMMA | 7609603 | 1 | 206139.26 | 42.5 |
| 573 | AMADAVALASA | PAIDY PRASADA RAO | 7618962 | 1 | 715105.99 | 147 |
| 574 | AMADAVALASA | ANNEPU SUSEELA | 7629900 | 1 | 54168.05 | 13.5 |
| 575 | AMADAVALASA | VIJAYALAKSHMI GEDELA | 7655183 | 1 | 288406.09 | 59.3 |
| 576 | AMADAVALASA | KILLI SARADHA KUMARI | 7660630 | 1 | 303983.39 | 67.45 |
| 577 | AMADAVALASA | KALYANI SANTU | 7690275 | 1 | 282654.23 | 58.6 |
| 578 | AMADAVALASA | KIKKARA RAMAKRISHNA | 7692702 | 1 | 299593.94 | 60.85 |
| 579 | AMADAVALASA | KIMIDI RAJARAMESH | 7702830 | 2 | 416139.71 | 89.44 |
| 580 | AMADAVALASA | GUNDA LAKSHMANA RAO | 7723512 | 1 | 663838.67 | 138.6 |
| 581 | AMADAVALASA | GODI LAKSHMI | 7750463 | 1 | 1152025 | 235.95 |
| 582 | AMADAVALASA | NETINTI GOVINDA RAO | 7750484 | 1 | 1853560.7 | 381.45 |
| 583 | TEKKALI | ANDHAVARAPU RAMESH | 4538699 | 1 | 15475.66 | 3.2 |
| 584 | TEKKALI | RAJULU RAMESH | 4539489 | 1 | 394214.4 | 84.8 |
| 585 | TEKKALI | METTA KRISHNARAO | 4541160 | 1 | 29495.03 | 7 |
| 586 | TEKKALI | SAHKARI CHANDRAMOHAN | 4543751 | 2 | 418675.82 | 87.82 |
| 587 | TEKKALI | CHINTANDA ANIL SAI KUMAR | 4545379 | 1 | 21876.61 | 4.5 |
| 588 | TEKKALI | SALEENA MANOHAR | 4549091 | 1 | 16687.49 | 4.18 |
| 589 | TEKKALI | POLAKI MEENAKSHI | 4553950 | 1 | 84948.31 | 22.9 |
| 590 | TEKKALI | GANDETI MURALI | 4557651 | 1 | 18401 | 5 |
| 591 | TEKKALI | NAGARAPU KRISHNAVENI | 4558068 | 1 | 11591.3 | 3.6 |
| 592 | TEKKALI | JAYANDRA CHOUDHURY | 4558145 | 1 | 57266.78 | 13.7 |
| 593 | TEKKALI | PARRI SIVAKUMAR | 4559296 | 1 | 77174.94 | 19.3 |
| 594 | TEKKALI | BELAMARA JANAKI | 4561326 | 1 | 91319.1 | 22.1 |
| 595 | TEKKALI | KOKKIRI HANUMANTARAO | 4561985 | 1 | 17288.63 | 5.2 |
| 596 | TEKKALI | SIRLAPU HARI | 4562820 | 1 | 218759.25 | 53.2 |
| 597 | TEKKALI | VISWASA SANTOSH KUMAR | 4564877 | 1 | 141631.17 | 29.8 |
| 598 | TEKKALI | YANDA DHANUMJAYA RAO | 4564972 | 1 | 76473.05 | 18.8 |
| 599 | TEKKALI | PERUMALA KAMESWARA RAO | 4565661 | 1 | 76634.61 | 15.9 |
| 600 | TEKKALI | INTI VASUDEVARAO | 4566461 | 1 | 21662.21 | 5 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

SRIKAKULAM | 03 February 2024

## సామాజిక సమస్యలపై సదస్సు



గాజువాక, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

సామాజిక సమస్యలైన అంటరానితనం, కులతత్వం, లైంగిక వివక్షత, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణా, వరకట్నం, మద్య పానం మొదలైన దురాచారాలపై ఇండియన్ మారి టైం యూనివర్సిటి విశాఖపట్నం క్యాంపస్‌లో సదస్సు జరిగింది. ముఖ్యవక్తగా జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పీ.ఎస్. భాగ్యలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ సామాజిక దురాచారాలపై యువత పోరాడాలని అన్నారు. ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని అన్నారు. అనంతరం అనేక సామాజిక సమస్యలపై, వాటి కారణాలపై, నివారణ చర్యలపై బీ.టెక్. విద్యార్థులు బృందాలుగా ఏర్పడి, చర్చించారు. చర్చలో పాల్గొన్న అందరిని డైరెక్టర్ ఆచార్య కేశవ దేవ్ అభినందించారు.

## మహిళల కళ్ళల్లో వెలుగులు నింపడమే సిఎం జగన్ ప్రధాన లక్ష్యం

### గత తెదేపా ప్రభుత్వం రుణమాఫీ పేరుతో మహిళలను మోసం చేసింది -ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చాం :ఉత్తరాంధ్ర వైకాపా రిజినల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి

గాజువాక, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



కోట్లాది మహిళల కళ్ళల్లో వెలుగులు నింపడమే ముఖ్యమంత్రి జగన్ ప్రధాన లక్ష్యం అని ఉత్తరాంధ్ర వైకాపా రీజినల్ కో-ఆర్థినేటర్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. పాత గాజువాక లంకా మైదానంలో ఆసరా 4వ విడత సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆసరా సమావేశంలో ఉత్తరాంధ్ర వైకాపా రిజినల్ కోర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత తెదేపా ప్రభుత్వం డ్వాక్రా మహిళలను ఋణమాఫీ పేరుతో నిలువునా మోసం చేసిందన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ప్రజా హృదయ నేతగా జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచారని అన్నారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో జనసేన, తెదేపా కలిసి పోటీకి దిగుతున్నాయని ఆ పార్టీలను చిత్తుగా ఓడించడం మహిళల చేతుల్లోనే ఉందన్నారు. అభివృద్ధిలో దూసుకుపోతూ, సంక్షేమాన్ని ఇంటి ముంగిటకే తెచ్చిన పార్టీ వైఎస్సార్ పార్టీ అని అన్నారు. అనంతరం డ్వాక్రా సంఘాలకు చెక్కు అందజేశారు. వేదికపైనే సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఉరుకూటి చందు,నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య, కార్పొరేటర్లు, వార్డ్ ఇంచార్లు, అనుబంధ సంఘాల నేతలు,వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, అధికసంఖ్యలో డ్వాక్రా మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవీఎంసీ జోన్-6 జెడ్సీగా పివివిడి ప్రసాదరావు బాధ్యతలు స్వీకరణ



గాజువాక, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త

జీవీఎంసీ జోన్-6 గాజువాక జోనల్ కమిషనర్‌గా పివివి డి.ప్రసాద రావు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన ఆయనకు జోన్ అధికారులు, సిబ్బంది స్వాగతం పలుకుతూ శాలువా వేసి, పుష్ప గుచ్ఛానిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు జోన్-6 జెడ్సీగా బాధ్యతలు చేపట్టిన పొందూరు సింహాచలం బదిలీపై వెళ్లడంతో ఈ బాధ్యతలను చేపట్టామని, నిరంతరం ప్రజలకు అందు బాటులో ఉంటూ, ప్రజలు, అధికారుల సహకారంతో నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడతామని ప్రసాదరావు అన్నారు.

## వాలంటీర్లకు వందనం

గాజువాక,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త



సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీర్ వ్యవస్థతో ప్రజల వద్దకే నేరుగా సేవలు అందిస్తున్న వాలంటీర్లకు వందనం అని 40వ వార్డ్ కార్పొరేటర్ గుండపు నాగేశ్వరావు అన్నారు. జీవిఎంసీ 40వ వార్డ్ పరిధిలో మహిళ పైడి దుర్గ ఆరోగ్యరీత్యా కేజీహెచ్ హాస్పిటల్‌లో వైద్యం పొందుతుంది. ఈ క్రమంలో ఆమె ఆర్థిక అవసరాలను గుర్తించిన వాలంటీర్ స్వయంగా విశాఖ పారిశ్రామిక ప్రాంతం నుంచి శుక్రవారం కేజిహెచ్ హాస్పిటల్‌కి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కార్పొరేటర్ గుండుపు నాగేశ్వరరావు జగనన్న ఆశయాలకు అనుగుణంగా వాలంటీర్ వ్యవహరించినందుకు సచివాలయ, సిబ్బందిని వాలంటీర్నీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి జగన్‌కు వార్డ్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలని అఖిల భారత విద్యా హక్కుల వేదిక డిమాండ్

మాధవధార, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

జాతీయ విద్యా విధానం 2020ని రద్దు చేయాలని ఫిబ్రవరి 3న అఖిల భారత విద్యా హక్కుల వేదిక (ఏఐఎఫ్ఆర్‌టిఈ) ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరగబోవు రాలీ, ధర్నాకు విశాఖపట్నం జిల్లాలోని భాగ స్వామ్య సంఘాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని ఏ.పి.టి.ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏఎస్ నాయుడు, ఆర్వి వీరభద్ర రావు ప్రధాన కార్యదర్శి పిలుపునిచ్చారు. అఖిల భారత విద్యా హక్కుల వేదిక ఆధ్వర్యంలో నూతన జాతీయ విద్యా విధానం 2020ని రద్దు చేయా లని, అందరికీ ఉచిత, సమాన విద్యా అవకాశాలను కేజీ నుండి పి.జి వర కు కల్పించాలని, నూతన నేషనల్ కరికులం ఫ్రేమ్ వర్క్ 2023ను కూడా రద్దు చేయాలని, విద్యా వ్యాపారీకరణ, విద్యాకార్పొరేటీకరణకు స్వస్తి చెప్పాలని, దేశవ్యాప్తంగా పారా వాలంటీర్, ఎంటిఎస్ టీచర్లు, పార్ట్ టైం టీచర్ల వ్యవస్థను రద్దుచేయాలని, రెగ్యులర్ ఉపాధ్యాయుల మాత్రమే నియామ కాలన్న తదితర డిమాండ్ల సాధన కొరకు ర్యాలీ, ధర్నాను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గ్రాస్ నుండి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యులు కార్యకర్తలతో పాటు ఆంధ్ర ప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీలో గల సభ్య సంఘాల కార్యకర్తలు, నాయకులు ఈ ధర్నాలో పాల్గొంటారని తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ స్థాయి పార్టీ సమావేశం

యలమంచిలి, జనవరి 2, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి పార్టీ సమావేశాన్ని నియోజకవర్గ ఇన్ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు, సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పలచలపతిరావు పరిశీలకులు కే.రాజాబాబు హాజరయ్యారు. అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 5న గొండుపాలెంలో రా కదలిరా నినాదంతో నిర్వహించే బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు తెలుగుదేశం జనసేన పార్టీలకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారని దానికి తగ్గట్లుగా అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి అధినేత పాల్గొనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, నాలుగు మండలాల నాయకులు, జనసేన పార్టీ నాయకులు మున్సిపాలిటీ పరిధిలో గల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీకేవీధి పాత్రికేయులను సన్మానించిన వైసిపి నేతలు

### సమాజ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర కీలకం : వైసీపీ నేతలు

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



సమాజ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర కీలకమని జీకేవీధి మండల వైసీపీ నాయకులు అన్నారు. శుక్రవా రం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు జీకేవీధి పాత్రికేయులను ఘనంగా దుశ్శాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం కార్యదర్శి సభ్యులు, దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ మీడియాను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బొబ్బిలి లక్ష్మణ్, కుందేరి రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో మారుమూల గ్రామాలలో ప్రజల సమస్యలు వెలికి తీసి వాటి పరిష్కారానికి జీకేవీధి మండల పాత్రికేయులు విశేష కృషి చేస్తున్నారని, పాత్రికే యులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులని, వారి సేవలు ప్రజలు కూడా గుర్తించాలని, మండలం లో పాత్రికేయులు ఎలు సమస్యలు వెలికి తీసి పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. వైసీపీ సీనియర్ నాయకులు అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, దేవరపల్లి ఎంపీటీసీ మండల వైసీపీ కన్వీనర్ పోతురాజు కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, చింతపల్లి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బోళెం త్రిమూర్తులు, దామనాపల్లి మాజీ ఎంపీపీ వంతల బాబూరావు, శ్రీరాములు పాల్గొన్నారు.

## నేడు గుర్రంపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

3న శనివారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 3గంటల వ రకు, 11కెవి గుర్రంపాలెం ఫీడర్, నిర్వహణ, చెట్ల నరికివేత పనినిమిత్తం ప్రతి పాదించబడిందని కావున గుర్రంపాలెం, ఇందిరమ్మ కాలనీ, జగనన్న కాలనీ 1, 2, అక్కిరెడ్డిపాలెం, మిదపాక, గోవిందపురం, బొడ్డునాయుడుపాలెం, అప్పన్నపాలెం, దాసరియ్యపాలెం, వరిఖిల్లా నగర్ (రాజయ్య పేట), నీలకంఠాపురం, సరిపల్లి, చిక్కాలపేట, జంగాలపాలెం, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పాలకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ జోన్- 3, విశాఖపట్నం తెలిపారు.

## మావోయిస్టు కంచుకోట పాత్రునిగుంటలో మెగా వాలీబాల్ టోర్నమెంట్

### దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రత్యేక వైద్య బృందంతో వైద్య శిబిరం ఏర్పాటు -మెగా వాలీబాల్ టోర్నమెంట్లో గెలుపొందిన జట్లకు చింతపల్లి అదనపు ఎస్పి ప్రతాప్ శివకిషోర్ నగదు వాలీబాల్ కిట్లు అందజేత




గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన యువత రోజువారీ జీవితంలో వాలీబాల్ అంతర్భాగం. గుడి లేదా చర్చి లేని గ్రామాలను చూడవచ్చు కానీ కనీసం ఒక వాలీ బాల్ కోర్ట్ లేని కుగ్రామం కూడా మీకు కనిపించదు. వాలీబాల్ ద్వారా యువతకు కనెక్ట్ అయ్యే అవ కాశాన్ని పోలీసులు గుర్తించారు. తమ శక్తియుక్తు లను ప్రదర్శించే అవకాశాలు లేకపోవడంతో ఈ ప్రాంతంలోని యువత మావోయిజం లేదా గంజాయి వంటి దుష్టత్వాలలోకి ఆకర్షించబడ్డారు. దీన్ని దృష్టి లో ఉంచుకుని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా నేతృత్వంలోని జిల్లా పోలీసులు యువకులందరికీ తమ శక్తియుక్తులను, విజయం, జట్టుకృషి, నాయకత్వాన్ని వాలీబాల్ ద్వారా వ్యక్తీ కరించేందుకు వేదికను కల్పించేందుకు యువహో జయహో కార్యక్రమాన్ని రూపొందించారు. గాలి కొండ సమీపంలోని మావోయిస్టు కంచుకోటలుగా పేరుగాంచిన పాత్రునిగుంట గ్రామంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. నెట్‌వర్క్ కనెక్టివిటీ, లాజిస్టిక్స్, భద్రతాపరమైన సమస్యలు ఉన్నప్పటికీ, గరిష్టంగా యువత టోర్నమెంట్‌కు హాజరయ్యేలా ప్రదేశాన్ని ఎంపిక చేసి చింతపల్లి సబ్ డివిజన్ పోలీసులు దీన్ని సవాల్‌గా తీసుకుని నెట్‌వర్క్ కనెక్టివిటీ లాజిస్టిక్స్ లేకపోయిన అన్ని గ్రామాలకు మధ్యలో వాలీబాల్ కోర్టులను ఏర్పాటు చేసేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమం గురించి ప్రచారం చేసేందుకు పోలీసులు గ్రామ సందర్శనలు నిర్వహించి ప్రతి గ్రామానికి చేరుకున్నారు. నిపుణుల సంరక్షణ లేకపోవడం వల్ల ప్రజలు వివిధ వ్యాధుల కారణంగా దీర్ఘకాలికంగా బాధపడుతున్నారని మేము సందర్శనల సమయంలో గమనించి ప్రత్యేక వైద్యుల జనరల్ ఫిజీషియన్ల భాగస్వామ్యంతో మెగా మెడికల్ క్యాంపు సంజీవని కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 600 మంది మారుమూల గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు. యువహో వాలీబాల్ టోర్నమెంట్‌లో గాలికొండ, అమ్మవారి ధారకొండ, మఠం భీమవరం ఏరియాలలో అన్ని ప్రాంతాల నుండి 16 జట్లు పాల్గొన్నాయి. టోర్నమెంట్‌లో గాలికొండ గ్రామం విజేతగా నిలిచి రూ.10,000 నగదు బహుమతిని అందుకోగా, బొడదేవుల్లు జట్టు రూ.5,000 రన్నరప్‌గా నిలిచింది. పుట్టకోట జట్టు గ్రామం ప్రతి బహుమతిగా 3000 రూపాయలు గెలుచుకున్నారు. ఈ నగదును చింతపల్లి అదనపు ఎస్పి ప్రతాప్ శివ కిషోర్ చేతుల మీదుగా అందజేశారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న అన్ని జట్లకు పోలీసుల నుంచి వాలీబాల్ కిట్‌ను అందజేశారు. నిపుణులైన వైద్యుల వద్ద చికిత్స పొందేందుకు పలువురు మహిళలు తమ పిల్లలతో, పిల్లలు తమ వృద్ధ తల్లిదండ్రులతో కలిసి వచ్చారు. దాగి ఉన్న రోగాల నిర్ధారణ పరీక్షించడానికి పాప్ స్మియర్ స్క్రీనింగ్ పరీక్షలు మరియు ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి పోలీసులు ఘనంగా భోజనం వడ్డించారు. ఈ ఈవెంట్ గొప్పదనం ఏమిటంటే, చుట్టుపక్కల గ్రామాలన్నీ తమ కుటుంబ కార్యక్రమంగా ఈ కార్యక్రమానికి పనిచేశాయి. మైదానాన్ని సిద్ధం చేసేందుకు, వంట ఏర్పాట్లకు, వేదికను ఏర్పాటు చేసేందుకు పోలీసులతో పాటు క్యాంపులు వేశారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా మనం సంపాదించుకున్న నమ్మకాన్ని గ్రామస్తుల చురుకైన భాగస్వామ్యం తెలియజేస్తోందని చింతపల్లి అదనపు ఎస్పి ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. ఎటువంటి వసతులు లేని మారుమూల పివిటిజి ట్రైబల్ పాకెట్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు హాజరు అయిన కనీస రోడ్డు సదుపాయం లేని గ్రామాలు ఆయన పాత్రునిగుంట, సప్తగూడ, బుగ్గిరాయి, మైనకోట, గొడుగురాయి, గుర్రలగొంది, పుట్టకోట, పెదలంక, పెదలంక కొత్తూరు, బత్తునూరు, గలికొండ, చిలకవీధి, జంపర్లోవ, చత్రపల్లి, ఏర్రగెడ్డ గ్రామాలకు చెందిన వారు కాలినడకన వచ్చి సుమారు 200 మందికి రగ్గులు, దోమతెరలు, హైజీన్ కిట్స్ అందించారు. యువత వారి భవిష్యత్తు ప్రతిభను వ్యక్తీకరించడానికి, ప్రదర్శించడానికి మేము వారికి తగిన సహకారం ఇస్తే, వారు గెలుపొందడానికి గాడిలో పడతారు. గిరిజన యువతకు వారి ఆత్మవిశ్వాసం అవసరం, వారి నుండి రోల్ మోడల్స్ అవసరమనే యువహోను లక్ష్యంగా చేసుకుంది. యువతను గెలిపించడం ద్వారా, వారి శక్తిని సరైన దిశలలోకి మళ్లించడం ద్వారా మాత్రమే మనం మావోయిజం, గంజాయి, చెడులపై విజయం సాధించగలమని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలసూరి, సీలేరు సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు



రంపచోడవరం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం రవాణా శాఖ కార్యాలయంలో జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. రంపచోడవరం ప్యాసింజర్ ఆటో, గూడ్స్ వాహనాలు డ్రైవర్స్ అండ్ ఓనర్స్ పాల్గొన్నారు వీరికి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన ముఖ్య మైన సూచనలు గురించి వివరించడం జరిగింది. వాహనాల రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని ఇన్సూరెన్స్‌లు ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఎప్పటికప్పుడు రెవిన్యూల్ చేయించుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇన్సూరెన్స్‌లు లేకుండా వాహనాలు నడిపితే వచ్చే అనర్థాలు గురించి వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఘాటు రోడ్డులలో వాహనాలు నడిపేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## గిరిజనులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్న ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే

రంపచోడవరం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



మారేడుమిల్లి మండలం ఇజ్జులూరు గ్రామంలోని ప్రజలు రహదారులకు దగ్గరలో ఉన్న ప్రాంతంలో ఇండ్లు నిర్మించిన ఎడల మా గ్రామాన్ని ఖాళీ చేసి మారుమూల గ్రామం నుండి బయటకు రావడం జరు గుతుందని 12 కుటుంబాలకు సంబంధించిన గిరిజ నులు ప్రాజెక్ట్ అధికారి వారికి దరఖాస్తు సమర్పిం చడం జరిగిందని సమర్పించిన దరఖాస్తును ప్రాజెక్ట్ అధికారి వారు స్పందించి గురువారం రాత్రి రంపచోడ వరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్, రంపచోడవరం డిఎఫ్ ఓ.జి జి.నరేంద్రన్ ఇరువురు కలిసి ఇజ్జులూరు గ్రామం పర్యటించి అదే గ్రామం లో రాత్రి బసచేసి ఆ గ్రామంలోని 12 కుటుంబాలకు సంబంధించిన గిరిజనుల సమస్యలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ పాపి కొండల నేషనల్ పార్కులో ఈ గ్రామం ఉన్నందున ఈ గ్రామానికి సంబంధించిన 12 కుటుంబాలకు ఇంటి పట్టా ఇచ్చి ఇల్లు నిర్మించడం జరుగుతుందని అదేవిధంగా నేషనల్ పార్క్ అటవీ శాఖ రూల్స్ ప్రకారం కొంతమేర నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా వ్యవసాయం చేసుకునే విధంగా ల్యాండ్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ 12 కుటుంబాలకు సహాయ సహకారాలు అందించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## యలమంచిలి ఎమ్మార్వోగా ఆర్.అప్పలరాజు



యలమంచిలి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

యలమంచిలి ఎమ్మార్వోగా ఆర్.అప్పలరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహాశీల్దార్ వీరభద్రచారి బాధ్యతలు చేపట్టిన తహాశీల్దార్ అప్పలరాజుకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఇక్కడ పని చేసిన తహాశీల్దార్ రాణి అమ్మాజీ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం రాష్ట్ర అధికారులు రెండు రోజుల క్రితం జరిగిన బదిలీల్లో శ్రీకాకుళం బదిలీపై వెళ్లారు. ఆ స్థానంలో తహాశీల్దారుగా అప్పలరాజుని నియమించారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వోని మర్యాదపూర్వకంగా కలిశారు.

## యూత్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో నీరజకు కాంస్య పతకం

మాధవధార, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త




స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో కొండవెలగాడ గ్రామానికి చెందిన నీరజ ఇటీవల ఇటానగర్, అరుణాచల ప్రదేశ్‌లో జరిగిన యూత్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో 40కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించింది. చెన్నై, తమిళనాడులో జరిగిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో 40 కేజీల విభాగంలో కూడా కాంస్య పతకం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం.శశి భూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎంవి సాయి దేవమణి నీరజను అభినందించారు. భవిష్యత్తులో ఇంకా ప్రాక్టీస్ చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో పతకాలు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోచ్ చల్లా రాము, కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం.సత్య వేణి, ఏం.ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

## నర్సీపట్నం తహాశీల్దార్ శ్రీరాములు బాధ్యతలు



నర్సీపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

సర్సీపట్నం తహాశీల్దార్ శ్రీరాములు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. శ్రీకాకుళం జిల్లా నుంచి ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ మేరకు ప్రస్తుత ఇన్‌చార్జి తహాశీల్దార్ అన్నాజీరావు నుండి బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజే శారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పనిచేసిన అనుభవం ఉందని, మండలంలోని పరిస్థితులు అవగాహన చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు నిర్మలమ్మ ఒట్టి చెయ్యి

### ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ ఛైర్మన్ మూల వెంకటరావు

మాధవధార, జనవరి 2, ప్రభాతవార్త



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలమ్మ గురువారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టినటువంటి బడ్జెట్‌లో ఆంధ్ర ప్రజలు దీర్ఘ కాలంగా డిమాండ్ చేస్తున్న ఏ అంశం గురించి గాని ప్రస్తావన రాలేదు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీకి ఏమైనా మేలు కలిగించే అంశాలు ఉంటాయని భావించాము. ముఖ్యంగా ఏపీకి జీవనాడిగా చెబుతున్న పోలవరం గురించి ఒక్క మాటైనా లేదు. పోలవరం నిర్వాసితులకు 32,000 కోట్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన ఈ బడ్జెట్‌లో ఆ ఊసే లేదు.ఎన్ఐటి పెండింగ్ పనులు,దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కొవ్వూరు-భద్రాచలం, కోటిపల్లి-నరసాపురం వంటి రైల్వే లైనుల ముచ్చటే లేదు. విశాఖ ఉక్కు కర్మాగారానికి 683 కోట్లు కేటాయించాలని సంస్థను ప్రైవేటుపరం చేయొద్దని కోరుతున్న రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా బడ్జెట్‌లో ఎలాంటి హామీలు లభించలేదు.రాజధాని లేని రాష్ట్రంగా చెప్పబడుతున్న ఏపీకి కనీసం మౌలిక సదుపాయాలు కల్పన కోసమైనా ఏదైనా ప్రకటిస్తారని ఆశ కూడా అడియాస అయిపోయింది. అతిపెద్ద తీర ప్రాంతం ఉన్న ఏపీకి ఓడరేవుల అభివృద్ధిగాని, పెండింగ్‌లో ఉన్న భోగాపురం విమానాశ్రయం నిర్మాణానికి నిధులు కేటా యించలేదు. ఆంధ్రప్రదేశ్‌లో సెంట్రల్ యూనివర్సిటీ, పెట్రోలియం యూనివర్సిటీ నిధులకు కేటాయిం పులు లేవు. ఆక్వా సాగు ప్రోత్సాహకాలు వంటి అంశాలను నిర్మలమ్మ మూలన పడేశారు. ఇక్కడ ఉన్న బిజెపి ఎంపీ ఆంధ్రకు అన్ని వచ్చేస్తాయని ఊరించి ఆయన పబ్బం ఆయన గడుపుకుంటున్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు అయితే రాష్ట్రానికి ఏకంగా ప్రత్యేక హెూదా రాదు అని బాహాటంగా చెబుతున్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రజలు బీజేపీ పట్ల ఏమరపాటుగా ఉండాలని రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి డిపార్ట్‌మెంట్ తరఫున రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు కోరుతున్నట్లు తెలిపారు.

## జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల గోడపత్రిక ఆవిష్కరణ

గాజువాక,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త



పాతకర్నవానిపాలెం బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు కార్యాలయంలో గంగవరం యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాల్ బ్యాట్మింటన్ పోటీల గోడ పత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ ఫిభ్రవరి నెల పదిహేడు పద్దెనిమిదిన రెండు రోజుల పాటు గంగవరం మీసేవ మైదానంలో శ్రీ మాధవ స్వామి పండుగ సందర్భంగా జరగబోయే పోటీల్లో పదహారు టీంలు పాల్గొంటాయని చెప్పారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా పదిహేను వేల రూపాయల నగదు బహుమతి, రెండు మూడు నాలుగు స్థానాల్లో గెలుపొందిన వారికి పదివేలు, ఎనిమిది వేలు, ఐదు వేలు నగదు బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, నూకరాజు, సురేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



పీఎం పాలెం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ పంచముఖ ఆంజనేయ, శ్రీ షిర్డీ సాయినాధ సహిత శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శోభకృత్ నామ సంవత్సరం కృష్ణ పక్షం సప్తమి శుక్రవారం శ్రీదుర్గాలమ్మ అమ్మవారికి ఉదయం నుండి కుంకుమార్చన, పుష్ప అర్చన మొదలగు పూజ కార్యక్రమాలు ఆలయం అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మ తదితరులు జరిపించారు. సాయంత్రం వేళలో అమ్మవారికి పంచామృత అభిషేకములు జరిపించి నీరాజన మంత్ర పుష్పం తీర్థ ప్రసాద వితరణ చేయించారు. ఈ ఆలయంలో మిదిలాపురి వుడా కాలనీ వాస్తవ్యులు కాశీ విశ్వనాదం వనజ దంపతుల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన పులిహెూర ప్రసాదంను భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్ళా చంద్రశేఖర్, ఆలయ నిర్వాకులు పిళ్ళా సూరిబాబు, నాగోతి తాతారావు, పిళ్ళా శ్రీనివాసరావు, పిళ్ళా వెంకటరమణ, పోతిన పైడిరాజు, గూడెల రాజు, పిళ్ళా మోహన్ శివకృష్ణ, పిళ్ళా వెంకటరమణ, పిళ్ళా రాజు, పిళ్ళా పోతరాజు, పిళ్ళా అప్పన్న పిళ్ళా సూరిపాత్రుడు, మానం వెంకటరావుఉన్నారు.

## అరకులోయలో వైసిపి విజయం తథ్యం

### గెలిచి సిఎంకు గిఫ్ట్‌గా ఇస్తాం -వైసిపి అరకు నియోజకవర్గం సమన్వయకర్త రేగం మత్స్యలింగం

అరకులోయ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ నియో జకవర్గంలో అన్ని వర్గాల ప్రజల సహకారంతో రానున్న ఎన్నికల్లో, వైసిపి పార్టీ విజయం సాధి స్తుందని, ఆశావహుల మద్దతుతో తాను విజయం సాధించి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి గిఫ్టుగా ఇస్తామని, అరకులోయ నియోజకవర్గం సమన్వయకర్త రేగం మత్స్యలింగం అన్నారు. అరకులోయ నియోజకవర్గం సమన్వయకర్తగా నాయా మకం అయిన తరువాత మొట్ట మొదటిసారిగా శుక్రవారం అరకులోయకు విచ్చేసిన రేగం మత్స్య లింగం స్థానిక గిరిజన ఉద్యోగుల భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అరకులోయ నియోజకవర్గం సమన్వయకర్తగా తనను నియమించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వైసిపి అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఆశావాహులు మద్దతు, పార్టీ కార్యకర్తలు, అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలతో అరకలోయలో విజయం సాధిస్తామన్నారు. సర్వేల ఆధారంగానే పార్టీ అధిష్టానం తనను సమన్వయకర్తగా నియమించిందని, రానున్న ఎన్నికలలో పార్టీని మరింత బలోపేతం చేసి అరకులో వైసీపీ జెండా ఎగిరేలా అందరి సహకారం తీసుకుంటానని చెప్పారు. ఇప్పటికే పలువురు ఆశావాహలతో మాట్లాడాలని, వారి మద్దతు కూడా తనకు లభిస్తోంద న్నారు. అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణతో కలిసి, జడ్పీటీసీగా తాను గిరి గ్రామాల్లో పర్యటించి అక్కడి సమస్యల పరిష్కరించానని, పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేసినట్లు చెప్పారు. ఈ మేరకు అధిష్టానం తనను సమన్వయకర్తగా నియమించిందన్నారు. స్థానికులను సమన్వయకర్తగా నిర్మించినం దుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, పార్టీ పెద్దలు సజ్జల రామకృష్ణారెడ్డి, వైవి సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ సమావేశంలో వైసిపి అరకులోయ నియోజకవర్గంకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## స్పందనకు 105 వినతులు

పాడేరు,ఫిబ్రవరి2,ప్రభాతవార్త



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు వినతులు వెల్లు వెత్తాయి. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట్ ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి సంయు క్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదా రుల నుండి 105 వినతులు స్వీకరించారు. తాగునీటి సమస్యలు, రహదారులు, వంతెన నిర్మాణాలు, విద్యుత్తు సమస్యలు, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీపై వినతులు అందాయి. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన సమస్యల పరిష్కారానికి అధికారులు జవాబుదారీగా ఉండాలని చెప్పారు. అధికారులు స్పందనకు హాజరై ఫిర్యాదులు పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలన్నారు. స్పందనల స్వీకరించిన వినతుల వివరాలు ఇలా ఉన్నాయి. పాడేరు మండలం దేవాపురం పంచాయతీ వి.గదబఊరు నుండి కుమ్మరిపాలెం వరకు, దప్పాడ గ్రామం నుండి జర్రిగరువు గ్రామం వరకు మిషన్ కనెక్ట్ పాడేరులో మంజూరు చేసిన రోడ్డు పనుల పూర్తి చేయాలని సర్పంచ్ కిల్లు పరమేశ్వరి వినతిపత్రం సమర్పించారు. హుకుంపేట మండలం జర్రకొండ పంచాయతీ సరియా గ్రామం నుండి గనిక గ్రామం వరకు గ్రావెల రోడ్డు నిర్మించాలని సర్పంచ్ కొర్రా చిట్టిబాబు వినతిపత్రం అందజేసారు. అరకు వ్యాలీ మండలం బొండాం పంచాయితీ జయంతి వలస గ్రామానికి చెందిన కిల్లో బుజ్జిబాబు వ్యవసాయ పనులు నిర్వహించడానికి పవర్ వీడర్ కోసం దరఖాస్తు చేశారు. పాడేరు మండలం సలుగు ఎంపిటిసి చిప్పాడ మీనా సలుగు సచివాలయం భవనానికి విద్యుత్తు సదుపాయం కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. ముంచంగిపుట్టు మండలం బంగారుమెట్ట పంచాయతీ పరిధిలోని మాలగుమ్మి, శరభపుట్టు, కుజభంగి, సరియాపల్లి గ్రామాలకు తాగునీటి సదుపాయాలు కల్పించాలని సర్పంచ్ వి.రత్న వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ డిసి, వి.వి.ఎస్. శర్మ, గిరిజన సంక్షేమ శాఖ డి.డి. ఐ.కొండలరావు, ఇ ఇ కొండయ్య పడాల్, డి.వి.ఆర్.ఎం.రాజు, పంచాయతీ రాజ్ ఇఇ టి.డి.ఆర్.డి.ఏ, పి.డి. వి.మురళి, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత తదితరులు పాల్గొన్నారు.

## మిరియాలకు మార్కెట్ డిమాండ్ - మంచి ధరకు అమ్మండి

### రైతులకు కలెక్టర్ సూచన

పాడేరు,ఫిబ్రవరి2,ప్రభాతవార్త

మిరియాలకు మార్కెట్‌లో అత్యధిక డిమాండుతో పాటు మంచి ధర కూడా ఉందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. పాడేరు మిరియాలకు జాతీయంగా మంచి నాణ్యత ఉన్నందున మిరియాల రైతులు ఆచితూచి మంచి ధరకు అమ్మకాలు చేయాలని కలెక్టర్ ఒక ప్రకటనలో రైతులకు విజ్ఞప్తి చేశారు.చిక్మగలూరు, మడిగిరి, ఇడుక్కి, మంగళూరు, పుత్తూరు, గోవా, కొచ్చిన్ తదితర ప్రాంతాల్లో మిరియాలు కేజీ కనీసం రూ.560 నుంచి గరిష్టంగా రూ.600ల వరకూ ధర పలుకుతోందని కలెక్టర్ వివరించారు. ఈ నేపథ్యంలో గిరి రైతులు కనీస ధర కంటే అధిక ధరకు అమ్మాలని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా తెల్ల మిరియాలకు మరింత మంచి ధర ఉందన్నారు. తెల్ల మిరియాలకు కేజీ రూ. 685 లు ధర పలుకుతోంది అని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో మిరియాల రైతులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తున్నామని, వారికి మిరియాలు వలిచి శుభ్ర పరిచే యంత్రాలు 75 శాతం రాయితీతో అందిస్తున్నామని, రైతులు మంచి నాణ్యత వచ్చే విధంగా వాటిని శుభ్రం చేయడం ద్వారా మిరియాలకు మరింత డిమాండ్, ధర లభించేలా కృషి చేయాలని కోరారు. తగు సలహాలు, సూచనలకు స్పైస్ బోర్డు అధికారులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

## పోలింగ్ కేంద్రాలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి : జిల్లా కలెక్టర్ సుమిత్



పాడేరు,ఫిబ్రవరి2,ప్రభాతవార్త

పోలింగ్ కేంద్రాలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. రంప చోడవరం, అరకు, పాడేరు ఎన్నికల అధికారులతో శుక్రవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహశీల్దారులు, బూత్ స్థాయి అధికారులతో ఎన్నికల అధికారులు సమావేశాలు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి సమస్యలుంటే పరిష్కరించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలకు ర్యాంపులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సదుపాయాలు కల్పించాలని చెప్పారు. జిల్లాలోని ముగ్గురు ఎన్నికల అధికారులకు ఒక్కొక్కరికి రూ.2.50లక్షల నిధులు విడుదల చేస్తున్నామని చెప్పారు. ఆ నిధులతో పనులు చేయించాలని స్పష్టం చేశారు. ఈ నెల 10వ తేదీ నాటికి ర్యాంపుల నిర్మాణాలు పూర్తి చేయాలని పేర్కొన్నారు. రానున్న 15 రోజుల్లో కొత్త మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియపై అధికారులకు వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ఐఎస్పిలతో చర్చించాలని స్పష్టం చేశారు.

### ఎన్నికల కమిషన్ ఆదేశాలు పక్కాగా అమలు....

ఎన్నికల కమిషన్ ఆదేశాలను జిల్లాలో పక్కాగా అమలు చేయాలని చెప్పారు. పాడేరు డివిజను మన్యం జిల్లా, విజయనగరం జిల్లాల నుండి బదిలీపై వచ్చిన తహశీల్దారులతో సమావేశం అయ్యారు. జిల్లాలో ఎటువంటి రాజకీయ ఒత్తిడి, సమస్యలు ఉండవని చెప్పారు. కమ్యూనికేషన్ సిగ్నల్ సమస్య కొన్ని చోట్ల ఉంటుందన్నారు. గిరిజనులతో సౌమ్యంగా మంచిగా వ్యవహరించాలని సూచించారు. కొత్తగా వచ్చిన అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని అన్నారు. ఓట్లను తొలగిస్తే విధిగా జిల్లా ఎన్నికల అధికారి అనుమతి తీసుకోవాలని చెప్పారు. కంప్యూటర్ ఆపరేటర్లపై ఆధార పడకుండా అన్ని పనులు స్వయం చేసుకోవాలన్నారు. అన్ని మండలాల్లోను ఉత్సాహవంతులైన డిప్యూటీ తహశీల్దారులు ఎన్నికలు నిర్వహించాలని చెప్పారు. వారితో కలిసి ఎన్నికల విధులు విజయవంతంగా నిర్వహించాలని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట్ పాడేరు, రంపచోడవరం ఐటిడిఏ పిఓలు వి.అభిషేక్, సూరజ్ గనోరే, డి.ఆర్.ఓ.బి.పద్మావతి, ఎస్డిసిలు వివిఎస్ శర్మ, అంబేద్కర్, కొత్తగా వచ్చిన పాడేరు, ముంచంగిపుట్టు, కొయ్యూరు, జి.కె.వీధి, చింతపల్లి, తహశీల్దారులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న సీపీఎం

హుకుంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్న సీపీఎం పార్టీ పోరాటాల కోసం, ప్రతీ ఒక్కరూ విరాళాలు ఇవ్వాలని అనంతగిరి జడ్పీటీసీ దీసరి గంగరాజు, హుకుంపేట వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావులు ప్రజలకు కోరారు. హుకుంపేట మండలంలోని హుకుంపేట, సన్యాసమ్మపాలెం గ్రామాల్లో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి, మెరకచింత మాజీ సర్పంచ్ వలసనైని లక్ష్మణరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు మాట్లాడుతూ పీవీటీజీలకు అంత్యోదయ కార్డులు, ప్రత్యేక ఇల్లులు గ్రాంట్, నీళ్లు, రోడ్లు, కరెంట్, డ్రైనేజీ, విద్యా, వైద్యం పలు సమస్యలతో పాటు, అక్రమంగా బోయ వాల్మీకిలను ఎస్టీల్లో చేర్చడంపై పోరాటం, జీవో నెం.3 రద్దుపై పోరాటం,గిరిజన స్పెషల్ డీఎస్సీ రిక్రూట్మెంట్ కోసం పోరాటాలు చేస్తున్న సీపీఎం పార్టీకి ఆర్థికంగా మద్దతు ఇవ్వాలన్నారు. మొదటి రోజు విరాళాల కార్యక్రమంలో రూ.23 వేల 6 వందల 50 వచ్చిందని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు సిపిఎం పార్టీ పోరాటాల కోసం సేకరిస్తున్న విరాళాల కార్యక్రమంలో అందరు సహకరించాలని కోరారు. హుకుంపేట సీపీఎం పార్టీ జిల్లా నాయకులు సొంటెన హైమావతి, హుకుంపేట మండల కార్యదర్శి, మాజీ సర్పంచ్ వలసనైని లక్ష్మణరావు, సీపీఎం పార్టీ మండల నాయకులు తాపుల కృష్ణారావు, తమర్భ అప్పల కొండ పడాల్, కిల్లో రామారావు, పాంగి సోమన్న, పాంగి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే తాగి తూగుతున్న మందుబాబులు...

యలమంచిలి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

మందుబాబులకు విద్యాలయాలు, ఆలయాలు అనే తేడాలేకుండా పట్టపగలే తాగి తూగుతున్నారు. పాఠశాలలు ఉండే ప్రాంతంలోనే మద్యం విచ్చలవిడిగా దొరకడంతో మందుబాబులు విర్రవీగిపోతున్నారు. మద్యం సేవించి మందు సీసాలు రోడ్డుపైనే పడేసి పగల గొడుతున్నారు. మరికొందరూ తాగిన మైకంలో గొడవలకు దిగి వారు ఏమిచేస్తున్నారో వారికే తెలియకుండా రోడ్లకు అడ్డంగా పడుకొని వింతవింతచేష్టలు చేస్తున్నారు.దీంతో ఆ మార్గంగుండా మహిళలు పాఠశాల విద్యార్థులు వెళ్ళాలంటేనే బయపడిపోతున్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు చోద్యం చూడటంతో నగరవాసులు ముక్కున వేలువేసుకొని మాస్తున్నారు. వివరాలలోకి వెళ్తితే .... విద్యాలయాల హాస్టల్లో (బాలికల) సమీపంలోనే కొందరు పాన్లు బహిరంగంగా మద్యం సేవిస్తున్న పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో అటుగా వెళ్లే విద్యార్థులు ఆ ప్రాంతవాసులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. యలమంచిలి పట్టణంలో బెరో వారి సమీపంలో మెయిన్ రోడ్డు పక్కన ప్రభుత్వం మద్యం షాపు ఏర్పాటు చేసింది. ఆ పక్క వీధిలోనే బాలికల కళాశాల ప్రైవేట్ కళాశాలలో ఉండటంతో విద్యార్థులు కళాశాలకు ఆ ప్రాంత వాసులకు వెళ్లి రావడం ఈ మందుబాబుల వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో మున్సిపల్ సమావేశంలో కూడా పలు తీర్మానాలు చేశారు. ఇక్కడ మద్యం షాపును వేరే ప్రాంతానికి తరలించమని తీర్మానాలతో సరిపెడుతున్నారు సరే షాపును తరలించే ప్రయత్నం ఏమాత్రం జరగలేదు. దీంతో ఆ ప్రాంతవాసులు ఈ మందుబాబుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని పోలీసు ఉన్నతాధికారులు తెలియజేస్తున్న యలమంచిలి పట్టణంలో మాత్రం ఇవి ఏ మాత్రం చర్యలు ఉపయోగపడటం లేదు. యలమంచిలి పట్టణంలో పరమేశ్వరి థియేటర్ సమీపంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. యలమంచిలి పట్టణంలో పలు ప్రాంతాల్లో బహిరంగంగానే మద్యం సేవిస్తున్నారు. పోలీసులు ఒకట్రెండు ఇద్దరిని చర్యలు తీసుకుని వదిలేస్తున్నారు. దీనిపై నిగ ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నత అధికారులు స్పందించి దీనిపై చర్యలు చేపడతారని కోరుతున్నారు. సచివాలయ పరిధిలో మహిళా పోలీసులను ఏర్పాటు చేసిన వారు విధులు పట్ల ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఇదే నిదర్శనం కనీసం వారైనా పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై చర్యలు తీసుకునే విధంగా ఏ మాత్రం అటుగా ఆలోచించడం లేదు.

## వంచనకు గురైన రాష్ట్రం

### కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం : సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స

పాడేరు,ఫిబ్రవరి2,ప్రభాతవార్త



ఆంధ్రా రాష్ట్రానికి సంబంధించిన ఎలాంటి ప్రతిపాదనలు బడ్జెట్లో లేవు. విశాఖ ఉక్కు ప్యాక్టరీని ప్రభుత్వ రంగంలో కొనసాగించే విషయం గానీ, పోలవరం నిర్వాసితుల విషయం గాని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, కడప ఉక్కు ఫ్యాక్టరీ, అమరావతి రాజధానికి నిధులు, విభజన హామీల ప్రస్తావన వంటి తదితర ఏ అంశాలు ఈబడ్జెట్లో లేకపోవడం మరొకసారి ఆంధ్రప్రదేశ్ ప్రజలను వంచించటానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందని స్పష్టమవుతున్నది. మన రాష్ట్రం నుండి జీఎస్టీ వసూళ్ళు పెరిగినా మన రాష్ట్రం వాటా మాత్రం పెరగలేదు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజలంతా ముందుకు రావాలని వైసిపి, టిడిపి, జనసేన సహా అన్ని పార్టీలు ఈ కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ముందుకు రావాలని కోరుతున్నాను. కేంద్ర విద్రోహానికి వ్యతిరేకంగా ఈ నెల 7,8 తేదీలలో ఢిల్లీలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నిన్న పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ గత 10 ఏళ్ల వీపరి భారతం కొనసాగింపు గానే ఉన్నది. ఈ బడ్జెట్లో 99 శాతం ప్రజలకు ఎలాంటి ఉపశమనం లేదు. బడా కార్పొరేట్లకు వికాసం, సామాన్యులకు విషాదం మిగిలింది. ప్రభుత్వం ఆస్తుల్ని, ప్రజల ఆస్తుల్ని అంబానీ, అదానీ లాంటి బడా కార్పొరేట్లకు కట్టబెట్టడంలో ఈ ప్రభుత్వం జయప్రదం అయింది. నిరుద్యోగులకు తీవ్రంగా అన్యాయం జరిగింది. ధరల పెంపుదలతో ప్రజలపై భారాలు పెరిగాయి. జీఎస్టీ పేరుతో రెట్టింపు పరోక్ష పన్ను వసూలు చేయడమే దీనికి తార్కాణం. ప్రత్యక్ష పన్ను రాయితీలన్నీ కార్పొరేట్ కంపెనీలకి ఇచ్చి పెంపుదల భారం అంతా మధ్యతరగతి, ఉన్నత మధ్యతరగతిపై, ఉద్యోగవర్గాలపై వేయటం ఈ కాలంలో వారు సాధించిన "ఘనత". విదేశీ పెట్టుబడిదారులకు పెద్దపీట వేసి చిన్న పరిశ్రమలను చిన్న వ్యాపారస్తులను దెబ్బతీశారు. సాధారణ ప్యాసింజర్ రైళ్లను తగ్గించి వందే భారత్ రైళ్ల పేరుతో ప్రయాణాల్ని భారంగా మార్చారు. ఏజెన్సీ ప్రాంతంలో కూడా రవాణా వ్యవస్థ బలోపేతం చేయడానికి రైల్ మార్గాలు అరకు నుండి భద్రాచలం వరకు ప్రతిపాదనలు గత ప్రభుత్వాలు చేసేవి.. కానీ మోడి ప్రభుత్వంలో కనీసం ప్రస్తావన లేకుండా చేశారు. కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించకుండా ఆరకొర కేటాయింపులతో ఉన్నత విద్యా అందని ద్రాక్షగా మారుతుంది. ఈ అసంతృప్తిని అంతా పక్కదారి పట్టించడానికి, అబద్ధాలకి మతాన్ని అడ్డంగా ఉపయోగించుకొని రామనామస్మరణతో ప్రజల్ని మాయ చేయాలని చూస్తున్నారు. ప్రజల్ని మోసం చేయటానికి వేసుకున్న ముసుగు మాత్రమే ఈ రామనామ స్మరణ దేశాన్ని మతరాజ్యంగా మార్చడం వారి ధ్యేయమని నిన్న రాష్ట్రపతి ప్రసంగంలో, నేటి బడ్జెట్ ఉపన్యాసంలో స్పష్టంగా వెల్లడైంది. ఒకవైపు ఆర్థిక భారాలు ప్రజలపై మేస్తూ కార్పొరేట్లకు దేశ సంపదను కట్టబెడుతూ మరోవైపు మతోన్మాద భావోద్రేకాలు రెచ్చగొట్టి దేశాన్ని ఇచ్చిన బలిపీఠం పరిచే బిజెపి వైఖరిని మేధావులు లౌకికవాదులు అన్నివర్గాల ఖండించాలని కోరుతున్నాను. ఈ ప్రజావ్యతిరేక బడ్జెట్ని వ్యతిరేకించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

## జాయింట్ పోలీస్ కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన ఫకీరప్ప కాఘినెల్లి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖపట్నం నగర జాయింట్ పోలీస్ కమిషనర్గా కే.ఫకీరప్ప కాఘినెల్లి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అడిషనల్ డి.జి.పి,పోలీస్ కమిషనర్ డా.ఏ.రవిశంకర్ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కే.ఫకీరప్ప కాఘినెల్లి ఎస్.పి (సి.ఐ.డి)గా బాధ్యతలు నిర్వర్తించి, బదిలీపై నగర జే.సి.పి (జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్)గా విశాఖకువచ్చారు. 2011 ఐ.పి.ఎస్ బ్యాచ్కు చెందిన కే.ఫకీరప్ప కాఘినెల్లి ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖలో పలుజిల్లాలలో కీలక బాధ్యతలు నిర్వహించారు. గతంలో ఫకీరప్ప నగరంలో శాంతిభద్రతల డి.సి.పి-1గా బాధ్యతలు నిర్వహించారు.

## 20వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి...

### వైసీపీ ప్రభుత్వానికి టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి సూటి ప్రశ్న



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం దారేల పంచాయతీ పెదపేట గ్రామంలో దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన మరుక్షణమే 20 వేల డిఎస్సి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా జగన్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడిందని కనీసం స్పెషల్ డిఎస్సి ఊసే లేదని మరో రెండు మూడు నెలలో ఎన్నికలు వస్తున్నాయని కేవలం ఓట్ల కోసమే జగన్ రెడ్డి డిఎస్సి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని చెప్తున్నారని ఎన్నికల ఆర్భాటం కోసమేనని నిరుద్యోగులు రాబోయే ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి నమ్మే పరిస్థితి లేదని జగన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే నాలుగేళ్లలో నాలుగు సార్లు డిఎస్సి భర్తీ చేయవలసిందని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు 50వేల పోస్టులు భర్తీ చేస్తామని చెప్పిన ప్రచారం నిరుద్యోగులు నమ్మే పరిస్థితిలో లేరని రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తుండటంతో కాబట్టి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అని జగన్ ప్రభుత్వం ప్రకటనలు చేస్తుందని రాబోయే ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు మండి కిషోర్, రఘునాద్, చెండా గోపాల్, చవితియ గోపాల్, యువకులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులను కాపాడితే రూ.5వేల నగదు బహుమతి

### రవాణా, రోడ్లు, భవనాల శాఖ సెక్రెటరి పి.ఎస్.ప్రద్యుమ్న

మాధవధార, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను కాపాడితే రూ.5వేలు నగదు బహుమతి ప్రభుత్వం ప్రకటించిందని రవాణా, రోడ్లు, భవనముల శాఖ సెక్రెటరీ పిఎస్.ప్రద్యుమ్న తెలిపారు. నేడు శుక్రవారం విశాఖ నగరంలో రవాణా, రోడ్లు, భవనముల శాఖ సెక్రెటరీ పి.ఎస్. ప్రద్యుమ్న విచ్చేసి గుడ్ సమారిటన్ గైడ్ లైన్స్కి సంబంధించిన పోస్టర్లను, కరపత్రములు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగినపుడు గోల్డెన్ అవర్లో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి వారి ప్రాణాలను కాపాడిన వారికి ప్రభుత్వం రూ.5వేలు నగదు బహుమతి ప్రకటించింది. కావున ప్రజలందరూ ప్రమాదానికి గురైన వ్యక్తులను లేదా క్షతగాత్రులను కాపాడవలసిన బాధ్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజినల్ జాయింట్ ట్రాన్స్పోర్టు కమీషనర్ డాక్టర్ వి.సుందర్, డి.టి.సిరాజరత్నం, ఆర్.టి.ఓలు ఆర్సివిహెచ్ శ్రీనివాస్, వి.జయప్రకాష్, వేణుగోపాల రావు, వాహన తనిఖీ అధికార్లు గణేష్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆరోగ్య ప్రదాయిని డా.హోమి బాబా కేన్సర్ ఆసుపత్రి : జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

డా. హోమి బాబా కేన్సర్ ఇన్స్టిట్యూట్ అనకాపల్లి జిల్లాకే ఆరోగ్య ప్రదాయినిగా నిలిచిందని జిల్లా కలెక్టరు రవి పట్టన్శెట్టి చెప్పారు. శుక్రవారం అగనంపూడిలో గల డా.హోమి బాబాకేన్సర్ ఆసుపత్రిలో కొత్తగా నిర్మించిన బ్రాసి థెరపీ సూట్ బ్లాకును ఆయన ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో మంది కేన్సర్ బారిన పడినవారికి ఈ ఆసుపత్రి వరప్రసాదినిగా మారి సేవలందించడం అనకాపల్లి జిల్లాకే గర్వకారణ మన్నారు. అంతే కాకుండా జిల్లాలో వున్న అనేక మందికి వివిధ వైద్య సదుపాయాలు అవసరమైనా అందించే ఉచిత వైద్యం అనకాపల్లి జిల్లాలో ఒక ప్రత్యేకతగా నిలిచిందన్నారు. ఆసుపత్రిలో కల్పిస్తున్న సౌకర్యాలు, వైద్య విధానాలు, చికిత్సలు, సేవలు అందిస్తున్న డాక్టర్లు ఇతర సిబ్బందిని గుర్తించి అభినందించారు. వారిని అభినందించారు. ఆసుపత్రి వాతావరణం ఎంతో ఆహ్లాదంగా వుండటమే కాకుండా అధికారులు, వైద్యులు, సిబ్బంది చూపించే వాత్సల్యంతో వచ్చిన రోగులకు తక్షణ ఉపశమనం కలుగుతుందని చెప్పారు. ఆసుపత్రి డైరెక్టర్ బార్బీ ప్రతినిధి డాక్టర్ ఉమేష్ మహంత్ శెట్టి, అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.ఏ.హేమంత్, ముఖ్య ప్రణాళికాధికారి జి.రామారావు పాల్గొన్నారు.

## స్పెషల్ బ్రాంచ్ పొలిటికల్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన వానపల్లి రామారావు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఇటీవలే సిఐగా పదోన్నతులు పొంది స్పెషల్ బ్రాంచ్ పొలిటికల్ సిఐగా వానపల్లి రామారావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది ఆయన్ను అభినందించారు. 2009 బ్యాచ్ సబ్ ఇన్స్పెక్టర్గా నియమితులైన రామారావు హుకుంపేట, ఎస్.రాయవరం, గాజువాక, టూ టౌన్ పోలీస్ స్టేషన్లో, ఇంటెలిజెన్స్ విభాగంలో ఎస్సైగా పనిచేసిన వానపల్లి రామారావు పోలీస్ శాఖలో శాంతి భద్రతలు పరిరక్షణతో పాటు విధులు నిర్వహణలో విశిష్ట కృషి చేశారు. అనేకసార్లు ఉత్తమ అధికారి అవార్డులు కూడా అందుకున్నారు. గ్రామీణ ప్రాంతంలో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ ద్వారా ప్రజలకు పోలీస్ సేవలను విస్తృతంగా అవగాహన కల్పిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేశారు. ఇంటెలిజెన్స్ విభాగంలో విశిష్ట కృషి చేసిన రామారావుకు ఉన్నతాధికారుల ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం స్పెషల్ బ్రాంచ్లో పొలిటికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా పదోన్నతి కల్పించి నియమించడంపై సహచర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లాలో విజయవంతంగా ఆడుదాం ఆంధ్ర : రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.చిన్నికృష్ణ



అనకాపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం విజయవంతంగా జరిగిందని రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.చిన్నికృష్ణ తెలిపారు. శుక్రవారం ఎన్టీఆర్ స్టేడియంలో ఆడుదాం ఆంధ్ర ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బాడ్మింటన్ ఆటలలో జిల్లా వ్యాప్తంగా యువతీ యువకులు వివిధ స్థాయిలలో పోటీపడ్డారని చెప్పారు. కార్యక్రమం మూలంగా క్రీడలు, ఆటలపట్ల అందరిలో పూర్తి అవగాహన కలిగిందన్నారు. ఈ క్రీడల ద్వారా జిల్లాలో వున్న ఎంతో మంది మాణిక్యాలను వెలికి తీయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతంలో సాంప్రదాయంగా జరిగే టోర్నీలు, పరుసలకు ఆడుదాం ఆంధ్ర మరింత శోభనిచ్చిందన్నారు. గ్రామవార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజుల వాణి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర ద్వారా గ్రామీణ ప్రాంతంలో ఆటలు ఆరోగ్యంపై అవగాహన పెరిగిందన్నారు. పిల్లలు, పెద్దలు కూడా ఉత్సాహంగా పాల్గొని క్రీడలను విజయవంతం చేశారని చెప్పారు. క్రీడలను నిర్వహించడంలో ముఖ్యభూమిక పోషించిన మండలాధికారులు, జిల్లా వ్యాప్తంగా వున్న పి.డి.లు కోచ్లకు అభినందనలు తెలిపారు. పురుషుల విభాగంలో క్రికెట్లో పాయకరావుపేట, నర్సీపట్నం జట్లు ప్రథమ ద్వితీయ స్థానాలు కైవసం చేసుకోగా చోడవరం తృతీయ స్థానంలో నిలిచిందన్నారు. వాలీబాల్లో చోడవరం, మాడుగుల జట్లు ప్రథమ ద్వితీయ స్థానాలు కైవసం చేసుకోగా అనకాపల్లి తృతీయ స్థానం, ఖోఖోలో అనకాపల్లి, ఎలమంచిలి జట్లు ప్రథమ ద్వితీయ స్థానాలు గెలుపొందగా చేసుకోగా పాయకరావుపేట తృతీయ స్థానంలో, కబడ్డీలో చోడవరం అనకాపల్లి జట్లు ప్రథమ ద్వితీయ స్థానాలు పొందగా చేసుకోగా పాయకరావుపేట తృతీయ స్థానంలో నిలిచింది. బాడ్మింటన్లో చోడవరం, అనకాపల్లి మండలాల జట్లు ప్రథమ ద్వితీయ స్థానాలు పొందగా చేసుకోగా పెందుర్తి తృతీయ స్థానం సాధించిందని. అలాగే మహిళల విభాగంలో క్రికెట్ లో పెందుర్తి, చోడవరం జట్లు ప్రథమ ద్వితీయ స్థానాలు కైవసం చేసుకోగా అనకాపల్లి తృతీయ స్థానంలో నిలిచిందన్నారు. వాలీబాల్లో పాయకరావుపేట, యలమంచిలి జట్లు ప్రథమ ద్వితీయ స్థానాలు కైవసం చేసుకోగా అనకాపల్లి తృతీయ స్థానం, ఖోఖోలో చోడవరం, అనకాపల్లి, జట్లు ప్రథమ ద్వితీయ స్థానాలు గెలుపొందగా చేసుకోగా పాయకరావుపేట తృతీయ స్థానంలో, బాడ్మింటన్లో చోడవరం, నర్సీపట్నం, మండలాల జట్లు ప్రథమ ద్వితీయ స్థానాలు పొందగా చేసుకోగా వి.మాడుగుల తృతీయ స్థానం సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాప్ బోర్డు మెంబర్ శ్రీనివాసరావు, పవర్ లిఫ్టర్ కుసుమ, అనకాపల్లి ఎంపిడిఓ, డిప్యూటీ తహశీల్దార్ డి.ఎస్.డి.వో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి భరద్వాజ్ ఎంపిక

### ఈ నెల 5 నుంచి 11వరకూ పంజాబ్లో నేషనల్ క్యాంప్ -ఏయు పరిధిలో 10మందికి అవకాశం

నక్కపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



ఈ నెల 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకూ పంజాబ్ రాష్ట్రం పటియాల చిత్కర యూనివర్సిటీలో జరగనున్న జాతీయ సమైక్యతా శిబిరానికి నక్కపల్లి మండలం ఉపమాక గ్రామానికి చెందిన దవరసింగి భరద్వాజ్ ఎంపికయ్యారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం వీబీఎస్ కళాశాలలో భరద్వాజ్ బీ-ఫార్మసీ థర్డ్ ఇయర్ చదువుతున్నారు. ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో ఎన్ఎసెస్ ద్వారా కోస్తాంధ్రలోని పలు ఫార్మసీ, ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 10 మంది విద్యార్థులను జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపిక చేశారు. వీరిలో బలరామ్ ఇద్దరు విద్యార్థులను కూడా వున్నారు. వీరందరికీ ఆంధ్రయూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ వైస్ ఛాన్సలర్ పీవీజీడీ ప్రసాద్ రెడ్డి గురు, శుక్రవారం పలు సూచనలు చేశారు. అరుదైన ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. భరద్వాజ్తో పాటు ఏయు మీ పరిధిలో టి.ప్రభు తేజ, వై.దిలీప్, బీ.మాధవి, ఎస్.అనిత, ఎస్.సుష్మ, వీర మణికంత శర్మ, ఎ.గాయత్రిదేవి, జీ కేదారా నాథ్, నాగదుర్గావాణి ఎంపిక య్యారు. వీరంతా శనివారం సాయంత్రం విశాఖ నుంచి బయల్దేరి పంజాబ్ వెళ్లనున్నారు. ఏయు ఎన్ఎసెస్ కో-ఆర్డినేటర్ ఎస్. హరనాధ్, వీబీఎస్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.ఎస్.వీవీ జగన్మోహన్ రెడ్డి, కళాశాల చైర్మన్ ఎస్.శతుంతల, ప్రిన్సిపల్ డాక్టర్ డి.నరేంద్ర సహా పలువురు జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## గొలుగొండ తహశీల్దార్గా జి.ప్రభాకరరాజు



గొలుగొండ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

గొలుగొండ తహశీల్దార్గా జి.ప్రభాకరరాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం నుండి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఇంచార్జ్ తహశీల్దార్గా పనిచేసిన జి.ఆనందరావు డీటీగా కొనసాగుతున్నారు. బాధ్యతలు చేపట్టిన ప్రభాకరరావు ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న బదిలీల కార్యక్రమంలో గొలుగొండ మండలానికి వచ్చినట్లు బాధ్యతలు చేపట్టిన అనంతరం విలేకరులకు తెలిపారు. కార్యాలయం సిబ్బంది నూతన తహశీల్దార్కు శుభాకాంక్షలు తెలియజేస్తూ పరిచయం నిర్వహించారు.

## అర్ధాంతరంగా ముగిసిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నర్సీపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



మున్సిపల్ చైర్పర్సన్ బోదపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం జరిగిన నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అర్ధాంతరంగా వాయిదా పడింది. టిడిపి, వైసిపి కౌన్సిలర్ల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం చోటుచేసుకుంది. మున్సిపల్ వైస్చైర్మన్ కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మున్సిపాలిటీ అభివృద్ధికి అడ్డుపడుతుందని ఆరోపించారు. దీనిపై స్పందించిన టిడిపి కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు ఆరోపణలను తిప్పికొట్టారు. ఈ నేపథ్యంలో సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో మున్సిపల్ చైర్ పర్సన్ సుబ్బలక్ష్మి సమావేశాన్ని వాయిదా వేశారు. ఈ సమావేశంలో టిడ్కో గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేయాలంటూ టిడిపి కౌన్సిలర్ రామరాజు బ్యానర్ పట్టుకొని నిరసన తెలిపారు. లబ్ధిదారుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని తక్షణమే గృహాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

## పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించాలి



నక్కపల్లి, ఫిబ్రవరి2, ప్రభాతవార్త

పూర్తిస్థాయిలో పరిహారం, ప్యాకేజీ ఇచ్చే వరకూ ఎటువంటి పనులు చేపట్టవద్దు రైతులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో భాగంగా నక్కపల్లి మండలంలో ప్రభుత్వం సేకరించిన భూములు కోల్పోయిన రైతులకు, కూలీలకు, మత్స్యకారులకు పూర్తి స్థాయిలో పరిహారం, ప్యాకేజీ ఇవ్వకుండానే అమలాపురం పంచాయతీ పాటిమీద గ్రామం వద్ద చందనద రెవెన్యూ పరిధిలోని భూముల్లో స్ట్రాటజిక్ ఏరియా సరిహద్దులు ఏర్పాటు చేయడానికి అధికారులు జేసీబీతో ట్రెంచ్ తవ్వుతుండగా విషయం తెలుసుకున్న రైతులు అక్కడకు వెళ్లి జేసీబీకి అడ్డుగా నిలబడి పనులు నిలుపుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపిఐఐసి అధికారులకు రైతులకు పెద్ద ఎత్తున వాదోపవాదాలు జరిగాయి. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు అక్కడకు చేరుకుని రైతులకు మద్దతుగా నిలవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ఏపిఐఐసి అధికారులతో మాట్లాడుతూ పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడం ఎంత అవసరమో, తరతరాలుగా ఈ భూములను నమ్ముకుని జీవిస్తున్న రైతులను ఆదుకోవడం కూడా అంతే అవసరమని తెలిపారు. రైతుల సాగు భూములకు నష్టపరిహారం చెల్లించాలి. ఇళ్లు కోల్పోతున్న వారు కి నష్టపరిహారం, ఇక్కడ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ చెల్లించాలని, చెట్లకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించాలని అప్పుడు మాత్రమే భూములలోకి అధికారులు అడుగుపెట్టాలి కానీ అప్పటి వరకు అధికారులు భూములలో సరిహద్దులు నిర్వహించడం ఎంత వరకు సమంజసం కాదని తెలిపారు. ఇక్కడ రైతులు, మంచి తాగాన్ని, మనోభావాలు దృష్టిలో పెట్టుకుని నిర్వాసితులను పూర్తి స్థాయిలో ఆదుకున్న తరువాతనే భూముల్లో పనులు చేయాలని అప్పటివరకూ భూములలోకి అడుగు పెట్టవద్దని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు, గ్రామ సర్పంచ్ శంకర్రావు, బి.నాగేశ్వరరావు, అప్పారావు, చిన్నమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## హర్షవర్ధన్ రెడ్డికి ఘన సత్కారం...

నక్కపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



రాష్ట్ర జెఎసిఎస్ కో-ఆర్డినేటర్ హర్షవర్ధన్ రెడ్డిని అనకాపల్లి వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కో-ఆర్డినేటర్ సూర్యకాసులు గోవింద నాయకత్వంలో ఘనంగా సత్కరించారు. ఇదిలా ఉండగా రాష్ట్ర జెఎసిఎస్ కో-ఆర్డినేటర్ హర్షవర్ధన్ రెడ్డితో అనకాపల్లి జిల్లాలో గల అన్ని నియోజకవర్గాల, మండల, మున్సిపాలిటీ జెఎసిఎస్ ఇన్చార్జులు జిల్లా కో-ఆర్డినేటర్లతో ఆయన సమావేశం అయ్యారు.

## రిజిస్టర్ కార్యాలయానికి పోటెత్తిన జనం...



నక్కపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

జగనన్న ఎల్లా రిజిస్ట్రేషన్లతో స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం కోలాహలంగా మారింది. రెండు రోజుల నుండి సచివాలయం ద్వారా జగనన్న ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్లు ప్రభుత్వం అనుమతి ఇవ్వగా పెద్ద ఎత్తున లబ్ధిదారులు సబ్ రిజిస్టర్ కార్యాలయానికి చేరుకుంటున్నారు. వందలాదిగా రిజిస్ట్రేషన్లు వేచి ఉంటున్నారు. దీంతో కార్యాలయం అంతా కోలాహలంగా మారింది. దీని కారణంగా ఆ కార్యాలయంలో కొంత రెండు రోజుల నుంచి సాధారణంగా జరగవలసిన రిజిస్ట్రేషన్లు ఆలస్యంగా అవుతున్నాయి. స్థానిక అధికారులకు పై అధికారుల ఒత్తిడి కారణంగా సచివాలయ రిజిస్ట్రేషన్ తొందరగా జరగాలని ఆదేశంతో సాధారణ రిజిస్ట్రేషన్లు ఆలస్యం అవుతున్నాయి. సాధారణ రిజిస్ట్రేషన్కు వచ్చిన కక్షిదారులు జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్లకు వచ్చిన వారితో కార్యాలయం రెండు రోజుల నుంచి కిటకిటలాడుతుంది. ఎక్కువగా వ్యక్తులు రావడంతో కార్యాలయ సిబ్బందికి పని ఒత్తిడి కూడా పెరిగింది.

## ప్రత్యేక హోదా నిరసన సభకు మేడేటి ..

నక్కపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త




దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఢిల్లీలో శుక్రవారం చేపట్టిన నిరసన దీక్షకు అనకాపల్లి జిల్లా నుండి మద్దతుగా జిల్లా ఉపాధ్యక్షులు మేడేటి శంకర్ పాల్గొన్నారు. మర్యాదపూర్వకంగా కలసి అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజక వర్గానికి సంబంధించిన పలు విషయాలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా శంకర్ ఢిల్లీ నుంచి స్థానిక విలేకరులకు ఆమెతో మాట్లాడిన పలు విషయాలను తెలియజేశారు. పరిశ్రమల కోసం కాంగ్రెస్ హయాంలో భూసేకరణ చేస్తే తెలుగుదేశం, వైకాపా ప్రభుత్వాలు ఒక్క పరిశ్రమ ఏర్పాటు చేయలేదని, యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వం పెట్టిన(62) సంవత్సరాల పదవి విరమణ కారణంగా చాలామంది ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇది 60 సంవత్సరాలకు తగ్గించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు అవుతుందని, దీనికోసం ప్రభుత్వంతో మాట్లాడాలని ఆమెకి తెలియజేశానని చెప్పారు. నియోజకవర్గంలో తాగునీరు, రహదారులు తదితర సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు.

## నక్కపల్లి తహశీల్దార్గా శ్రీకాంత్....



నక్కపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

నక్కపల్లి తహశీల్దార్గా శ్రీకాకుళం నుంచి ఎన్నికల్లో భాగంగా శ్రీకాకుళం నుంచి ఎం.శ్రీకాంత్ ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేసిన అంబేద్కర్ శ్రీకాకుళం జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ మేరకు శుక్రవారం ఎం.శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తామని శ్రీకాంత్ చెప్పారు. శ్రీకాంత్ను రెవెన్యూ సిబ్బందితోపాటు కార్యదర్శలు డిటి నీరజ అధికారులు, ప్రజాప్రతినిధులు కలిశారు.



జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుడిచర్ల పీహెచ్సీని క్షుణ్ణంగా పరిశీలించిన ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఎండిఓ శ్రీనివాసరావు తదితరులు ఉన్న దృశ్యం...( నక్కపల్లి ప్రభాతవార్త)

# పేదింట్లో ఉచిత ఆరోగ్య ప్రదాత జగనన్న అంటున్న ముత్తంశెట్టి



విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా ఎంపీపీ కంటుభోతు రాంబాబు ఆధ్వర్యంలో వైయస్సార్ ఆరోగ్య శ్రీ పంపిణీ కార్య క్రమం పద్మనాభంలో చేపట్టడం జరిగింది. ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం 5లక్షలు రూ. పరిధి ఉంటే దానిని 25లోలు రూ. పెంచిన ఎకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అంటున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రతీ గడప గడపకు వెళ్ళి ప్రజలకు ఉచిత వైద సేవలు అందించాలనే వైద్యసిబ్బందికి అవంతి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఆయనమాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష అనే వినూత్న కార్యక్రమంకి శ్రీకారం చుట్టిందని దీని ప్రాముఖ్యమైన లక్ష్యం ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందించాలన్నదే అని ఇందులో భాగంగా వైద్యులు స్వయంగా ప్రజలు చెంతకు వెళ్ళి వారికి వివిధ రకాల వైద్యపరీక్షలు చేసి ఉచిత మందులు అందజేస్తున్నారు అని ఆరోగ్యశ్రీ మొట్ట మొదటిగా గుర్తుకు వచ్చేది దివంగత ముఖ్యమంత్రి రాజన్న అని ఆరోగ్య శ్రీ మొట్టమొదటిగా గుర్తుకు వచ్చేది దివంగత ముఖ్యమంత్రి రాజన్న అని ఆయన మస్తిష్కంలో పుట్టిన ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వాడ వాడలా ప్రతీ వీధికి ప్రతీ గడపకు ప్రతీ కుటుంబంకి చేరువై ఈ ఆరోగ్య సురక్ష శిబిరాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అంతేకాక గ్రామ గ్రామాన నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తుంది. అని జగనన్న ప్రవేశపెట్టి ఆరోగ్య సురక్ష పై ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పిండంలో సంపూర్ణ బాధ్యత ప్రతీ ఒక్కరు తీసుకోవాలని జగనన్న పాలన ఆలోచనా విధానంకి విదేయులుగా నడవడమే మన అందరి ప్రామాణికం అని మదురవాడ జోన్‌లో అధిక సంఖ్యలో రోజు వారి కూలి చేసుకునే పేద మధ్యతరగతి ప్రజలు ఉన్నారని నేను ఎమ్మెల్యేగా ఇక్కడే 6ప్రాధమికవ ఆరోగ్య కేంద్రాలు ముఖ్యమంత్రి ఏమి చొరవతో నిర్మాణం చేపట్టి మెరుగైన వైద్యం అందించడం జరిగింది. అని మండలంలో వైద్యసేవలు అందించడంలో ఎలాంటి అలసత్వం చూపవద్దని గడపగడపకు ఉచిత వైద్యం అందించాన్నదే జగననన్న ఆకాంక్ష అని ఇదే భీమిలిలో రెండు మార్లు నన్ను మీ చల్లని దీవెనలుతో గెలిపించారు మూడో సారి కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపెంచాలని కోరారు. అనంతరం అవంతి చేతుల మీదుగా అర్హులుకు వైయస్సార్ ఆరోగ్య శ్రీ కార్డులు అందివ్వడం జరిగింది. పద్మనాభం మండలంలో 15వేలు మంది ఆరోగ్య శ్రీకార్డులుకు అర్హత ఉండగా 8,300మందికిరావడం జరిగింది. త్వరలో మిగతా వారికి అందివ్వడం జరుగుతుంది అన కంటుబోతు రాంబాబు చెప్పడం జరిగింది. ప్రభుత్వం అధికారులు వైద్య సిబ్బంది, పద్మనాభం మండలం వైసీపీశ్రేణులు ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్లు గృహసారధులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 4న గురజాడ కళాక్షేత్రంలో విప్రోత్సవ సభ



విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

సిరిపురంలో గల గురజాడ కళాక్షేత్రంలో ఆదివారం ఫిబ్రవరి 4న మధ్యాహ్నం 2గంటలకు విప్రోత్సవం 2024 పేరిట బ్రాహ్మణ ఐక్య సదస్సు జరుగుతుందని ఆహ్వాన సంఘం కన్వీనర్ పి వి నారాయణ నాయకులు వివి వామనరావు, కాపూరు చరణ్‌కుమార్ వెల్లడించారు. హోటల్ మేఘాలయలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆహ్వాన సంఘం నాయకులు అకెళ్ల వెంకటరమణమూర్తి కె నరసింహ మూర్తి, సందూరి సుబ్రహ్మణ్యం వేదుల హనుమంత్‌కృష్ణ, రామకృష్ణ భాగవతుల శంకర్ నీలు మాట్లాడుతూ సభకు ముందుగా ద్రోణంరాజు సర్కిల్ (సిరిపురం) శోభయాత్ర మొదలై పీవీ నరసింహారావు విగ్రహం మీదుగా వేదిక వరకు శోభాయాత్ర నిర్వహిస్తా మన్నారు. నగరంలో బ్రాహ్మణ నేతల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తామని విశాఖ జిల్లా నలుమూలల నుంచి ఈ సదస్సుకు వేల సంఖ్యలో బ్రాహ్మణులు పాల్గొంటారని నారాయణ తెలిపారు. గతంలో ఇటువంటి సదస్సు 1991 నిర్వహించారని గుర్తు చేశారు. అలాగే రాజకీయంగా బ్రాహ్మణ లకు రాజకీయ పార్టీలు టికెట్లు ఇవ్వాలని వరణ్‌కుమార్ డిమాండ్ చేశారు. విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో రెండు లక్షల వరకు బ్రహ్మణ ఓట్లు ఉన్నాయన్నారు. బ్రాహ్మణ నేతలకనే విశాఖ టికెట్లు ఇవ్వాలని వివి వామన రావు కోరారు. ఈసభ నుంచి ఇతర జిల్లాలలో వున్నా బ్రాహ్మణ సంఘాలు సమావేశం పెట్టి ఆ జిల్లాల్లో బ్రాహ్మణ లకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలా నారాయణ చెప్పారు. తెన్నేటి విశ్వనాథం ద్రోణంరాజు సత్యనారాయణ (ద్రోణంరాజు శ్రీనివాస్ రావు, ఎంవి భద్రం భాట్టం శ్రీరామ్మూర్తి డి వి సుబ్బారావు, ఎస్ గోపాల్ వంటి బ్రాహ్మణ నేతలు సమరిపాలన అందించారని వరణ్‌కుమార్ అన్నారు అనంతరం వామనరావు రమణ మూర్తి సదస్సు గోడపత్రికను ఆవిష్కరించారు. మీడియా సమావేశంలో పివి నారాయణరావు, వామనరావు, నరసింహమూర్తి, ఆకెళ్ళ రమణమూర్తి బి శంకర్ నీలు, వి హనుమంత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు మూలస్తంభాలు

**అభివృద్ధి సంక్షేమ పథకాల ద్వారా గ్రామానికి రూ.37.45కోట్ల లబ్ది : డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**



విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

పేద కుటుంబాలకు వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వారి జీవన విధానంలో మూలస్తంభాలుగా నిలిచాయని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఆయన కోటపాడులో పర్యటించారు. తొలుత భారతరత్న బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. రెండు రోజులు కలిపి సుమారు 1400 గృహాలను సందర్శించి సంక్షేమ పథకాలు కరపత్రాలను అందజేశారు. గ్రామానికి 37.45కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి సంక్షేమ పథకాలు రూపంలో మేలు చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, మండల దేవరాపల్లి జెడ్పీటీసీ కర్రి సత్యం,పార్టీఅధ్యక్షులు బూరె బాబూరావు గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




సమాచారం వార్త

## సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం సిటీలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న రిపోర్టర్లకు సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ, కలెక్టర్ ఆఫీస్

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 05-02-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

డోర్ నెం.50-1-16/10/బి, దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా, సీతంపేట, విశాఖపట్నం -530016


# ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి సెమీ ఫైనల్ మ్యాచ్‌లో పాల్గొన్న కె కె రాజు



విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా స్పోర్ట్స్ టోర్నమెంట్ జిల్లా స్థాయి సెమీ ఫైనల్ మ్యాచ్ శు క్రవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం, విశాఖ తూర్పు నియోజకవర్గం జట్లు మధ్య ఆంధ్ర యూనివర్సిటీ గోల్డెన్ జూబ్లీ గ్రౌండ్లో జరిగింది. ఈ టోర్నమెంట్లో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు ఆటను తిలకించి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అంతర్జాతీయంగా క్రీడల్లో పాల్గొనే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టారని అలాగే క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించే విధంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివగణేష్ గాలి ప్రసాద్ పాల్గొన్నారు.



# జాతీయ సమైఖ్యతా శిబిరానికి కృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్ధి



విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పధకం (ఎన్ఎస్ఎస్) వలంటీర్ వై దిలీప్ జాతీయ సమైఖ్యతా శిబిరానికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర ఐ విజయబాబు తెలిపారు. తన బాంబర్లో దిలీప్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 5నెంచి 11 వరకూ పంజాబ్ రాష్ట్రంలో గలరాజ్‌పురాలో ఉన్న చిత్కారా విశ్వవిద్యాలయంలో జరగబోయే ఏడు రోజుల శిబిరానికి ఎంపికైనాడని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుంచి మొత్తం పది మంది విద్యార్థులును ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. మన రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలన తెలిపేందుకు 10మంది వలంటీర్లును ఆంధ్రా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఎంపిక చేసిందని తెలిపారు. ఈ అభినందన సభలో ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర పోలా ఉమామహేశ్వరరావు డాక్టర్ జి వి ప్రతాప్ డాక్టర్ టి శామ్యూల్ డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొని అభినందించారు.

# పోక్సో బాధిత బాలికలకు ప్రత్యేక వైద్య పరీక్ష విభాగాలు ఏర్పాటుకు కృషి

**రాష్ట్ర బాలల హక్కు పరిరక్షణ కమిషన్**



జగదాంబ,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రభుతవ ప్రధాన ఆసుపత్రుల్లో పోక్సో భాధిత బాలలకు పత్యేక వైద్య పరీక్షల గది, అలాగే ప్రత్యేక పడకలు ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సులు చేయనున్నట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు,సభ్యులు గొండు సీతారాంలు కెజిహెచ్‌ను సందర్శించి బాలలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. బాలలపై లైంగిక వేధింపులకు గురైన భాధిత బాలికలకు (పోక్సో) ప్రత్యేక వైద్య పరీక్షలకు సరమైన గది, పడక గది త్వరితగతిన ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతపై అప్పట్లో కమిషన్ ఆదేశాలు జారీచేసారు. తక్షణమే పరిశీలనలోకి తీసుకున్న కెజిహెచ్ సూపరింటెండెంట్ డా.అశోక్‌కుమార్,వైద్య అధికారులు యద్ధ ప్రాతిపదికన ప్రత్యేక వైద్య పరీక్షలకు అవసరమైన ప్రత్యేక పడక గదిని ఏర్పాటు చేసారు.వీటిని ఎపిఎస్సీపిసిఆర్సి చైర్మన్ కేసలి అప్పారావు, డా.గొండుసీతారాంలు శుక్రవారం ప్రారంభించి మాట్లాడుతూ జిల్లాకలెక్టర్ మల్లిఖార్జున,ఆసుపత్రి సూపరింటెండెంట్, ఉన్నతాధికారులకు ఎపిఎస్సీ సిఆర్సి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో కెజిహెచ్ సూపరింటెండెంట్ డా.పి.అశోక్‌కుమార్, సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ లక్ష్మితులసి, ప్రసూతి వైద్యురాలు సంధ్య,జిల్లా బాలల సంరక్షణాధికారి బిహెచ్‌లక్ష్మి, ఐసిపిఎస్ ప్రతినిధి ఎ.ఆనంద్, ఆసుపత్ర వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పలు ప్రాంతాల్లో అన్నదానం నిర్వహించిన బుల్లితెర చిత్రదర్శకుడు విజయ్

జగదాంబ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



బుల్లితెర చిత్రదర్శకుడు డా.గణగళ్ళ విజయ్‌కుమార్ జన్మదినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం మధ్యాహ్నం నగరంలోని దొండపర్తి, రైల్వేస్టేషన్, ఆర్టీసికాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో ఉన్న అనాధలకు అన్నదాన కారయ్రక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడూ ప్రతిఏడాది పుట్టినరోజున ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రల్లోని వివిధ జిల్లాల్లో నిరుపేద కుటుంబాలతోను, అనాధ బాల, బాలికల వృద్ధాశ్రమంఆలలోని సభ్యుల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం ఆనవాయితీగా ఉందన్నారదీ ఏడాదిజన్మదినోత్సవం చిత్తూరు జిల్లాలో జరగాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల విశాఖలో నిర్వహించడం జరిగిందన్నారు.

# వృద్ధులకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ



జగదాంబ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సనపల రవీంద్రభరత్ ఆధ్వర్యంలో వన్‌టౌన్‌లో గల శ్రీస్వామి వివేకానంద సంస్థవద్దదక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ జన్మదినంను పురస్కరించుకుని 150 మంది వృద్ధులకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ చేసారు. ముందుగా వివేకనంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.నియోజకవర్గం అంతట సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషం కల్గించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సనపల రవీంద్రభరత్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్మన్ కొల్లిధనలక్ష్మి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ సబిరబేగం, సౌత్ మైనార్టీ అధ్యక్షుడు ముజీబ్‌ఖాన్, మహమ్మద్ యాసిన్‌బాబ్జి, బోనీదేఆ, సురేష్,సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగి తహాశీల్దారుకు సన్మానం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి ఎన్నికల నేపద్యంలో రాజమహేంద్రవరం జిల్లా కేంద్రానికి బదిలీపైవెళ్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం రాత్రి తహాశీల్దారు కార్యాలయం వద్ద డిప్యూటీ తహాశీల్దారు అల్లు సత్యనారాయణ అద్యక్షతన తహాశీల్దారుకుసన్మాన కార్యక్రమాన్ని రెవిన్యూ ఉద్యోగులు చేసారు. ఈసందర్భంగా డిప్యూటీ తహాశీల్దారు సత్యనారాయణ మాట్లాడుతూ రెవిన్యూ ఉద్యోగులు సమ్యలపట్ల వెంటనే తహాశీల్దారు వెంటనే స్పందించడం జరిగేదన్నారు. బిల్లులు పెండింగ్ లేకుండా క్లియర్ చేయడం జరిగిందన్నారు. సన్మానగ్రహీత తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి మాట్లాడుతూ తహాశీల్దారు ఉద్యోగం మహోన్నతమైనదే కాని, బాధ్యత కూడా చాలా ముఖ్యమైనదని అన్నారు. రెవిన్యూ సిబ్బందికి తమ విధులు పట్ల బాధ్యతగా ఉండాలన్నారు. తాలుకా, మండలాలు, నేడు జిల్లాలు విభజనలతో పరిపాలన సౌలభ్యం అని చెబుతున్నా అధికారులపై భారం, బాధ్యత కూడా అంతే ఉందన్నారు.విధుల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలన్నారు. అల్లూరి జిల్లాలో రాజవొమ్మంగి మండలానికి ఓ ప్రత్యేకత ఉందన్నారు. విధుల్లో కష్టమని అనుకోవద్ధని ఇష్టంగా చేసుకున్నప్పుడేమనం ఆనందంగా ముందుకు వెళ్తామన్నారు. అనంతరం తహాశీల్దారు దంపతులను డిప్యూటీ తహాశీల్దారు, విఆర్వోలు, సర్వేయర్లు,కార్యాలయ సిబ్బంది శాలువాలను కప్పి జ్ఞాపికలను అందించి సత్కరించారు. రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య కూడా తహాశీల్దారు దంపతులను సత్కరించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దారు అల్లు సత్యనారాయణ, రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య, సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారి, జూనియర్ అసిస్టెంట్ కె.సచిన్‌కుమార్ విఆర్వోలు సూర్యాకాంతం, నానాజీ, రామదాసు, భారతి, మహాలక్ష్మి, భూలక్ష్మి, సరస్వతి, నాగేశ్వరరావు, సత్తిబాబు, త్రినాద్, సర్వేయర్లు, సచివాలయాల ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, చెక్కా రమేష్, సింహాద్రి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస సుబ్రమణ్యం, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బారినపడిన వారు మానసిక స్థైర్యాన్ని కోల్పోతున్నారు

**క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమంలో అపోలో వైద్యులు**

ఆరిలోవ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



సమాజంలో విమర్శకు, వివక్షతకు భయపడి క్యాన్సర్ వ్యాధిని పడినవారు మానసిక స్థైర్యాన్ని కోల్పోతున్నారని అపోలో వైద్యనిపుణులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆరిలోవ అపోలో ఆసుపత్రిలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పురష్కరి ంచుకొని 'అన్ మాస్క్ క్యాన్సర్' పేరుతో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అపోలో వైద్యులు మాట్లాడుతూ సమాజంలో విమర్శకు, వివక్షతకు భయపడి ఈ వ్యాధిని పడినవారు కృంగిపోవడంతో పాటు, మానసిక స్థైర్యాన్ని కోల్పోతున్నారని, నేటి ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానంతో క్యాన్సర్ వ్యాధిని నిర్మూలించడం సులభతరమైందని వైద్యులు వివరించారు. సమాజంలో ఈ వ్యాధి ఎదుర్కొంటున్న వారిని అంటరాని వాళ్ళగా చూడరాదని సూచించారు. అందుకే ఈ క్యాన్సర్ దినోత్సవం రోజు 'అన్ మాస్క్ క్యాన్సర్' పేరుతో కార్యక్రమం నిర్వహించమన్నారు. క్యాన్సర్ బారిన పడినవారు వ్యాధిని పట్టకుండా రహాస్యంగా ఉంచవల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ వైద్య నిపుణులు డా॥ రాకేష్‌రెడ్డి, డా॥ సుమన్‌దాస్, డా॥ రమేష్ అలుమూరి, డా॥ ఆదిత్యానారాయణ, డా॥ జయశ్రీకూన, డా॥ ప్రదీప్, డా॥ వెంట్రపాటి, డా॥ చంద్రకళ్యాణ్, డా॥ బాలకృష్ణ, సీవోవోరామచంద్ర పాల్గొని క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు.

# అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న కారు ప్రమాదంలో డ్రైవరు మృతి



ఆరిలోవ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ఆరిలోవ ట్రాఫిక్ స్టేషన్ పరిధిలోగల విశాఖ వేలీ బీచ్ రోడ్డు సీతకొండ మలుపు వద్ద శుక్రవారం ఉదయం 5.10 నిమిషాలకు షిఫ్ట్ డిజైర్ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో పాటు ఎలక్ట్రికల్ స్థంబాన్ని బలంగా ఢీకొనంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఈప్రమాదంలో కుమ్మరి వీధి, దొండపర్తికి చెందిన కారు డ్రైవరు జీరు పూర్ణరెడ్డి(23) అక్కడిక్కడే మృతిచెందగా కారులో ఉన్న మరో ముగ్గురు జీరు బానుప్రకాష్‌రెడ్డి, బోర వంశీరెడ్డి, నీలాపు సాయి గాయాలపాలయ్యరు. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదంలో మృతిచెందిన పూర్ణరెడ్డి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. ఈ కేసు ట్రాఫిక్ సీఐ కె.ఎన్.ఎస్.వి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్.ఐ శ్రీకాంత్ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# సీఐను మర్యాద పూర్వకంగా కలిసిన మండల యువజన అధ్యక్షులు

ఆరిలోవ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆరిలోవ సీఐ గంగుల గోవిందరావును శుక్రవారం వైఎస్సా ఆర్‌సీపీ మండల యువజన అధ్యక్షులు బోని శ్రీనుతో పాటు స్థానికులు నాయకులు మర్యాధపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధురం స్వీట్స్ రాజు, పి. కార్తీక్, ఎస్.కె. సన్నసహేబ్ పాల్గొన్నారు.

# పర్యాటకులను ఆకర్షించేందుకు టూరిజం ఫెయిర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త




విశాఖ నగరంలోని ప్రజలు పర్యాటకులను ఆకర్షిస్తూ దేశ వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లోని పర్యాటక ప్రాంతాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు విశాఖలోని హోటల్ గేట్వేలో ఈనెల 2నుంచి 4వ తేదీ వరకూ నిర్వహిస్తున్న విశాఖ ఎయిర్ ట్రావెల్స్ అసోసియేషన్ ప్రతినిధులు కె విజయ్‌రహెమన్ ఓ నరేష్‌కుమారు తెలిపారు. శుక్రవారం నగరంలోని హోటల్ గేట్వేలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు తొలుత భారత దేశంలోని పర్యాటక రంగాన్ని అభివృద్ధి అక్కడ వసతులను చూసిన తర్వాతనే విదేశాలకు వెళ్లాలనే విషయాన్ని గుర్తు చేశారు. ఈక్రమంలోనే దేశంలోని ఏపీ తెలంగాణ, ఒడిసా, చత్తీస్‌గడ్, గుజరాత్, జైపూర్, ముంబై రాయ్పూర్,భువనేశ్వర్ సిలిగురి, దుర్గాపూర్లో పర్యాటక ప్రాంతాల వివరాలు టూర్స్ అండ్ ట్రావెల్స్ ఇతర హోటళ్లు, వసతి కేంద్రాల వివరాలను తెలియజేసేందుకు ఈ టూరిజం ఫెయిర్ నాల్గోవ తేదీ వరకూ ఉదయం 11గంటల నుంచి రాత్రి 9గంటల వరకూ అందుబాటులో ఉంటుందన్నారు. త్వరలోనే క్రూయిజ్ అందుబాటులోకి రానుందని ఏప్రిల్ నెల నుంచి థాయిలాండ్ మలేషియాలకు సైతం ప్రత్యేక విమానాలు అందుబాటులోకి వస్తున్నాయని ఆయా ప్రాంతాల్లో పర్యటించాలనే పర్యాటకులంతా నేటి నుంచే ఆన్లైన్లో బుకింగ్ చేసుకోవాలని కోరారు.టూర్స అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ప్రతినిధులు, పొడి శ్రీనివాస్, ధీరజ్, ప్రశాంత్ పవన్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

## బ్యాంక్ ఆఫ్ బరోడా

అనకాపల్లి బ్రాంచ్, డి.నెం.14-9-1, సాగి సుబ్బరాజు వీధి, అనకాపల్లి-531001.

**ఋణగ్రహీత కొరకు నోటీసు**

(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

ఋణగ్రహీత : శ్రీ నల్లాల సత్తిబాబు, తండ్రి. లేటు అప్పారావు, ఫ్లాట్ నెం.బి3, సాయి [illegible]

[illegible]

తేది : 02.02.2024
ప్రదేశం : అనకాపల్లి

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

# మహిళా అభ్యున్నతే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం





8లో

పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్




విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

26

వార్త

శనివారం, 3 ఫిబ్రవరి, 2024




## ఖుర్దా రోడ్డు-విజయనగరం మధ్య మూడో రైల్వే లైన్

**హస్తకళల అభివృద్ధికోసం ఏపీకీ 3911 కోట్లు -రాజ్యసభలో వి.విజయసాయిరెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి జవాబు**

విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి

ఒడిషాలో ఖుర్ధారోడ్డు నుంచి విజయనగరం మధ్య మూడవ రైల్వే లైన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఆశ్విని వైష్ణవ్ వెల్లడించారు. రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానమిచ్చారు. ఖుర్ధా రోడ్డు నుంచి విజయనగరం వరకు 363 కిలోమీటర్ల దూరం మూడవ రైల్వే లైన్ ను 4962 కోట్ల రూపాయల వ్యవయంతో నిర్మించే ప్రతిపాదనలకు గత ఏడాది ఆగస్టులోనే ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారన్నారు. రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయడం అనేది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుందని కేంద్ర మంత్రి చెప్పారని ఆయన తెలిపారు. ప్రాజెక్టుల నిరా ్మణానికి అవసరమయ్యే భూసేకరణను ఆయా రాష్ట్రాల త్వరిగతతిన పూర్తి చేయాలన్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఏడాది కాలంలో ఎన్ని నెలలుపాటు ప్రాజెక్టు పనులు నిర్విరామంగా కొనసాగుతాయో వంటి పలు అంశాల ఆధారంగా మాత్రమే ప్రాజెక్టు నిర్మాణం ఎప్పటిలోగా పూర్తవుతుందో ఒక అంచనాకు రాగలమని రైల్వే మంత్రి జవాబు ఇచ్చారన్నారు. జాతీయ మిగతా 8లో

## భారత్ - ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్టు మ్యాచ్

**విశాఖ టెస్టులో మొదటి రోజు ఆట ముగిసింది -జైస్వాల్ 179 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు -భారత్ 6 వికెట్లు కోల్పోయి 336 పరుగులు**





8లో

## సేవ అవార్డులలో 52వ వార్డుకు ప్రథమ బహుమతి

**జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్**



8లో

## అనంతుని దేవస్థానంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**-అనంతుడు సేవలో అవంతుడు**



8లో

## గిరిజన యాత్ర ముగింపు సభకు కేంద్ర మంత్రి అర్జున్ ముండా



విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం సహాకారంతో ఆంధ్రప్రదేశ్ వనావాసీ కళ్యాణ ఆశ్రమం నిర్వహిస్తున్న తూర్పు కనుమల గిరిజన సంస్కృతిక యాత్ర ఫిభ్రవరి 4వ తేదీన విశాఖపట్నంలో ముగియనుంది. సాయంత్రం మూడు గంటలకు బీచ్‌రోర్డు లోని ఏ యూ కన్వెన్షన్ సెంటర్లో జరిగే ముగింపు సభకు కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా ముఖ్య అతిధిగా మాజరవుతున్నారని వనవాసి ప్రాంత ప్రముఖ ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా జైపూర్ రాజమాత మాయాంక్ కుమారి దేవ్, ముఖ్య వక్తలుగా అఖిల భారత వనవాసి కళ్యాణ ఆశ్రమం కార్యదర్వి పి సోమయాజులు, విజయనగరం కేంద్రీయ గిరిజన మిగతా 8లో

## రైల్వే జోన్ కోసం 52.22 ఎకరాలు సిద్ధం : జిల్లా కలెక్టర్ డా.మల్లిఖార్జున



విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి

విశాఖలో రైల్వేజోన్ ఏర్పాటుకు భూమిని సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున తెలిపారు. రైల్వే జోన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం భూమిని కేటాయిస్తే పనులు ప్రారంభిస్తామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఆశ్వినివైష్ణవ్ ఒకటవ తేదిన ప్రకటించారు. ఈ విషయమై ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జున శుక్రవారం స్పందించారు. రైల్వేజోన్‌కు అవసరమైన ముడసర్లోవ సర్వే నెంబరు 26లో 52.22 ఎకరాలు భూమిని సిద్ధం చేశామని ఆయన తెలిపారు. ఈ విషయమై రైల్వే శాఖకు లేఖ కూడా రాశామని ఆయన చెప్పారు. డిసెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.జవహర్ రెడ్డి మిగతా 8లో

## విద్యార్థులు ఒత్తిడి లేకుండా పదవ తరగతి పరీక్షలకు సిద్ధం కావాలి

**రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సూచన**







8లో

## రగ్బీ పోటీల నిర్వహణకు సహకారం అందిస్తా

**ఘనంగా రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభం : ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్**





8లో

**ఐదుగురు ఒకటో తరగతి పిల్లలకు అస్వస్థత** 9లో

**ఏపీ పిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో**

## పదహారవ రోజుకు చేరుకున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ఏపీ పిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ విశాఖ జిల్లా విశాఖ రీజనల్ కమిటీ ఆధ్వర్యంలో రీజనల్ మేనేజర్ ఆఫీస్ (గాంధీ విగ్రహం) వద్ద జరుగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు పదహారవ రోజుకు చేరుకున్నాయి. నిరాహార దీక్ష శిబిరాన్ని జోనల్ మిగతా 8లో

**విశాఖ పార్లమెంట్ మైనారిటీ మోర్చా**

## ప్రధాన కార్యదర్శిగా షేక్‌నూర్ భాషా షరీఫ్



8లో

## పట్టపగలే తాగి తూగుతున్న మందుబాబులు...



5లో


పట్టించుకోని అధికారులు.... చోద్యం చూస్తున్న పోలీసులు... ఇబ్బందులు పడుతున్న స్థానికులు, విద్యార్థులు

## రీజినల్ కో-ఆర్డినేటర్‌గా సుబ్బారెడ్డి..

**డిప్యూటీ రీజినల్ కో-ఆర్డినేటర్‌గా మజ్జి శ్రీను**

విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

వైఎస్సార్సీపి పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశా మేరకు అనకాపల్లి, విశాఖపట్నం, అరుకు, జయనగరం, శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గాలకు వైవి.సుబ్బారెడ్డ నిరీజినల్ కోఆర్డినేటర్‌గా నియమించారు. అరకు పార్లమెంటు నియోజక వర్గంలోని సాలూరు, పార్వతీపురం, పాలకొండ అసెంబ్లీ నియోజక వర్గలకు, దీంతోపాటు విజయనగరంచీ కాకులం పార్లమెంటు నియోజకవర్గాలక మజ్జి శ్రీనివాసరావుని డిప్యూటీ రీజినల్‌కో ఆర్డినేటర్‌గా నియమించారు. పార్టీ అధగీక్షుడు నిరేధ శానుసారం రీజినల్ కో-ఆర్డినేటర్ ఆధ్వర్యంలో డిప్యూటీ రీజినల్‌కో ఆర్డినేటర్‌గా పనిచేస్తారు.



## విహార యాత్రికుల ప్రాణాలు కాపాడిన లైఫ్ గార్డ్స్

**జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంతవర్మ**



విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

విశాఖ బీచ్ అందాలను తిలకించేందుకు ఎంతో మంది సందర్శకులు పర్యాటకులు నిత్యం వస్తూ బీచ్‌లోనికి అటవిడుపుగా వెళ్లి ప్రమాదవశాత్తు ప్రాణాపాయస్థితికి చేరుకుంటు న్నారని వారిని రక్షించుటకు జీవీఎంసీ ఏర్పాటు చేసిన లైఫ్ గార్డులు రక్షణగా నిలిచి రక్షిస్తున్నారని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ శుక్రవారం తెలిపారు. గురువారం బీహార్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు పర్యాట కులు ఋషికొండ బీచ్‌లోనికి దిగి ప్రమాదవ శాత్తు మునిగిపోతున్న వారిని జివిఎంసీ ఏర్పాటు చేసిన లైఫ్ గార్డ్స్ కె రాజు, టి.సతీష్‌లు తమ ప్రాణాలకు తెగిచి రక్షించారని కమిషనర్ తెలిపారు ఈ సందర్భంగా వారిని జీవీఎంసీ కమిషనర్ అభినందించారు. పలు చోట్ల బీచ్‌లో మిగతా 9లో

**నేడు ఐఎన్ఎస్ సంధ్యాయక్‌ను కమీషనింగ్ చేయనున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్..** 9లో

## గిరిజన యాత్ర ముగింపు సభకు కేంద్ర మంత్రి అర్జున్ ముండా

7వ పేజీ తరువాయి..

విశ్వవిద్యాలయం ఉపకళపతి ఆచార్య కట్టిమణి హాజరుకానున్నారని తెలిపారు. యాత్ర సందర్భంగా ప్రచురించిన పుస్తకాన్ని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ప్రసాద్‌రెడ్డి ఆవిష్కరిస్తారని కళ్యాణ ఆశ్రమం జాతీయ ఉపాధ్యక్షుడు హెచ్ కే నాకు, హితరక్ష ప్రముఖ గిరీష్ కుబేర్ వక్తలుగా పాల్గొంటారని తెలిపారు.కళ్యాణ ఆశ్రమం రాష్ట్ర అధ్యక్షులు చెడ్డ గోపీనాథ్ అధ్యక్షత వహించనున్నారు. గిరిజన సంస్కృతి కలలను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని గిరిజన భాషా సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ధ్యేయంగా చేపట్టిన యాత్ర విజయవంతంమైందని ఆయన తెలిపారు.

## రైల్వే జోన్ కోసం 52.22 ఎకరాలు సిద్ధం-జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జున

7వ పేజీ తరువాయి..

సమావేశం ఏర్పాటు చేశారని, ఈ సమావేశంలో రైల్వే జోన్‌కు అవసరమైన భూమిని కేటాయింపు జరిగిందన్నారు. భూమి కేటాయింపుపై ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. క్లియర్ టైటిల్ ఉన్న భూమిని కేటాయించామన్నారు. దక్షిణ కోస్తా రైల్వేజోన్ కు విశాఖలో ఏర్పాటుకు డీపీఆర్, నిధులు కూడా సిద్ధంగా ఉన్నాయని కేంద్ర మంత్రి ఆశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. అయితే ఈ రాష్ట్ర ప్రభుత్వం భూమిని కేటాయిస్తే పనులు ప్రారంభిస్తామన్నారు. అయితే రైల్వే శాఖకు నెలరోజులు కిందటే లేఖ పంపించామని కలెక్టర్ తెలిపారు. రైల్వేశాఖ ఉన్నతాధికార్లుతో సంప్రదింపులు చేశామన్నారు.

## మహిళా అభ్యున్నతే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం



విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

గోపాలపట్నం హై స్కూల్ గ్రౌండ్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పశ్చిమ నియోజక వర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో జగనన్న ప్రభుత్వం డ్వాక్రా సంఘాల అక్కచెల్లెమ్మలకు అందిస్తున్న వైయస్సార్ ఆసరా నాలుగవ విడత కార్యక్రమంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి , విశాఖ పార్లమెంట్ పరిశీలకులు మల్ల విజయప్రసాద్, పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్ ఎ రహమాన్ జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యులు బెహర భాష్కర్‌రావు పాల్గొన్నారు. ఈమేరకు గోపాలపట్నం ప్రాంతం 7వవార్డులు కు సంబంధించి జగన్న ప్రభుత్వ డ్వాక్రా సంఘాల అక్క చెల్లెమ్మలకు అందిస్తున్న వైయస్సార్ ఆసరా కింద 25వేల మంది లబ్ధిదారులకు రూ. 23కోట్ల 20లక్షలు రూపాయాలు అందజేశారు.ఈసందర్భంగా ముందుగా ఆయన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడుతూ మహిళ అభ్యున్నతే ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం అని అన్నారు. ముఖ్యమంత్రి మహిళల అభివృద్ధి కి ఎన్నో సంక్షేమ కార్యక్రమలు చేపడుతున్నారని కొనియాడారు మహిళా సంక్షేమమే ధ్యేయంగా దేశంలో పనిచేసు_న్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని ప్రజలకు తెలియజేశారు. సంక్షేమం...అభివృద్ధి విద్యా ఆరోగ్యం పేద ప్రజలకు అందాలనే లక్ష్యంతో పనిచేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. అనంతరం విశాఖ పశ్చిమ పరిశీలకులు ఎస్ ఎ రహమాన్ విశాఖ పార్లమెంట్ పరిశీలకులు మల్ల విజయప్రసాద్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, పశ్చిమ నియోజకవర్గం లో ఎమ్మెల్యే గా ఆడారి ఆనంద్‌కుమార్ ని గెలిపించుకోవాలని మహిళలకు సూచించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి ఈకార్యక్రమానికి వచ్చిన మహిళలు ప్రజలు సౌకర్యార్థం ఆడారి ఆనంద్‌కుమార్ తన సొంత నిధులతో మధ్యాహ్నం భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జీవీఎంసీ అధికారులు పోలీస్ సిబ్బంది ఏడువార్డులకు సంబంధించిన వార్డు కార్పొరేటర్లు మండల కమిటి ప్రెసిడెంట్‌ల వార్డు అధ్యక్షులు క్లస్టర్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, సీనియర్ నాయకులు, యువత సోషల్ మీడియా సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడి లేకుండా పదవ తరగతి పరీక్షలకు సిద్ధం కావాలి

విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

పిల్లలపై పరీక్షలలో తల్లి దండ్రులు ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల యాజమాన్యాలు ఒత్తిడి తీసుకొని రాకుండా చూడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు సభ్యులు గొండు సీతారాం రాష్ట్ర విద్యాశాఖ, శ్రీచైతన్య స్కూల్ మహిళా శిశుసంక్షేమ శాఖ, మిషన్ వాత్సల్యయ విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం రామ్‌నగర్ శ్రీ చైతన్య స్కూల్ ప్రాంగణంలో ఈ ఏడాది పదోతరగతి పరీక్షలు సిద్ధమవుతున్న విద్యార్థులతో ఆందోళన వద్దు ప్రశాంతతో పరీక్షలు ముద్దు పేరిట నిర్వహించిన సదస్సులో వక్తలు అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమానికి ముఖ్య అధిథులుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు సభ్యులు గొండు సీతారాం శ్రీచైతన్య స్కూల్ ఎజిఎం సురేష్ అతిధుల చేతుల మీదుగా ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు, గొండు సీతారాంలు మాట్లాడుతూ పరీక్షలువ్రాసే విద్యార్థుల్లో మార్కులు, ర్యాంకులు లక్ష్యం కాకుండా ఉండేలా ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సోషల్ మీడియాకు సెల్ ఫోన్లుకు దూరంగా ఉండాలి అని విద్యార్థులు ఆందోళనకు అభద్రతా భావం లేకుండా ముందస్తుగా రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు కళాశాలల్లో సంబంధిత నిపుణులతో అవగాహన కార్యక్రమాలు సదుస్సులు నిర్వహిస్తూ వస్తున్నామని అన్నారు పరీక్షల ఒత్తిడితో ఏ విద్యార్థి ప్రానాలు కోల్పోకొండా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర బాల హక్కుల పరిరక్షణ కమిషన్ అడుగులు వేస్తోందన్నారు. గీతం ఆసుపత్రి సెక్రియాట్రీ విభాగం అసిస్టెంట్ ప్రొ.డాక్టర సనపల విద్య, సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎ రమ్యలు మాట్లాడుతూ విద్యార్థుల ఒత్తిడిని దూరం చేసేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వారితో అధిక సమయం వెచ్చించి ఒత్తిడి పెరగకుండా భరోసా, భద్రతపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. సహచరవిద్యార్థులు పిల్లల ఎదుట హుంగు ఆర్భాటాలు పెద్ద పెద్ద లక్ష్యాలు నిర్ధేశించకుండా జాగ్రత్త పడాలని అన్నారు. విద్యార్థుల్లో నిరాశ, నిస్పృహలు నెలకొనకుండా పరీక్షలకు ముందు చిన్న చిన్న లక్ష్యాలు నిర్ధేశించుకుని క్రమేపీ మెరుగుతూ తద్వారా పరీక్షల సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థుల్లో శత శాతం మానసిక ఆనందంతో అందరితోనూ ఎత్తుకు ఎదిగేలా చూడాలి తప్ప ఏ కోణాన లక్ష్యాలు నిర్దేశించవద్దని సమాజాన్ని కోరారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం ఎంవి సురేష్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు సూచనలతో తమ సంస్థలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని దిగమించి ధైర్యం కల్పించి ప్రశాంత వదనంతో తర్ఫీదునిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ ఎం ఆర్ ఎల్ రాధ, మండల విద్యాశాఖాధికారులు పైడపు నాయుడు, పుష్పరాగం, జిల్లా బాలల సంరక్షణాధికారి బిహెచ్ లక్ష్మి పిఓ ఎ ఎ సి మహిత తదితరులు పాల్గొన్నారు.

## అనంతుని దేవస్థానంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముత్తంశెట్టి

విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

పద్మనాభం మండలంలో అత్యంత పుణ్యక్షేత్రమైన అనంత పద్మనాభం దేవస్థానంలో ఘాట్ నిర్మాణం కై 5కోట్లు రూపాయలు నాబార్డు నిధులు మంజూరు చేయించి, గతంలో పిడుగుపాటుకు దెబ్బతిన్న అనంత పద్మనాభుని ఆలయ పునర్నిర్మాణానికి దేవాలయ శాఖ సర్వశ్రేయ నిధి నుంచి 60లక్షలు రూ. మంజూరు చేయించడంతో పాటు రెండు పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి కావడంతో నిర్మాణ పనులు చేపట్టడానికి మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు శుక్రవారం శంకుస్థాపన చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు కాలినడకన అనంత పద్మనాభ స్వామి వారి కొండ పైకి వెళ్లి వేద పండితులు మంత్రోచ్ఛారణ మధ్య పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంత పద్మనాభ స్వామి ఆలయానికి దర్శనానికి భక్తులు వెళ్ళాల్సిన పరిస్థితి వస్తే సరైన మార్గం లేని దుస్థితి భక్తులు అభ్యర్థన నిమిత్తం ఘాట్ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరడంతో ఘాట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. తద్వారా ఆలయం కూడా దైవాత్మకంగా నిర్మాణకృతం అవుతుంది అని, పథ ప్రణాళిక ఉత్సవాలకు అన్ని విధాలుగా అన్ని విధాలుగా బాగుంటుంది అని ఐకమత్యమై ఈ సైన్ను దైవనామస్మరణ ఎంత ప్రాముఖ్యత ఇస్తారో అలాగే ఒక ప్రజాప్రతినిధిగా ప్రజలు సమస్యలు పరిష్కారం చేయడంలో నేనేపేమి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు నడపడం లోనేనేమి ముందుంటానని మనమంతా ఆ దైవ సంకల్పం నేను భీమిలిలో ఉన్నంతకాలం అంచెలంచెలుగా అభివృద్ధికి కట్టుబడి ఉంటానని అన్నారు. ఇండోమెంట్ అధికారులు, ఆలయ పూజారులు, పద్మనాభం మండలం వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## రగ్బీ పోటీల నిర్వహణకు సహకారం అందిస్తా

భీమిలి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

భీమిలిపట్నంలోని ది సన్ స్కూల్ సౌజన్యంతో విశాఖ జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం భీమిలిఫుట్‌బాల్ క్రీడామైదానంలో తొమ్మిదవ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్‌రగ్బీ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పోటీలకుముఖ్యఅతిథిగా భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్ హాజరై బెలూన్లు పైకి ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రగ్బీ పోటీల నిర్వహణకు ఎల్లవేళలా తన సహకారం అందిస్తానని అన్నారు. తమ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తున్నదన్నారు. తమ నియోజకవర్గంలో ఈ పోటీల నిర్వహణ అభినందనీయమని నిర్వాహకులను ఆయన అభినందించారు. అంతకుముందు వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. సన్‌స్కూల్‌అధినేత శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయస్థాయికి పోటీలకువెళ్లే రగ్బీ క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు అందచేస్తానన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులకు ఆయన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రరగ్బీ సంఘం ప్రధానకార్యదర్శి బి.రామాంజనేయులు, విశాఖ జిల్లా రగ్బీ సంఘం అధ్యక్షులు లలిత్‌కుమార్, కార్యదర్శి కిషోర్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట్, నాలుగోవార్డు కార్పొరేటర్ కొండబాబు, 3వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జ్ షణ్ముఖరావు, సంయుక్త కార్యదర్శి నల్లశ్రీనివాసరావు, బి.కరుణకుమార్, కోశాధికారి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 'మనిషి'ని ఎక్కడున్నా..'మనస్సు' ఇక్కడే..!

### కొయ్యూరులోనే కన్నతల్లి జ్ఞాపకాలు-బదిలీవీడ్కోలు'లో తహశీల్దార్ ఉద్వేగం

కొయ్యూరు, ఫిబ్రవరి2, ప్రభాతవార్త



ఉద్యోగరీత్యా బదిలీపై వెళ్తున్నతాను 'మనిషి'గా ఎక్కడున్నాసరే, మనస్సు మాత్రం కొయ్యూరులోనే ఉంటుందని, తన కన్నతల్లి జ్ఞాపకాలు కొయ్యూరుతోనే ముడిపడిఉన్నాయని బదిలీకాబడిన తహశీల్దార్ సిహెచ్.తిరుమలరావు ఉద్వేగభరితంగా అన్నారు. తాజాగా జరిగిన తహశీల్దార్ల బదిలీల్లో భాగంగా ఇంతవరకు ఇక్కడ పనిచేస్తున్న సిహెచ్.తిరుమలరావును విజయనగరం జిల్లాకు బదిలీచేస్తూ, కొత్తగా రాజేశ్వర్రావును కొయ్యూరు తహశీల్దార్‌గా నియమిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేసిన విషయం తెలిసిందే. దీనితో శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలోబదిలీ తహశీల్దార్ తిరుమలరావును పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, విఆర్వోలు, విఆర్ఎలు, కార్యాలయసిబ్బంది దుశ్శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఏర్పాటుచేసిన వీడ్కోలుసభలో సన్మానగ్రహీత సిహెచ్.తిరుమలరావు మాట్లాడుతూ-తాను ప్రభుత్వాదేశాలమేరకు విధులు నిర్వర్తించి, వీలైనంతలో అందరికీ న్యాయం జరిగేలా తనవంతు కృషిచేసానన్నారు. కార్యాలయ సిబ్బంది విఆర్వోలు తనకు ఎంతో సహకారం అందించారన్నారు. తన కన్నతల్లి కొయ్యూరులోనే కన్నుమూయడంతో ఇక్కడే అంత్యక్రియలు చేయడం జరిగిందని, ఇక కొయ్యూరుతో శాశ్వతబంధం ఏర్పడిపోయిందన్నారు. తనకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తన తల్లిని గుర్తుచేసుకుని తహశీల్దార్ తిరుమలరావు కన్నీటిపర్యంతమయ్యారు. అంతకుముందు పలువురు వక్తలు మాట్లాడుతూ-తహశీల్దార్ మండలానికి చేసిన సేవలను, పనితీరును కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిడిఒ లాలంసీతయ్య, ఎటిడబ్ల్యుఒ క్రాంతికుమార్, ఇఒపిఆర్డీ, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్ఎంపిపి అంబటినూకాలమ్మ, రాజేంద్రపాలెంసర్పంచ్ పీటాసింహాచలం, హెచ్‌డిటి సీతారాం, ఆర్ఎస్‌డిటి దుమంతిసత్యనారాయణ, విఆర్వోలు పండయ్య, సత్యనారాయణ, విఆర్ఎలు, సిబ్బంది, చిట్టింపాడుసర్పంచ్ నేమానినూకాలమ్మ పాల్గొన్నారు.

## పార్టీనేతలకోసం పింఛన్ల పంపిణీ ఆపుతారా?



### జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదుచేస్తా-ఎంపిటిసి ఇరువాడసత్యవేణి

కొయ్యూరు, ఫిబ్రవరి2, ప్రభాతవార్త

ఎంపి,ఎమ్మెల్యే తదితర ప్రజాప్రతినిధుల చేతులమీదుగా ఫింఛన్లు పంపిణీచేయడం కోసం తాత్కాలికంగా పంపిణీ ఆపడం సమంజసమని, కాని అధికారపార్టీనేతల కోసం పింఛన్లపంపిణీను ఆపడం ఎంతవరకు సమంజస మని రావణాపల్లి ఎంపిటిసి ఇరువాడసత్యవేణి ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ-తమ సెగ్మెంటు పరిధిలోని అంతాడలో పాడేరు వైసిపిసమన్వయకర్త విశ్వేశ్వరరాజు పర్యటన ఉందన్న కారణంగా వృద్ధులకు, మహిళలకు, వితంతువులకు ఈనెల 1,2 తేదీల్లో ఇవ్వాల్సిన పింఛన్లను వాలంటీర్లు నిలుపుదలచేసా రన్నారు. దీనిపై కొయ్యూరు ఎంపిడిఒ లాలంసీతయ్యకు ఫోన్‌లో ఫిర్యాదుచేసినా స్పందించలేదని ఎంపిటిసి సత్యవేణి ఆరోపించారు. పింఛన్లు నిలుపుదల చేయడంతో వీటిపై ఆధారపడ్డ పింఛనుదారులు ఇబ్బందులు పడుతు న్నారని ఆమె ఆవేదన వ్యక్తంచేసారు. ఈ విషయమై జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్టు ఆమె హెచ్చరించారు.

## భారత్ - ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్టు మ్యాచ్

విశాఖసిటీ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ఇంగ్లాండ్ తొలి టెస్టులో అనూహ్యమైన ఓటమిని చవిచూసిన టీమ్‌ఇండియా తమ సత్తా చాటుకోవాలని గట్టిపట్టుదలతో ముందుకు సాగింది. విశాఖ వేదికగా రెండో టెస్టులో గెలిచి తీరాలని టాస్‌గెలిచిన టీమ్ ఇండియా బ్యాటింగ్ ఎంచుకున్నారు. ఇంగ్లాండ్ బౌలింగ్ చేసినప్పుడు నిధానంగా ఆడాలనుకున్నా గ్రౌండ్‌లో పిచ్ కొంచెం తేమగా ఉండటంతో బంతి స్పిన్‌తోపాటు బౌన్స్ అవుతూ దూసుకువచ్చింది. ఈ వేగంలో ప్రక్కకు వచ్చిన బంతులుతో పరుగులు రాబట్టాలని అనుకున్నారు. చివరకు 336 పరుగులు తీయగా 6 వికెట్లు కోల్పోయారు. ఓపెనర్ జైస్వాల్ అద్భుతమైన ఆటతో 179 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు.

భారత జట్టు... యశస్వి, జైస్వాల్, రోహిత్‌శర్మ (కెప్టెన్) శుభ్‌మన్‌గిల్, రజత్ పటీదార్, శ్రేయస్ అయ్యర్, శ్రీకర్‌భరత్ (వికెట్ కీపర్), అశ్విన్, అక్షర్‌పటేల్, బుమ్రా, ముకేశ్‌కుమార్, కుల్‌దీప్ యాదవ్

ఇంగ్లాండ్ జట్టు.... జక్‌క్రాలే, బెన్‌డకెట్, పోప్, జోరూట్, బెయిర్‌స్టోక్స్ (కెప్టెన్), బెన్‌ఫోక్స్(వికెట్ కీపర్), రెహాన్, హార్ట్‌లీ, షోయబ్ బషీర్, జేమ్స్ అండర్సన్

బౌలింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ స్పిన్నర్, ఫాస్ట్ బౌలర్లను రంగంలోకి దింపింది. వరసగా చెరో ఓవర్ వేస్తూ అండర్సన్ జోరూట్ వికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. బ్యాటింగ్ రోహిత్‌శర్మ , జైస్వాల్ బరిలోకి దిగారు తొలి 5 ఓవర్లలో 9 పరుగులు చేసారు. రంగంలోకి స్పిన్నర్లు ను రంగంలోకి దించారు. 18వ ఓవర్లో బషీర్ వేసిన బంతికి స్లిప్‌లో ఒలీపోప్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యారు. అప్పకి స్కోర్ 18 ఓవర్లుకి 41 పరుగులు చేసింది. దూకుడుతో ఆడిన గిల్ (34) పరుగులు చేసి ఔట్‌య్యాడు. 29 ఓవర్లకు 89 పరుగులు చేశారు. 30 ఓవర్లకు జైస్వాల్ 51 పరుగులు చేసి అర్ధసెంచిరీ చేయగా 151 బంతుల్లో 103 పరుగులు చేసి సెంచరీ చేశారు. అప్పటికి శ్రేయస్ అయ్యర్ వికెట్ ఇవ్వకుండా నిలకడగా ఆడారు. 51 వ ఓవర్ వచ్చేసరికి శ్రేయస్ అయ్యర్ 27 పరుగుల వద్ద హార్ట్‌లీ బౌలింగ్‌లో వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుతిరిగారు. దీంతో క్రీజులోకి రజత్ పటీదార్ గ్రౌండ్‌లోకి వచ్చారు.మూడవ వికేట్‌ను కోల్పోవడంతో భారత్ నిలకడగా ఆడేందుకు రంగం సిద్ధం చేసుకుంది. రెండువ సెషన్ కి నాలుగో వికెట్‌కు 46 పరుగులు చేసిన వారు మూడువ సెషన్‌కు భారత్ స్కోరు 225పరుగులు చేశారు. 77 ఓవర్లు కు యశస్వి జైస్వాల్ 150 పరుగులు చేసారు అప్పకికి భారత్ స్కోర్ 274 పరుగుతు సాధించింది. 85 ఓవర్లుకు భారత స్కోరు 300 పరుగులు చేయగా 4 వికెట్లు కోల్పోయారు. 86 వ ఓవర్లులో భారత్ మరోవికెట్ కోల్పోయింది అక్షర్‌పటేల్ 27 పరుగుల వద్ద ఔటయ్యారు దీంతో భరత్ (వికెట్ కీపర్ ) క్రీజులోకి వచ్చారు 17 పరుగులు చేసి పెవిలియన్ చేరారు. 93 వ ఓవర్‌లో 6 వికెట్లు కోల్పోయి 336 పరుగులు చేసారు. ఓపెనర్‌గా జైస్వాల్ అద్భుతమైన ఆటతో ఆటతో 179 పరుగుతు చేసి నాటౌట్‌గా నిలిచారు. చివరికి కీజ్‌లో జైస్వాల్, అశ్విన్ ఉన్నారు.

## ఖుర్దా రోడ్డు-విజయనగరం మధ్య మూడో రైల్వే లైన్

7వ పేజీ తరువాయి..

హస్తకళల అభివృద్ధికి కింద, అయిదేళ్లలో రాష్ట్రానికి 3911.25 కోట్ల మూంజురు చేశామని కేంద్ర టెక్స్ టైల్ స శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్ చెపా ్పరన్నారు. తాను అడిగిన ప్రశ్నకు మంత్రి రాత పూర్వకంగా సమాధానమిచ్చారన్నారు. ఈ నిధులలో 2439.8కోట్లు ఖర్చు చేశారని కేంద్ర మంత్రి చెప్పారన్నారు. ఎన్‌హెచ్‌డిపీ కింద అయిదేళ్లలో 1907 .54 కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. అలాగే కాంప్రహెన్సి వ్ హ్యాండి క్రాఫ్ట్ క్లస్టర్ డవలప్‌మెంట్ పథకం కింద అయిదేళ్లలో 532.26 కోట్లు నిధులు మంజూరు చేయగా, మొత్తం నిధులు ఖర్చు చేశారన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో మెగా క్లష్టర్ ప్రాజెక్టు మంజూరు చేసినట్లు కేంద్ర మంత్రి తెలిపారన్నారు.

## ఏపీ పిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

7వ పేజీ తరువాయి..

కార్యదర్శి ఎంవి ఆర్ మూర్తి ప్రారంభించారు. ఈసందర్భంగా విశాఖజిల్లా లోని అన్ని డిపోల్లో మధ్యాహ్నం భారీ స్థాయిలో ప్లేకార్డులు ధరించి ర్యాలీలు నిర్వహించారు. ప్రధానంగా ఆర్టీసీ విశాఖ డిపిటిఓ వైఖరి పై చర్యలు తీసికోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌలభ్యాలు అందేలా చూడాలని 1/2019 సర్క్యులర్ ను అమలు చేయాలని గ్యారేజీ వారిఇ స్పేర్స్ టూల్స్ ఇవ్వాలని సిక్ లకు జీతాలు ఇవ్వాలని దాదాపు సంవత్సరం నుంచి తప్పు లేనప్పటికీ టీటీఐలు అక్రమంగా వ్రాసిన కేసులు లిఫ్ట్ ఇవ్వక పోవడం వల్ల ఆ ఉద్యోగులు కుటుంబాలు పిల్లలతో అల్లాడి పోతున్నారని వారికి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని మహిళా సమస్యలు పరిష్కరించాలని ఎ ఎ యస్ ఇంక్రిమెంట్లు వెంటనే కలపాలని స్టీల్ సిటీ అసిస్టెంట్ మేనేజర్ పై చర్యలు తీసికోవాని రిటైరైన వారికి సెటిల్ మెంట్లు చేయాలని నైట్ అవుట్ లలో రెస్ట్ రూంసైకర్యం కల్పించాలని ముఖ్యంగా వాల్తేర్ గాజువాక చార్ట్‌లు రద్దు చేసి కౌన్సిలింగ్ పేరిట సీనియారిటీ ప్రకారం చార్ట్‌లు వేయాలని కక్ష్య సాధింపు చర్యలు మానాలని ఆఫీస్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని టీటిఐ ల అక్రమ కేసులు ఆపాలని మొదలగు డిమాండ్లు తో అన్ని డిపోల వద్ద ర్యాలీలు జరిగాయి. విశాఖ జిల్లా డిపిటివో వెంటనే రీజనల్ కమిటీతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని లేని సందర్భంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ముక్త కంఠంతో ర్యాలీలో స్లోగన్స్ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రీజనల్ జాయింట్ సెక్రటరీ కె వి బి యస్ యం కృష్ణ డివిజన్ జాయింట్ సెక్రటరీ జి రాధాకృష్ణ మద్దిల పాలెం వాల్తేర్ ప్రెసిడెంట్ పి జి పతి ప్రెసిడెంట్ యం ఇ రావు వాల్తేరు డిపో చైర్మన్ బి రవిజాయింట్ సెక్రటరీ బుజ్జి వాల్తేరు అసిస్టెంట్ సెక్రటరీ ది యస్ ఆర్ రాజుకమిటీ సభ్యులు కట్టా శ్రీను, బియస్‌పిరావు, మహిళా మెంబర్ నూర్జహాన్ ఇంకా వివిధ స్థాయి నాయకులు డిపో నాయకులు, అధిక సఖ్యలో మహిళలు కార్మికులు పాల్గొన్నారు.

## విశాఖ పార్లమెంట్ మైనారిటీ మోర్చా ...

విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ విశాఖ పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన మైనార్టిఈ మోర్చా సమావేశంలో బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షురాలు తిరకోటి భారతి జిల్లా ప్రధాన కార ్యదర్శిగా షేక్ నూర్ భాషా షరీఫ్ కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 100మంది ముస్లిం సోదరులు పార్టీలో చేరడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ విశాఖపార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర మేడపాటి విచ్చేసారు ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత అనేక అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అంతర్జాతీయంగా పేరు ప్రతిష్టలు పెరిగాయిని కులమతాలకు అతీతంగా సాగుతున్న మోడీ యొక్క పరిపాలనకు ఆకర్షితులైన అనేకమంది ముస్లిం సోదరులు భారతీయ జనతా పార్టీలో చేరడం శుభపరిణామమని రవీంద్ర తెలియజేసారు. ఈకార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతాడ మోహన్‌రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగంధనేశ్వరరావు, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. రాజశేఖర్ సయ్యద్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## దూసరపాములో కంటి వైద్యశిబిరం..70 మందికి కంటి పరీక్షలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం దూసరపాము పెంతికోస్తు ప్రార్థనామందిరం వద్ద శుక్రవారం పిఠాపురం క్రిస్టియన్ మెడికల్ హాస్పటల్‌వారి ఆధ్వర్యంలో ఏలేశ్వరం విజయ ఫౌండేషన్ డా.విజయబాబు ప్రోత్సాహంతో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు.క్రిస్టియన్‌కేన్సర్ హాస్పటల్ డా.అమృతలాల్ 70 మందికి కంటిపరీక్షలు చేసి వారిలో 15 మందికి కంటి ఆపురేషన్లు అవసరమని గుర్తించి తీసుకుని వెళ్తున్నట్లు తెలిపారు. 10 మందికి కళ్ళజోళ్ళను ఇచ్చామని డా.విజయబాబు తెలిపారు. ఈవైద్యశిబిరాన్ని ఏర్పాటుకు సహకరించిన పాస్టర్ కోట సాల్మన్‌రాజును డా.విజయబాబు, డా.అమృతలాల్ అభినందించారు. ఈకార్యక్రమంలో డా.విజయబాబు, డా.అమృతలాల్, పాస్టర్ కోట సాల్మన్‌రాజు, టెక్నీషియన్లు వెంకటరత్నం, రాజేంద్రప్రసాద్, పార్మాసిస్ట్ ఆనందరావు, ఎఎన్ఎమ్ దీపిక, శ్రద్ధాంజలి పాల్గొన్నారు.

## బడదనాంపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లిలో శుక్రవారం జరిగిన జగన్నన ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.నాగార్జున ప్రారంబించారు. జగన్నన ఆరోగ్య సురక్ష వైద్యశిబిర లక్ష్యాలను యంపిడిఓ విజయరంగారావు వివరించారు. 162 మందిరోగులకు డా.నాగార్జున, జెడ్డంగి పిహెచ్‌సి డా.నాగార్జున, అడ్డతీగల డా,అనిల్ సంయుక్తంగా 162 మందికి వైద్యపరీక్షలను చేసి మందులనుఇచ్చారు. దోమతెరలను ప్రతీ ఒక్కరూ వినియోగించాలని మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్ అవగాహన కల్పించారు.కంటివైద్య నిపుణులు నానాజీ కంటి పరీక్షలను చేసారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ విజయరంగారావు, డా.నాగార్జున, డా.అనిల్.డా.నాగార్జున, సెక్రటరీ ఏ.కోటేశ్వరరావు, హెచ్.వి.రమాబాయి, ఎల్.టి.సిహెచ్.వెంకటలక్ష్మి, ఏ.శివకుమార్, ఏహెచ్.ఏ ఏసుబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్‌డి.కుశరాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అమరేష్, ఎఎన్ఎమ్‌లు కె.బాలమ్మ, మల్లేశ్వరి, యం.యల్.హెచ్‌పి సంపత్‌కుమార్, 104 డిఇఓ యం.శ్రీనివాస్, పార్మాసిస్ట్ అప్పలరాజు, ఫైలెట్ శివకనకరాజు, హెల్త్‌అసిస్టెంట్ నానిబాబు పాల్గొన్నారు.

## మండలంలో జన్‌మన్‌లో 520 ఇళ్ళు మంజూరు..ఇన్‌చార్జి ఏఇ వెంకటరాజు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో జన్‌మన్ పథకంలో 520 ప్రభుత్వ పథకంలో ఇళ్ళు మంజూరు అయినట్లు రాజవొమ్మంగిగృహనిర్మాణశాఖ ఇన్‌చార్జి ఏఇ వెంకటరాజు అన్నారు. 700 మంది అర్జీ చేసుకోగా వారిలో 520 మంజూరు అయ్యి118 లబ్ధిదారులకు ఒకొక్కరికిరూ.75వేలు వంతున సొమ్ములు బ్యాంకు ఖాతాలో జమకావడం జరిగిందన్నారు. 20 మంది ఇళ్ళ నిర్మాణ పనులు మొదలుపెట్టారని అన్నారు. జనమన్ పథకంలో ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2లక్షల 39 వేలు కాగా, వాటిలో 27 వేలు ఉపాధిహామీ, రూ.12 వేలు మరుగుదొడ్లు నిర్మాణానికినిధులు ఖర్చు చేయాల్సి ఉందన్నారు. 2021..22 సం.లో గ్రామీణ్ పథకంలో 272 యిళ్ళు మంజూరు అయ్యాయని అన్నారు. వాటిలో 60 యిళ్ల పూర్తి అయినట్లు తెలిపారు. 140 యిళ్ళు నిర్మాణదశలో ఉన్నట్లు వివరించారు. గ్రామీణ్‌లో ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.80లక్షలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందన్నారు. దోనెలపాలెం గ్రామంలో ఇంటి నిర్మాణపనులను ఏఇ, వర్క్ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పరిశీలించారు. ఇంటి నిర్మాణపనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని ఏఇ లబ్దిదారులకు సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, ఏఇ వెంకటరాజు, వర్క్ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మాకవరపాలెం నూతన తహశీల్ధార్‌గా బి.మురళిమోహన్‌రావు




మాకవరపాలె ం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మాకవరపాలెం మండలంలోని ప్రజలు ప్రజాప్రతినిధుల సహకారంతో ఈప్రాంతానికి తన పరిదిలో సేవలు అందించడం జరుగుతుందని నూతన తహశీల్ధార్ బి. మురళిమోహన్‌రావు అన్నారు. ఈమేరకు శుక్రవారం శ్రీకాకుళం జిల్లా నుంచి బదిలీపై వచ్చిన అయన మాకవరపాలెం తహశీల్ధార్‌గా శుక్రవారం భాధ్యలు స్వీకరించారు. ఈసందర్భంగా నూతన తహశీల్ధార్‌ను డిప్యూటీ తహశీల్ధార్ శంకర్‌రావు అధ్వర్యంలో గ్రామరెవిన్యూ అధికారులతో కలిపి పుష్పగుంచెం ఇచ్చి స్వాగతం పలికారు.ఈసందర్భంగా కలిసిన విలేకరులతో మురళిమోహన్‌రావు మాట్లాడుతూ కేవలం త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా తాను ప్రభుత్వం బదిలీపై ఇక్కడకు పంపించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా రెండు మూడురోజుల్లో మండంలోని పరిస్థితులపై అవగాహన పెంచుకొని తదనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఓటరు జాబితా పోలింగ్ స్టేషన్ పరిస్థితిపై పూర్తి అవగాహన పెంచుకొని పోలింగ్ స్టేషన్లు మరింత సౌకర్యవంతంగా ఉండే విదంగా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యాలయంలో అనుభవం కలిగిన సిబ్బంది సహకారంతో మండలంలో మరింత ముందుకు సాగేందుకు ప్రయత్నం చేయనున్నట్లు తహశీల్ధార్ మురళిమోహన్‌రావు తెలిపారు.శుక్రవారం భాధ్యతలు చేపట్టిన తహశీల్ధార్‌ను డి, టి శంకర్‌రావు అర్.ఐ,జెట్టి గ్రామ రెవిన్యూ అధికారులు సూర్యనారాయణ రమణ శ్రీను స్వాగతం పలికారు. అదే విధంగా మండడల వైసిపి అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు వైసిపి నాయకులు పెట్ల బద్రాచలం మూకల బాలకృష్ణ చిటికిల రమణ తదితరులు కలిసి స్వాగతం పలికారు.

## మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం..

మాకవరపాలెం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



అరోగ్యసురక్షా కార్యక్రమంలో ప్రజలు అందుబాటులో మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పైడిపాల గ్రామాభివృద్ధి కమిటి చైర్మన్ రుత్తలశ్రీను అన్నారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని పైడిపాలలో జగనన్న సురక్షా కార్యక్రమం జరిగింది. బూరుగుపాలెం ప్రాధమిక అరోగ్యకేంద్రం వైద్యాధికారి శరిష్మా అధ ్వర్యంలో జరిగిన కార్యక్రమం పైడిపాల సర్పంచ్ రుత్తల జ్యోతి ప్రారంభించారు. కార్యక్రమంలో పైడిపాల సచివాలయ పరిదిలోని పెద్దిపాలెం చామంతిపురం వెంకటాపురం గ్రామానికి చెందిన ప్రజలు అరోగ్యశిభికరానికి వచ్చిన అరోగ్య సమస్యలుపై వైద్యుల వద్ద పరీక్షలు చేయించుకున్నారు. సురక్షా శిభిరంలో ప్రత్యేక వైద్యనిపుణులు ఫృద్వీ(జనరల్ మెడిసన్) విద్యాసాగర్(అర్థోఫెడిక్) వచ్చిన రోగులను పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు అందజేసారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్ ప్రత్యేక అకర్షణగా నిలిచాయి. మండల విద్యాశాఖ అధికారి-2 మూర్తి అరోగ్యవంతమైన జీవన విధానంపై ప్రజలకు అవగాహన కలిగించారు.పంచాయితీ కార్యదర్శి చారి అరోగ్యకార్యకర్త విజయ్ బూరుగుపాలెం ప్రాధమిక అరోగ్యకేంద్రం పరిదిలోని అరోగ్యసిబ్బంది,గ్రామ పెద్దలు శ్రీను గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో టిడిపి'జయహో బిసి'సభ



కొయ్యూరు, ఫిబ్రవరి2, ప్రభాతవార్త

శుక్రవారం మండలంలోని చీడిపాలెం పంచాయితీ, శింగవరంలో టిడిపి ఆధ్వర్యంలో జయహో బిసి' పేరిట సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ-బిసిల ఆర్థిక అభివృద్ధికి వైసిపి సర్కార్ చేసింది శూన్యమని, రానున్న టిడిపి,జనసేన కూటమి ప్రభుత్వంతోనే ఇది సాధ్యమన్నారు. వైసిపిప్రభుత్వం బిసిలను అణగదొక్కే ప్రయత్నంచేస్తోందని, వారికి ఎటువంటి రాజకీయపదవులు ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి, టిడిపి బిసి విభాగనేత గోవిందు, చల్లంగిలక్ష్మణరావు తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొనగా, మండలపార్టీనేతలు గొలిసింగిసత్యనారాయణ, తోటదొరబాబు, కొర్రురామమూర్తి, పొటుకూరి సన్యాసిరావు, చాపాప్రసాద్, ఏలూరురత్నం, పుల్లయ్య, వరహాలబాబు, జనసేననేతలు గూడెంలక్ష్మణ్, సాగినబుజ్జిబాబు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విహార యాత్రికుల ప్రాణాలు కాపాడిన లైఫ్ గార్డ్స్

7వ పేజీ తరువాయి..

ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేశామని వాటిని గమనించకుండా పర్యాటకులు సందర్శకులు సముద్రంలోనికి దిగి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని సముద్రంలో స్నానం చేసేటప్పుడు లోతట్టు ప్రాంతాలకు వెళ్లరాదని సూచించారు. ఆర్‌కె బీచ్ నుంచి భీమిలి తీర ప్రాంతం వెంబడి పలుచోట్ల ప్రజా రక్షణ కొరకు జివిఎంసీ లైఫ్ గార్డులను ఏర్పాటు చేసిందని వారి సేవలు అభినందనీయమని కమిషనర్ తెలిపారు.

## సేవ అవార్డులలో 52వ వార్డుకు ప్రథమ బహుమతి

విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరపాలక స ంస్థ పరిధిలోని స్వచ్ఛత ఎకో వైజాగ్ అవార్డుల (సేవ అవార్డులు) 52వ వార్డు పరిశుభ్రతా వార్డుగా ఎంపికైందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. శు క్రవారం ఆమె స్వచ్ఛత ఎకో వైజాగ్ అవార్డుల ప్రధానోత్సవం విఎంఆర్ డి ఎ చిల్డ్రన ఏరీనా నందు జరిగిన కార్యక్రమానికి జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత వర్మ,అదనపు కమిషనర్ కె ఎస్ విశ్వనాథన్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావులతో కలిసి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరాన్ని పర్యావరణ హిత నగరంగా తీర్చిదిద్దేందుకు వార్డుల మధ్య పోటీలను నిర్వమించడమైనదన్నారు. అందులో భాగంగా సేవా అవార్డులను జివిఎంసీ ప్రకటించదని తెలిపారు. 98వార్డులలో మొదటిసారిగా నిర్వహించిన సేవా అవార్డులలో 52వ వార్డు ప్రథమ స్థానంలో నిలిచి 20 లక్షల రూపాయలు, 91వ వార్డు ద్వితీయ స్థానంలో నిలిచి 10లక్షల రూపాయలు 18వ వార్డు తృతీయ స్థానంలో నిలిచి 5లక్షల రూపాయలు గెలుచుకోవడం జరిగిందని తెలిపారు. ఆయా వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్లను పారిశుద్ధ్య కార్మికులను అభినందించారు. 52వ వార్డు డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, 91వ వార్డు కార్పొరేటర్లు కుంచ జోష్నను 18వ వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణిలను మేయర్ సత్కరించి జ్ఞాపికలను అందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖ నగరాన్ని పరిశుభ్ర నగరంలో తీర్చిదిద్దేందుకు ఎంతో కృషి చేస్తున్నారని అందులో భాగంగా విశాఖ నగరాన్ని చెత్త రహిత నగరంగా జీవిఎంసీ తీర్చిదిద్దుతుందన్నారు.వచ్చిన బహుమతులు ఇవి వార్డుల అభివృద్ధి కొరకు కేటాయిస్తామని తెలిపారు. అలాగే ప్రతి వార్డు ఈ పోటీలలో పాల్గొని మన విశాఖ నగరాన్ని ప్రపంచంలో పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో 4,477 నగరాల పోటీలలో విశాఖ నగరం నాలుగవ స్థానం లో నిలుస్తుందని తెలిపారు. విశాఖ నగరం సాధించిన నాలుగవ పరిశుభ్రత ఖ్యాతిని విశాఖ నగర ప్రజలకు అంకితం చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఇంటిలో వ్యాపార సంస్థల వద్ద వ్యర్ధాలను వేరు చేసి అందించినట్లయితే విశాఖ చెత్త రహిత నగరంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అందుకు వార్డుల మధ్య పోటీలో నిలిచిన ఉత్తమ వార్డులకు సేవ అవార్డులను అందించడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన బీచ్ క్లీనింగ్ మిషన్ల వలనే ప్రాధాన్యతను నోచుకుందన్నారు. ఈ సందర్భంగా పది మందిశానిటరీ ఇన్స్పెక్టర్లకు స్వచ్ఛత సేవ బ్యాడ్జీలను కమిషనర్ అందించారు.తదుపరి జివిఎంసీ అదనపు కమిషనర్ కె ఎస్ విశ్వనాథన్ మాట్లాడుతూ నేడు అందిస్తున్న సేవ అవార్డుల ద్వారా విశాఖ నగరాన్ని మరింత పరిశుభ్రత నగరంగా తీర్చిదిద్దగలమని చెన్నై కంటే విశాఖ నగరమే పరిశుభ్ర నగరంగా ఉందని ప్రసార మాధ్యమాలలో చూసామని తెలిపారు.డిప్యూటీ మేయర్ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న చిన్న లోపాలను సవరించుకుంటే ఇండోర్ కంటే విశాఖ నగరమే మొదటి స్థానం సాధిస్తుందని తెలిపారు. అనంతరం పలువురు కార్పొరేటర్లుకు జీవీఎంసీ ఉన్నతాధికారులకు స్వచ్ఛంద సంస్థలకు జ్ఞాపికలను అందించారు.

## ఐదుగురు ఒకటో తరగతి పిల్లలకు అస్వస్థత

రంపచోడవరం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

రంపచోడవరం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న జీవికే ప్రైమరీ స్కూల్లో ఒకటో తరగతి చదువుతున్న ఐదుగురు పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థి ఇంటి వద్ద నుంచి హార్లిక్స్ ప్యాకెట్ అనుకుని డ్రైన్ క్లీనర్ పౌడర్ ప్యాకెట్‌ని స్కూల్‌కి తీసుకువచ్చాడు. శుక్రవారం మధ్యాహ్నం భోజనం చేసిన అనంతరం విద్యార్థి ఇంటగి వద్ద నుంచి తీసుకువచ్చిన డ్రైన్ క్లీనర్ పౌడర్ తోటి విద్యార్థులతో కలిసి హార్లిక్స్ ప్యాకెట్ అనుకుని తినడం జరిగింది. దీంతో ఐదుగురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురవడంతో స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఐదుగురిలో ఇద్దరు పిల్లలకు మెరుగైన వైద్యం కోసి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పిల్లలకు ఎటువంటి ప్రాణాపాయం లేదని వైద్యాధికారులు తెలిపారు.

## దూసరపాములో కంటి వైద్యశిబిరం : 70 మందికి కంటి పరీక్షలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం దూసరపాము పెంతికోస్తు ప్రార్ధనా మందిరం వద్ద శుక్రవారం పిఠాపురం క్రిస్టియన్ మెడికల్ హాస్పటల్‌వారి ఆద్వర్యంలో ఏలేశ్వరం విజయ పౌండేషన్ డా.విజయబాబు ప్రోత్సాహంతో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. క్రిస్టియన్‌కేన్సర్ హాస్పటల్ డా.అమృత లాల్ 70 మందికి కంటిపరీక్షలు చేసి వారిలో 15 మందికి కంటి ఆపరేషన్లకు అవసరమును గుర్తించి తీసుకుని వెళ్ళనున్నట్లు తెలిపారు. 10 మందికి కళ్ళజోళ్ళను ఇవ్వామని డా.విజయబాబు తెలిపారు. ఈవైద్యశిబిరాన్ని ఏర్పాటుకు సహకరించిన పాస్టర్ కోట సాల్మన్‌రాజును డా.విజయబాబు, డా.అమృతలాల్ అభినందించారు. ఈకార్యక్రమంలో డా.విజయబాబు, డా.అమృతలాల్, పాస్టర్ కోట సాల్మన్‌రాజు, టెక్నీషియన్లు వెంకటరత్నం, రాజేంద్రప్రసాద్, ఫార్మాసిస్ట్ ఆనందరావు, ఎ.ఎన్.ఎమ్ దీపిక, శ్రద్ధాంజలి పాల్గొన్నారు.

## బడదనాంపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లిలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.నాగార్జున ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిర లక్ష్యాలను యంపిడిఓ విజయరంగారావు వివరించారు. 162 మందిరోగులకు డా.నాగార్జున, జెడ్డంగి పిహెచ్‌సి డా.నాగార్జున, అడ్డతీగల డా.అనిల్ సంయుక్తంగా 162 మందికి వైద్యపరీక్షలను చేసి మందులనువ్వారు. దోమతెరలను ప్రతీ ఒక్కరూ వినియోగించాలని మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసరు వీరేపల్లి ప్రసాద్ అవగాహన కల్పించారు. కంటివైద్య నిపుణులు నానాజీ కంటి పరీక్షలను చేసారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ విజయరంగారావు, డా.నాగార్జున, డా.అనిల్.డా.నాగార్జున, సెక్రటరి ఏ.కోటేశ్వరరావు, హెచ్.వి.రమాబాయి, ఎల్.టి.సి.హెచ్.వెంకటలక్ష్మి, ఏ.శివకుమార్, ఏహెచ్.ఏ ఏసుబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ కుశరాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అమరేష్, ఎ.ఎన్.ఎమ్‌లు కె.బాలమ్మ, మల్లేశ్వరి, యం.ఎల్.హెచ్‌పి సంపత్‌కుమార్, 104 డిఇఓ యం.శ్రీనివాస్, ఫార్మాసిస్ట్ అప్పలరాజు, పైలెట్ శివకనకరాజు, హెల్త్‌అసిస్టెంట్ నానిబాబు పాల్గొన్నారు.

## మండలంలో జన్‌మన్‌లో 520 ఇళ్ళు మంజూరు : ఇన్‌చార్జి ఏఇ వెంకటరాజు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో జన్‌మన్ పథకంలో 520 ప్రభుత్వ పథకంలో ఇళ్ళు మంజూరు అయినట్లు రాజవొమ్మంగి గృహనిర్మాణశాఖ ఇన్‌ఛార్జి ఏఇ వెంకటరాజు అన్నారు. 700 మంది అర్జీ చేసుకోగా వారిలో 520 మంజూరు అయ్యి118 లబ్ధిదారులకు ఒక్కొక్కరికిరూ.75వేలు వంతున సొమ్ములు బ్యాంకు ఖాతాలో జమకావడం జరిగిందన్నారు. 20 మంది ఇళ్ళ నిర్మాణ పనులు మొదలుపెట్టారని అన్నారు. జనమన్ పథకంలో ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2లక్షల 39 వేలు కాగా, వాటిలో 27 వేలు ఉపాధిహామీ, రూ.12 వేలు మరుగుదొడ్డి నిర్మాణానికిగాను ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. 2021..22 సం.లో గ్రామీణ్ పథకంలో 272 యిళ్ళు మంజూరు అయ్యాయని అన్నారు. వాటిలో 60 ఇళ్ళు పూర్తి అయినట్లు తెలిపారు. 140 యిళ్ళు నిర్మాణదశలో ఉన్నట్లు వివరించారు. గ్రామీణ్‌లో ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.80లక్షలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందన్నారు. దోనెలపాలెం గ్రామంలో ఇంటి నిర్మాణపనులను ఏఇ, వర్క్ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పరిశీలించారు. ఇంటి నిర్మాణపనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని ఏఇ లబ్ధిదారులను సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవలాల చంద్రుడు, ఏఇ వెంకటరాజు, వర్క్ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విశాఖ నుంచి కౌలాలంపూర్‌కు విమానాలు ప్రారంభించిన ఎయిర్ ఏషియా

జగదాంబ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

విమానయాన రంగ ప్రముఖ సంస్థ ఎయిర్ ఏషియా తన నెట్‌వర్క్‌ను భారతదేశం నుండి మలేషియాకు వ్యాపింపచేస్తున్నదే ఉంది. అందులో భాగంగా విశాఖపట్నం నుంచి కౌలాలంపూర్ కు తిరిగి విమానాలను ప్రారంభించినట్లు ఎయిర్ ఏషియా ఏవియేషన్ (గ్రూప్‌చైర్మన్ బోగలింగం తెలిపారు. కౌలాలంపూర్ నుంచివిశాఖపట్నంకి డైరెక్ట్‌ఫ్లైట్ సేవలుఅందిస్తున్న ఏకైక విమానయాన సంస్థ ఎయిర్ ఏషియా కావడం విశేషం అని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఎయిర్ ఏషియా 2024 ఏప్రిల్ నుంచి విశాఖపట్నం నుండి మలేషియా రాజధాని కౌలాలంపూర్‌కు వారానికి మూడుసార్లు విమానాలను నడపబోతుందన్నారు. కౌలాలంపూర్‌కు తిరిగి విమాన సర్వీసులు పునరుద్ధరించిందుకు గుర్తుగా...విశాఖపట్నం నుండి కౌలాలంపూర్ విమాన బుకింగ్ ఫిబ్రవరి 14 వరకు కేవలం రూ.4,999 ప్రారంభ ధరతో బుక్ చేసుకోవచ్చన్నారు. అలాగే కౌలాలంపూర్ నుండి కేవలం ఆర్ఎం 199తో బుక్ చేసుకోవచ్చునని ఇది ఏప్రిల్ 26. 2024 నుంచి 2025 మార్చి19 మధ్య ప్రయాణం కోసం మాత్రమేనని ఎయిర్ ఏషియా ఏవియేషన్ గ్రూప్ చైర్మన్ బోగలింగం తెలిపారు.

## నేడు ఐఎన్ఎస్ సంధ్యాయక్‌ను కమీషనింగ్ చేయనున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్..

### నేవల్ డాక్‌యార్డులో ఏర్పాట్లు పర్యవేక్షించిన దేశ నావికాదళ ప్రధానాధికారి అడ్మిరల్ హరికుమార్, తూర్పు నౌకాదళం ప్రధానాదికారి వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్‌కర్‌లు -నేవల్ ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ...

జ్ఞానాపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

తూర్పు నావికాదళం ఐఎన్ఎస్ సంధ్యాయక్ యుద్ధనౌకను భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారం కమీషనింగ్ చేయనున్నారు. ఈ మేరకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విశాఖపట్టణం చేరుకున్నారు. ఆయనకు నౌకాదళ ప్రధానాదికారి అడ్మిరల్ ఆర్. హరికుమార్, తూర్పు నౌకాదళం ప్రధానాదికారి వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్‌కర్‌లు స్వాగతం పలికారు. నేవల్‌డాక్‌యార్డు జెట్టీలో కమీషనింగ్ కార్యక్రమాన్ని శనివారం ఉదయం రాజ్‌నాథ్ సింగ్ లాంఛనంగా ప్రారంభించి దేశ రక్షణకు ఈ యుద్ధనౌకను అంకితం చేయనున్నారు. ఐఎన్ఎస్ సంధ్యాయక్ సీరిస్ యుద్ధ నౌకను 4 జూన్ 2021లో డీకమీషనింగ్ కార్యక్రమాన్ని నేవీ నిర్వహించింది. అనంతరం ఇదే సీరిస్‌తో కూడిన ఐఎన్ఎస్ సంధ్యాయక్ యుద్ధనౌకను కోల్‌కత్తాలోని గార్డెన్ రీచ్‌షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీరింగ్ (జిఆర్ఎస్ఇ) సంస్థ తయారు చేసింది. 80 శాతం ఇండీజినెస్‌తో రూపొందించిన ఈ యుద్ధ నౌక జాతీయ నినాదంతో రూపుదిద్దుకుని నేవీ అమ్ములపొదిలో చేరనుంది. ఆత్మనిర్భాన్ భారత్‌కు ఈ యుద్ధ నౌక నిదర్శనంగా నిలుస్తుందని భారత నౌకాదళం పేర్కొంది. ఈ యుద్ధ నౌక అత్యంత శక్తిసామర్ధ్యాలు ఉండటంతో పాటు సుదూర ప్రాంతాల నేవల్ ఆపరేషన్స్ కూడా అత్యంత కీలకంగా నిర్వహించనుంది. ఈ యుద్ధ నౌక పూర్తిస్థాయిలో సముద్ర ట్రైల్స్‌ను పూర్తి చేసుకుని రక్షణమంత్రితో ప్రారంభించే కార్యక్రమానికి ముస్తాబైంది. సర్వే వెజల్స్ నాలుగు జాబితాలో తొలి నౌకగా సంధ్యాయక్‌ను నేవీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దింది. ఈ యుద్ధ నౌక 110 మీటర్ల పొడవుతో 3800టన్నుల బరువుతో రూపుదిద్దుకుంది. ఈ నౌకలో రెండు పవర్ డీజిల్ ఇంజన్లు ఏర్పాటు చేయడం ద్వారా 18 నాటికల్ వేగంతో సముద్రంలో ప్రయాణం సాగించనుంది. ఐఎన్ఎస్ సంధ్యాయక్ యుద్ధ నౌక స్టేట్ -ఆఫ్ ద ఆర్ట్ హైడ్రోగ్రాఫిక్ ఎక్విప్‌మెంట్‌గా పేర్కొన్నారు. ఈ నౌక లోతైన ప్రాంతాలు, షేలో వాటర్ మల్టీ బీమ్, ఎకో-సౌండ్, ఆటోనమస్, అండర్ వాటర్ వెహికల్‌గా రూపుదిద్దుకున్నట్టు నేవీ పేర్కొంది. ఈ యుద్ధ నౌక అత్యంత ఆదునికంగా రూపుదిద్దుకుని రిమోట్ ఆపరేటెడ్ వెహికల్‌గా రూపుదిద్దుకుని, సైడ్ స్కాన్ సోనార్స్, అత్యాధునిక ప్రోసెసింగ్ సిస్టమ్స్, సాటిలైట్ పొజిషినిండ్ సిస్టమ్స్, టెరిటోరియల్ సర్వే ఎక్కుప్‌మెంట్ తదితర సౌఖర్యాలు సంధ్యాయక్‌లో లభించనున్నాయి. అత్యంత ప్రాదాన్యత క్రమంలో తయారు చేయబడిన ఈ యుద్ధ నౌక(వెజల్)ను భారత్ రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారం ఉదయం ప్రారంబించనున్నారు. రక్షణ మంత్రి విశాఖ నేవల్‌డాక్‌యార్డులో పర్యటించనున్న నేపద్యంలో శనివారం ఉదయం నుంచి మద్యాహ్నాం వరకు కాన్వెంట్ జంక్షన్ నుంచి సింధియా వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఏర్పాటు చేస్తున్నారు. సిటీ పోలీసులతో పాటు నేవీ పోలీసులు కూడా పహారాకాస్తున్నారు. నేవల్‌డాక్‌యార్డులో యుద్ధనౌక కమీషనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపద్యంలో నేవల్‌డాక్‌యార్డును మద్యాహ్నాం వరకు సెలవు ప్రకటించారు. అలాగే ప్రైవేటు, కాంట్రాక్ట్ కార్మికులు కూడా శనివారం నేవల్‌డాక్‌యార్డుకు రాకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టారు. ముఖ్యమైన విదుల్లో ఉండాల్సిన ఉద్యోగులు మాత్రమే ఉదయమే విదులకు హాజరు కావాలని యాజమాన్యం ఆదేశాలు జారీ చేసినట్టు యాజమాన్యం పేర్కొంటుంది.

## గిరిజన ప్రాంతంలో స్పెషల్ డిఎస్సీ ప్రకటించాలి

### వాణిజ్య పంటలకు గిట్టుబాటు -ధరకల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి : జిల్లా కలెక్టర్‌కు టిడిపి నాయకులతో కలిసి జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ వినతిపత్రం

పాడేరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



గిరిజన నిరుద్యోగ యువతకు ప్రత్యేక డిఎస్సీ నిర్వహించాలని, గిరిజన రైతుల వాణిజ్య పంటలైన పసుపు,మిరియాలు,కాఫీ,జీడిమామిడి తదితర వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధర చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ మాజీ జిసిసి చైర్మన్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్ విజ్ఞాప్తి చేసారు.శుక్రవారం జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ,తెలుగుమహిళా రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొర్రా విజయ రాణి,చింతపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దిచ్చెరి చిట్టిబాబు,మాజీ జెడ్పీటిసి గాదె శ్రీరామూర్తి తదితరులతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా గిరిజన యువతీ యువకులకు ఏ ఉద్యోగాలు భర్తీకాకుండా ఉండటంతో నిరుద్యోగులు రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో పెరిగి పోయారని ఈ నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని స్పెషల్ డిఎస్సీ ప్రకటించాలని అలాగే వానిజ్య పంటలకు ప్రభుత్వం గిట్టు బాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసేలా కృషి చేయాలని కలెక్టర్‌కు టిడిపి తరుపున వినతి పత్రం అందజేసినట్టు ప్రసాద్ తెలిపారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు మాట్లా డుతూ వైసిపి ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా వారిని మోసం చేసారన్నారు. గిరిజన ప్రాంతంలో నిరుద్యోగులకు న్యాయం జరగాలంటే ప్రత్యేక డిఎస్సీ ప్రభుత్వం ప్రకటించాలని బొర్రా నాగరాజు డిమాండ్ చేసారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లోతా బీమరాజు,బొడ్డేటి వరలక్ష్మి, ఉండా నాగేశ్వరరావు, వేరు సత్యనారాయణ, ఉల్లిలక్ష్మయ్య,కాకూరి చంద్రరావు,పాంగి రాజు, మేడి బోయిన చిన్న,ఆర్.గోవింద్, సర్పంచులు మాకాడ బాలరాజు,జలుమూరి వెంకటలక్ష్మి, స్వామి,అప్పారావు, మొట్టడం నూకరాజు,మూర్తి తెలుగుదేశం పార్టీ నాయకులు,గిరిజన రైతులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో కుంటుపడిన రాష్ట్రాభివృద్ధి

### నిరుద్యోగులను మోసం చేసిన వైసిపి ప్రభుత్వం -టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జిఒ-3 పునరుద్దరణ -దేవాపురం, ఐనాడ పంచాయితీల్లో టిడిపి సభల్లో ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు

పాడేరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి కుంటుపడిందని మళ్లీ రాష్ట్రంలో అభివృద్ధి పథంలో నడవాలంటే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తేనే సాధ్యం అవుతుందని వచ్చే ఎన్నికల్లో టిడిపి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు పిలుపు నిచ్చారు. శుక్రవారం పాడేరు మండలం దేవాపురం,ఐనాడ పంచాయితీ గ్రామాల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాలు టిడిపి ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో సుబ్బారావు మాట్లాడుతూ గతంలో డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడానికి ఖాళీలు లేవని చెప్పిన సిఎం వైఎస్ జగన్ 6,100 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ ఇస్తామని ఎలా ప్రకటించారని ఆయన ప్రశ్నించారు.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో యువతను మరో సారి మోసం చేయడానికి సిఎం ఈ ప్రకటన చేసారని యువత మరో మారు మోసపోవడానికి సిద్ధంగా లేరని సుబ్బారావు అన్నారు.ప్రతీ ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఐదేళ్లు అవుతున్నా ఒక్క పోస్టు భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేయడమే కాకుండా గిరిజన ప్రాంతాల్లో అమలులో ఉన్న స్థానిక గిరిజన యువతకు వంద శాతం ఉద్యోగ అవకాశాలు ఉన్న జిఓ నంబర్ 3ను రద్దు చేసి గిరిజన యువతకు తీవ్ర అన్యాయం చేసారని దీనిని గిరిజన యువత గమనిస్తున్నారన్నారు.అరకులో జరిగిన టిడిపి రాకదలిరా బహిరంగ సభలో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జిఒ-3 పునరుద్దరిస్తామని పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించడంతో యువత హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్‌పై గ్యారెంటీ వచ్చిందన్నారు.డిఎస్సీ ప్రకటన మరోసారి నిరుద్యోగులను మోసం చేయడమే నని సుబ్బారావు ఆరోపించారు.యువతకు టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ యువత కోసం యువగళం యాత్ర చేపట్టి స్వయంగా రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకున్నారన్నారు.టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే చంద్రబాబునాయుడు యువతకు నిరుద్యోగ నిధి ఏర్పాటు చేసి నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వనున్నారని అలాగే టిడిపి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా ఉంటుందని అలాగే ఆరు పథకాలు ఖచ్చితంగా అమలు చేసి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయనున్నారని ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర,వంట్లమామిడి సర్పంచ్ కిముడు వీరయ్యదొర, వంతాడపల్లి మాజీ సర్పంచ్ బాకూరు బాలరాజు,ఐనాడ మాజీ సర్పంచ్ పోతురాజు, దేవాపురం మాజీ సర్పంచ్ చిన్నమ్మ,మాజీ సర్పంచ్ రేగం కాంతారావు,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు వినోధ్,కిల్లో శివ,కిల్లో శంకర్,కళ్యాన్, బొంజుచిన్నారావు,కోతలరమణ,కుర్రబోయిన గొంతుల,పెద్ద దేవుడు,బొడ్డు నూకాలు రెండు పాంచాయితీలకు చెందిన గ్రామస్తులు,టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయం సాధించిన పీపీఎల్

ఆరిలోవ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

మ్యూజిక్ లైసెన్సింగ్ విషయంలో ఫోనోగ్రాఫిక్ పెర్ఫార్మెన్స్ లిమిటెడ్ (పీపీఎల్) నోవెక్స్ కమ్యూనికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధికారాలను సమర్థిస్తూ తీర్పుని బాంబే హైకోర్టు వెలువరించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. కాపీరైట్ యజమానులుగా లైసెన్స్‌ను జారీ చేసేందుకు కాపీరైట్ సొసైటీలుగా నమోదు చేయాడాన్ని కోర్టు సమర్ధించిందని ఈ తీర్పు సౌండ్ రికార్డింగ్లకు లైసెన్స్ ఇవ్వడానికి యజమాని హక్కుల పరిధికి సంబంధించిన సుదీర్ఘ చర్చను విజయవంతంగా ముగించిందన్నారు. ఈ న్యాయ పోరాటంలో ఈ విజయం పీపీఎల్ కు మాత్రమే కాకుండా మొత్తం సంగీత పరిశ్రమకు సంబంధించిన విజయం అని తెలిపారు. కాపీరైట్ మ్యూజిక్ ను వాడుకోకుండి పీపీఎల్ కు మరింత అధికారాలను అందిస్తుందన్నారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో కళాకారులు వారు అందించిన సంగీతానికి తగ్గ ఫలితాన్ని పొందుతారని వారి సంగీతం కూడా పరిరక్షించబడుతందని ఈ విజయం కళాకారుల హక్కుల సంరక్షకునిగా పీపీఎల్ యొక్క స్థానాన్ని మరింత పటిష్ఠం చేస్తుందన్నారు.

## గీతం ఫార్మశీ అంతర్జాతీయ సదస్సు ముగింపు

విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార మ్శీ ఆద్వర్యంలో ఆరోగ్య రక్షణకు సంబందించిన పరిశోధనలకు గల అవకాశాలు, సవాళ్ళు అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది, దేశ విదేశాల నుంచి హాజరైన శాస్త్రవేత్తలు పరిశోధకులు ఔషధ రంగంలో వస్తున్న మార్పులను చర్చిండంతో పాటు ప్రాణాంతక కేన్సర్ వంటి వ్యాధులపై జరుగుతున్న పరిశోధనలను వివరించారు. అమెరికాలోని వాసింగ్టన్ విశ్వవిద్యాలయం ఫార్మాస్యూటిక్స్ విభాగం డీన్ ప్రొఫెసర్ జయంత పాణ్యం మాట్లాడుతూ కేన్సర్ చికిత్సకు సాధారణ మందుల కంటే వ్యాధి నిరోధక శక్తిని ప్రేరేపించే వ్యాక్సిన్‌లు సమర్ధంగా పనిచేస్తాయన్నారు. ఈ దిశగా తమ ప్రయోగాశాలలో జరుగుతున్న అధ్యయనాలను వివరించారు. ఈసిప్టులోని కైరోలో గల షాహ్రా విశ్వవిద్యాలయం ఇండస్ట్రీయల్ ఫార్మశీ ప్రొఫెసర్ మహనాజర్ తన ప్రసంగంలో సోరియాసిస్ చర మ్ కేన్సర్ నివారనలో నానో ఔషధాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు. లుసియానా స్టేట్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ వెటర్నరి మెడిసిన్ పరిశోధకుడు ప్రొఫెసర్ సీతారామ జోయిస్ మాట్లాడుతూ ఊపిరతిత్తుల కేన్సర్ బారిన పడి మరణిస్తున్న వారి సంఖ్య అధికంగా ఉందని తెలిపారు. దీని చికిత్సకు యూనివర్సిటీ ఆఫ్ ఎబిసి నానో మెడిసన్ నిపుణుడు ప్రొఫెసర్ ఆర్ క్యాస్ట్రో మాట్లాడుతూ ఔషధ ఉత్పాధన రంగంలో బ్యాక్టిరియల్ సెల్యులోజ్ వినియోగం పై ప్రసంగించారు. మలేషియాలోని యూనివర్సిటీ టెక్నాలజీ మారా విద్యాలయం బయోమెడికల్ నిపుణుడు ప్రొ.వాంగ్‌టిన్ వుయ్ మాట్లాడుతూ వైద్యరంగంలో రోగి లక్షణాలు విశ్లేషించి వారికి తగ్గట్టుగా ఔషధాలను డిజైన్ చేసే పద్దతులను తమ ప్రయోగశాలను అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. సదస్సులో ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ కర్ణాటక తెలంగాణా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన పరిశోధకులు వివిధ అంశాలపై తమ అధ్యయనాలను వివరించారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రొఫెసర్ జగత్తరణ్‌దాస్ అధ్యక్షత వహించగా స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొ. ఎస్ రాజా, ప్రొ. జి శివకుమార్, సదస్సు కన్వీనర్ డాక్టర్ పార్ధారాయ్ పరిశోధకులకు అవార్డులను గీతం రిజిస్ట్రార్ ప్రొ. డి గుణశేఖరన్ అందజేశారు.

## పోలింగ్ బూత్ ఏజెంట్‌లతో సమావేశం నిర్వహించిన కెకె రాజు



విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 55వ వార్డు జాషువానగర్ క్లబ్ విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, 55వ వార్డుకు సంబంధించిన పోలింగ్ బూత్ ఏజెంట్లుతో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో 55వ వార్డు కార్పొరేటర్ కె వియన్ శశికళ, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివగణేష్ దుప్పల పూడి శ్రీనివాసరావు వసంతల అప్పారావు గంగా మహేష్ వై సిందార్ధ యడ్ల శ్రీనివాసరెడ్డి ఆళ్ళ గోపి, సౌండి, సురేష్, బద్రి, జామి దాసు, లక్ష్మి కరుణ, సంతోష్, పోలరాజు వరలక్ష్మి, మోహన్ ధరేంద్రరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ కక్ష సాధింపులకు సిద్ధం

### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ నజీర్

విశాఖసిటీ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త




రాష్ట్ర ప్రజలపై కక్ష సాధించడానికి తాను సిద్ధం అని జగన్‌మోహన్‌రెడ్డి చెప్పుతున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యిదర్శి ఎండీ.నజీర్ తెలిపారు. ఆయనకు మరోసారి అవకాశం ఇస్తే ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తారని వాటికోసమే సిద్ధంగా ఉన్నానని చెప్పుతున్నారని ఆయన ఎద్దేవా చేసారు. నేటికి 11 లక్షల 29 వేల కోట్లు రూపాయలు అప్పులుచేసి మరోసారి అధికారం ఇస్తే 25లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని పూర్తి స్థాయిలో అమ్మేస్తారని ఆయన తెలిపారు. రాష్ట్ర ఎంపీలు రైల్వే జోన్ గురించి అడిగిన ప్రశ్నకు సోమవారం రైల్వే శాఖ మంత్రి ఏమన్నారో అందరూ చూసారని ఆయన తెలియజేశారు. జోన్‌కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇవాల్సిన 53 ఎకరాలు 57 రోల నుంచి ఇవ్వలేదని రైల్వే శాఖామంత్రే స్పష్టంగా చెప్పారని అయనతెలిపారు. భూమి చూపించకపోతే రైల్వే జోన్ సముద్రంలో పెట్టాలా అని ఆయన ఎద్దేవా చేశారు. లక్షల రూపాయలు హోర్డింగులు కోసం ఖర్చు పెట్టారని అది ఎవరి సోత్తు అని ఆయన ప్రశ్నించారు. ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైసీపీ నాయకులు తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ చిన్నరెహమాన్, జఫరుల్లాషేక్ రెహంతుల్లా, మహమ్మాద్ గౌస్, పొడుగు కుమార్, పోలరాజు, గరికిన ప్రతాప్ తదితరలు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో మరోసారి ఆంధ్రకి అన్యాయం

విశాఖసిటీ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త




పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం తరుపున ఆర్థిక మంత్రి సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్లో మరోసారి ఆంధ్రప్రదేశ్‌కి ఉత్తారాంధ్రకి తీవ్ర అన్యాయం చేశారని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ మధ్యంతర బడ్జెట్ 2024లో ఆంధ్రప్రదేశ్‌కి ఉత్తరాంధ్ర కు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం విశాఖ రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద సిపిఐ విశాఖ జిల్లా సమితి నిరసన చేపట్టింది. సీపీఐ విశాఖజిల్లా సమితి నిరసన చేపట్టింది. సీపీఐ కార్యాలయం అల్లిపురం నుంచి స్టేషన్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ 2019 ఎన్నికల సందర్భంగా రైల్వేగ్రౌండ్ లో జరిగిన బహిరంగ సభలో ప్రధాన మంత్రి స్వయంగా విశాఖపట్నం కేంద్రం దక్షిణ కోస్తా రైల్వేజోన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారని నాటి ప్రకటనకు ఐదు సంవత్సరాలు పూర్తవుతున్న నేటికి అతిగతి లేదని విమర్శించారు. జోన్ ఏర్పాటు కోసం స్వల్ప నిధుల మంజురు చేసి చేతులు దులువుకున్నారన్నారు. ఈ సంవత్సరం ఎన్నికల సంవత్సరం కాబట్టే దక్షిణ కోస్తా రైల్వే జోన్ సక్రమైన నిధులు మంజురు చేస్తారు విధి విధానాలను రూపొందించి కార్యకలాపాలు ప్రారంబిస్తారని ఎదురుచూసిన ప్రజలకు నిరాశే మిగిలిందని అన్నారు. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినా నిధులు కేటాయింపులు ప్రస్తావనరాలేదని ఆంధ్రప్రదేశ్‌కు రాయితీలతో కూడిన ప్రత్యేక తరగతి హోదా. విభజన చట్టంలోని హామీలన్నీ నెరవేర్చడం విశాఖ స్టీల్‌ను ప్రభుత్వ రంగంలో కొనసాగించడం వంటి సమస్యలపై పార్లమెంట్‌లో ప్రస్తావించకపోవడం పట్ల రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అసమర్ధ తీరుకు నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని చూడాల్సిన బాధ్యత రాష్ట్ర బీజేపీ నాయకత్వానికి మరీ ముఖ్యమంగా ఉత్తరాంధ్ర నాయకులకు ఉన్న ఏమి పట్టనట్లు వ్యవహరించడం సిగ్గుసేటని రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభించాడానికి రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఇవ్వలేదని మంత్రి పార్లమెంట్‌లో రైల్వే చీకటి మిత్రులని విరిద్దరూ ఆంధ్రప్రదేశ్ కితీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్ అచ్చుతరావు మాట్లాడుతూ ఆది నుంచి ఆంధ్రప్రదేశ్‌కి అన్నీ విధాల అన్యాయం జరుగుతున్న ఇది ఎమిటని ప్రశ్నించలేని దుస్థితిలో ప్రభుత్వం ప్రతిపక్షాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రానున్న ఎన్నికలల్లో వైసీపీ, టీడీపీ .జనసేన, బీజేపీ లకు తగిన గుణపాఠం చెప్పిందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు. ఇప్పటికైనా జోన్ కార్యకలాపల పై స్పష్టమైన విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్‌చేసారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు ఎస్‌కె.రహమాన్, కసిరెడ్డి సత్యనారాయణ, పి.చంద్రశేఖర్, ఎం.మన్మధరావు, సిఎస్.క్షోరపాల్‌రెడ్డి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎండిబేగం, ఎ.దేముడమ్మ, బి.పుష్పలత.జి.కాసులరెడ్డి, ఎన్.నాగభూషణం, పడాల గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## 10నిమిషాల్లో గెలాక్సీ ఎస్ 24 సిరీస్ ఫోన్‌ల డెలివరీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

భారత దేశంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీ అయిన శాంసంగ్ భారతదేశంలో ఇటీవల విడుదల చేసిన గెలాక్సీ ఎస్ 24 సిరీస్‌ని అందించడడానికి క్విక్ కామర్స్ ప్లాట్‌ఫారమ్ బ్లింకిట్‌తో భాగస్వామ్యం చేసుకున్నట్టు ప్రకటించింది. ఢిల్లీ ఎన్సీఆర్ బెంగళూరు ముంబైలోని కస్టమర్‌లు గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా గెలాక్సీ ఎస్ 24 ప్లస్ గెలాక్సీ ఎస్ 24స్మార్ట్‌ఫోన్‌లను బ్లింకిట్ ఆర్డర్ చేయవచ్చునని 10నిమిషాలోపు ఫోన్ డెలివరీ పొందవచ్చునని ప్రతినిధి వెల్లడించారు. బ్లింకిట్ లో సిరీస్ ని కొనుగోలుచేసే కస్టమర్‌లు హెచ్‌డీ ఎఫ్ సీ బ్యాంక్ క్రెడిట్ కార్డు ద్వారా కొనుగోలు చేసినట్లయితే రూ. 5వేల తక్షణ క్యాష్‌బ్యాక్‌ను పొందవచ్చునని భారతదేశంలో తన ఫ్లాగ్ షిప్ ఎస్ 24 సిరీస్‌కు ఉన్నభారీ డిమాండ్‌ను తీర్చడానికి బ్లింకిట్‌తో భాగస్వామ్యం సహాయం చేసు_ంది శాంసంగ్ గెలాక్సీ ఎస్ 24 సిరీష్ కోసం రికార్డు ప్రీపీ బుకింగ్‌లను పొందిందని చెప్పారు.

## నేడు అల్లూరి హాల్లో సినీ సంగీత విభావరి

జగదాంబ, జనవరి 2,ప్రభాతవార్త

శ్రీదేవి మహానటి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీ సాయంత్రం 5.45 గంటలకు డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రం మెయిన్‌హాల్లో 'ప్రేమ మందిరం' పేరిట సినీ సంగీత విభావరిని ఘనంగా నిర్వహించనున్నట్టు సంస్థ వ్యవస్థాపకుడు జిఎంఆర్ నెహ్రూ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సినీ సంగీత విభావరిలో నగరానికి చెందిన పలువురు గాయనీ, గాయకులు పాల్గొని సినీ గీతాలను ఆలపిస్తారని , కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.

## వైసిపి ప్రభుత్వంతోనే అభివృద్ధి ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. శుక్రవారం ఎస్.కోటలోని మండల పరిషత్ నిధులతో గాంధీ పార్క్ అభివృద్ధి పనులకు అలాగే గ్రామ పంచాయతీకి సంబందించి 15వ ఆర్థిక సంఘం నిధులతో పుణ్యగిరి రోడ్డులో కాలువ నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ రఘురాజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి సుధారాజు, ఎస .కోట సర్పంచ్ సంతోష్‌కుమార్, పలువురు వైసిపి నాయకులు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల ద్వారా పురుగు మందుల పంపిణీ

బలిజిపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మండలంలో పెదమాయవలస రైతుభరోసా కేంద్ర పరిధిలో చాకరాపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయాధికారి డాక్టర్ కంబం రాబర్ట్‌పాల్ సమక్షంలో పురుగుల మందులు రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఇదివరకు రైతుభరోసా కేంద్రాల్లో విత్తనాలు, ఎరువులు రైతులకు అందించడం జరుగుతుందని. వీటితో పాట ప్రస్తుతం పురుగు మందులు కూడా రైతులకు అందజేయడం జరుగుతుంది. ముందుస్తుగా రైతులకు ఏ పంటలకు ఏ రకమైన తెగులు పురుగు మందులు అవసరమో గుర్తించి ఆ మందులు పూర్తి ఖరీదును రైతు భరోసా కేంద్రం ద్వారా ఏపి సీడ్స్ వారికి నగదు సేవా జమచేసి ఇండెంట్ పెట్టడం జరుగుతుందనిఈ ఇండెంట్‌లో పెట్టిన పురుగు, తెగులు మందులను మన గ్రామోర్ సెంటర్ ద్వారా రైతులకు అందజేయం జరుగుతుంది. ఈ కార్యమంలో రైతులు, సర్పంచ్ కురిటి మోహన్, మండల వ్యవసాయాధికారి శ్రావన్‌కుమార్, నాయుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు చోడవరపు కామేష్, కోరమండల కంపెనీ ఎంప్లాయి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ బాద్యతలు చేపట్టిన ఎంపిడిఓ

బలిజిపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



స్థానిక ఎంపిడిఓగా ఎస్.రమేష్‌నాయుడు శుక్రవారం పదవీ బాద్యతలు చేపట్టారు. స్థానిక సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈయన పలాస కార్యాలయంలో పనిచేస్తూ వృత్తిరీత్యా బలిజిపేట మండలానికి బదిలీ కావడంతో అందరూ ఘనస్వాగతం పలికారు. ఇక్కడ ఉన్న ఎంపిడివో విజయలక్ష్మి బదిలీపై వేరే చోటకి నియమితులయ్యారు. ఏవో బానుమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసరా కార్యక్రమంలో చెక్కులు పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం

మెంటాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



మండలంలో అమరాయవలస, కైలాం గ్రామాల్లో నాలుగో విడత ఆసరా కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర హాజరై ప్రసంగించారు. 8587 మంది అక్కచెల్లమ్మలకు 16 కోట్ల రూపాయలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మండలంలో 787 పొదుపు సంఘాలకు అప్పు లేదన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో చేసిన హామీలను నవరత్నాల రూపంలో అడిన మాట తప్పకుండా ప్రతీ ఒక్క హామీని నెరవేరుస్తూ వచ్చారని వేదికపై మాట్లాడారు. చంద్రబాబునాయుడు అధికారం వస్తే ఇంటికోక ఉద్యోగం రైతులకు రుణమాఫీ అని చెప్పే మామాటలతో అధికారం చేపట్టిన తరువాత ప్రజలను గాలికి వదలి తన కొడుకు మాత్రం మూడు శాఖల మంత్రి పదివిని ఇచ్చిన ఘనత చంద్రాబునాయుడుదేనని ఎద్దేవా చేశారు. చంద్రబాబు పవన్ కల్యాణ్ ప్యాకేజి స్టార్ అన్నారు. వీధులంట తిరిగి వేషగాళ్లని దగ్గరకు వచ్చిన టీడీపీ కార్యకర్తలను నాయకులు నమ్మోద్దని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి పథకాలు చేర్చడంలో వైసిపి ప్రభుత్వం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని అలాగే రాష్ట్రంలో కూడా ప్రథమ స్థానంలో ఉందని ప్రజల క్షేమం కోరే ఈ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో 175 సీట్లు గెలిపించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాబిషేకం చేసి కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, మండల అద్యఓఉడు రాయిపిల్లి రామారావు, సచివాలయ కన్వీనర్ కనిమెరక తిరునాధరావు, వైస్ ఎంపిపి సారికేశ్వరరావు, పి.దుర్గ మండలంలో జడ్పీటీసీ అధికారి ప్రతినిధి రత్నాకర్, వైసిపి సీనియర్ నాయకుడు రాజప్పలనాయుడు, ఎంపిడిసిలు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు మహిళల క్రికెట్ జట్టు

గజపతినగరం,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త





జిల్లా స్థాయి 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీల్లో గజపతినగరంనియోజక వర్గ మహిళల జట్టు క్రికెట్ పోటీల్లో ప్రథమ విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయింది. అలాగే జిల్లా స్థాయి పురుషుల బాడ్మింటన్ పోటీల్లో గజపతినగరం జట్టు విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయింది. మహిళల విభాగంలో జరిగిన బాడి మ్మంటన్ పోటీల్లో మెంటాడ జట్టు ద్వితీయ స్థానం సాధించారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులను పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు,వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

## హోదాతోనే రాష్ట్రాభివృద్ధి

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త




ప్రత్యేకహోదాతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరగడ రమేష్‌కుమార్ అన్నారు. హోదా సాదనలో అటు తెలుగుదేశం పార్టీ, ఇటు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలు విఫలమయ్యాయని దుయ్యబట్టారు. ఈ ఇరు పార్టీలకు వ్యక్తిగత స్వలాభం కోసం రాష్ట్ర హక్కును తాకట్టు పెట్టడం దారుణమన్నారు. డిల్లీలో షర్మిల చేపట్టిన దర్నాలో విజయనగరం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన ఒక ప్రకటన కూడా విడుదల చేశారు. ఆ ప్రకటనలో డిల్లీలో చేపట్టిన దర్నాతో రాష్ట్ర ప్రజల్లో హోదా కోసం కదలిక రానుందన్నారు. వాస్తవానికి హోదా వచ్చినట్లయితే రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వచ్చేవని పేర్కొన్నారు. అంతేకాకుండా ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్యాకేజిని ఇస్తామన్న హామీని సాధించలేకపోయామన్నారు. రాష్ట్రం పట్ల నిర్లక్ష్యం భావంతో పని చేసిన ఈ పార్టీలను ప్రజలు ఎందుకు విశ్వసిస్తున్నారని ప్రశ్నించారు. రానున్న కాలంలో హోదా డిమాండ్‌ని క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందుకు తీసుకెళుతున్నామన్నారు.

## బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



విజయనగరం పట్టణంలో 41,32 డివిజన్ ప్రాంతాలైన కంటోన్మెంట్, అంబేడ్కర్ కాలనీ, రెల్లివీధి, బజారువీధి, చాకలివీధి, ఎస్.సి కాలనీ, ముచ్చెరువుగట్టు, యాతవీధి గణేష్‌కాలనీ తదితర ప్రాంతాల్లో విజయనగరం నియోజకవర్గ ఇన్‌చార్జి పూసపాటి అదితి గజపతిరాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు ఆమె వివరించారు. రాష్ట్రాన్ని కాపాడాలంటే తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం ఏర్పడాలని అందుకు ప్రజలు సహకరించాలన్నారు. దేశంలో మొదటిసారి సంక్షేమ పాలన అందించింది తెలుగుదేశం ప్రభుత్వం అన్న నందమూరి ఎన్టీరామారావు గారేనన్నారు. తదుపరి నారాచంద్రబాబునాయుడు సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళారన్నారు. మహిళలకు డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేయించి వారి స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించారని, యువత బంగారు భవిష్యత్‌కు బాటలు వేశారని అన్నారు. ప్రస్తుతం వైకాపా ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి కనీసం ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వలేని స్థితికి తెచ్చిందని, ఇప్పుడు రాష్ట్రానికి నారా చంద్రబాబునాయుడు నాయకత్వం కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయనగరం యూత్‌పౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మానవసేవే మాధవ సేవ అనే లక్ష్యంతో యూత్ పౌండేషన్ పని చేస్తుందని విజయనగరం యూత్ పౌండేషన్ అధ్యక్షుడు షేక్ ఇల్తామస్ పేర్కొన్నారు. శుక్రవారం డెంకాడ మండలం గుణుపూరు పేట గ్రామంలో విజయనగరం యూత్ పౌండేషన్ ఆధ్వర్యంలో అత్యవసర రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. జిల్లాలో రక్తనిల్వలు కొరత కారణంగా, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలు, గర్భిణీస్త్రీల కోసం ఈ రక్తదాన శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రతీ ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన అందరూ రక్తదానం చేయవచ్చునన్నారు. ఈ రక్తదాన శిబిరంలో 53 మంది యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. రక్తదానం వలన ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చునని తెలియజేశారు. ఈ రక్తదానంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్ పౌండేషన్ సభ్యులు అశోక్, సాయి, రాయల్‌క్యాప్ శరత్, రాము, రఘు, విజయ్, కల్యాణ్, పుణ్యవంతుల శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం అపహాస్యం!

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



చండీగర్ మేయర్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైందని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దయానంద్ అన్నారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చండీగర్ మున్సిపల్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ కూటమి అత్యధిక స్థానాలు గెలుచుకుందన్నారు. మేయర్‌గా ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి ఎన్నిక కావడం లాంఛనమే అయినప్పటికీ కుట్రపూరితంగా మేయర్ ఎన్నికను రెండుసార్లు వాయిదా వేయించి చివరకు బిజెపి అభ్యర్థిని మేయర్‌గా ప్రొసైడింగ్ అధికారి ప్రకటించడం ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమేనన్నారు. బిజెపి ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పట్ల గాని ఎటువంటి గౌరవం లేదని మరోసారి నిరూపితమైందన్నారు. రానున్న రోజుల్లో భారతీయ జనతాపార్టీకి ప్రజలంతా తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అనిల్, తిప్పాన కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ కమిషనర్‌గా ఎం.మల్లయ్యనాయుడు

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్‌గా ఎం.మల్లయ్యనాయుడు పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈయన విశాఖపట్నం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. గురువారం ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ పైడితల్లమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కార్యాలయాన్ని చేరుకుని పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, తోటి సిబ్బంది సహాయసహకారాలతో పట్టణాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానన్నారు. గతంలో ఇక్కడే అసిస్టెంట్ కమిషనర్‌గా పని చేసినందువల్ల పట్టణంపై పూర్తి అవగాహన ఉందన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, మేయర్ విజయలక్ష్మి, కార్పొరేటర్ల సూచనలు, సలహాలతో నగరాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా నగరపాలక సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలిచ్చి అభినందనలు తెలియజేశారు.

## సాలూరు నూతన ఎంపిడిఓగా ఫణీంద్ర కుమార్

సాలూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మండల ప్రజాపరిషత్ డెవలప్‌మెంటు అధికారిగా శుక్రవారం ఉదయం ఎంపిడిఓ కార్యాలయంలో ఫణీంద్ర కుమార్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన శ్రీకాకుళ: జిల్లా టెక్కిల నియోజకవర్గంలో ఉన్న కోటబొమ్మాలి నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. సాలూరు మండలంలో ఉన్న సమస్యల పరిష్కారంపై దృష్టి పెడతానని తెలిపారు. కొత్తగా నియమితులైన ఎంపిడిఓ ఫణీంద్ర కుమార్‌కు స్థానిక ఎండిఓ కార్యాలయం సిబ్బంది పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ జి.పార్వతి, ఎంపిడి రెడ్డి సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## తహశీల్దార్ చంద్రశేఖర్ బాద్యతలు

కొత్తవలస, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



కొత్తవలస తహశీల్దార్‌గా సి.హెచ్.చంద్రశేఖర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఈయన అనకాపల్లి ఆర్డీఓ కార్యాలయంలో ఆడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా చేస్తూ కొత్తవలస మండలానికి బదిలీపై వచ్చారు. మూడు సంవత్సరాలు ఒక్క చోట పని చేసేవారిని స్థాన చలనం చేయాలని ఎన్నికలు కమిషన్ సూచనల మేరకు బదిలీలు పర్వం కొనసాగుతుంది. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు కలుపుకుంటూ అభివృద్ధికి ముందుకెళ్తనని ఆయన తెలిపారు.

## గిరిజన గ్రామంలో వైద్య తనిఖీలు

పాచిపెంట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ఎఫ్‌డిపి కార్యక్రమంలో భాగంగా మండలంలో వైద్యాధికారి రవిచంద్ర ఆధ్వర్యంలో కోనమబందవలస గిరిజన గ్రామంలో శుక్రవారం అంగన్వాడీ కేంద్రం, మండల పరషత్ పాఠశాలలో పిల్లలకు తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆదివారం మినహాయించి మండలంలో ప్రతి గ్రామంలో నిర్వహించినట్లు వైద్యాధికారి తెలిపారు. అలాగే గ్రామాల్లో వృద్దులు దీర్ఘకాలంగా బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు అవసరం మేరకు వారి ఇంటికి వెళ్ళి వైద్య సేవలు కూడా అందించినట్లు ఆయన తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు రక్తహీనత లేకుండా పౌష్టికాహారం అందిస్తూ వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి సరిపడా ఆహారం అందించాలని అంగన్వాడీ కార్యకర్తకు ఆయన సూచన సలహాలు ఇచ్చినట్లు తెలిపారు. అలాగే అంగన్వాడీ కేంద్రం పాఠశాల పరిసర ప్రాంతాల్లో పరిశు భ్రంగా ఉంచి ఏ విధమైన రోగాల వారిని పడకుండా చూసుకోవాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈయన వెంట ఎమ్ఎల్‌హెచ్‌సి, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## మాకు మంచినీటి కొళాయిలు వేయాలి

పార్వతీపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మా వీధులకు కూడా వెంటనే మంచి నీటి కొళాయిలు వేయాలని నర్సిపురం గ్రామస్తులు గొట్టాపు వెంకట రమణ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలోనే ఈవోపిఆర్‌డి కార్యాలయానికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము కూడా సకాలంలోనే పన్నులు చెల్లిస్తున్నామని తాము కూడా మంచి నీటి కొళాయిలకు అర్హులమేనన్నారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ఇంటింటికి కొళాయిలు వేయటం ఎంతవరకు సబబు అని అన్నారు. ఈ విషయంపై పంచాయతీ అధికారులను నిలదీయగా మీ సాంక్షన్ కాలేదని అంటున్నారని ఇది ఎంతవరకు సమంజసమని తాము కూడా సకాలంలో పంచాయతీకి పన్నులు కడుతున్నామని తాము ఈ పంచాయతీలోని నివసిస్తున్నామని చెప్పిన మీ వీధులకు మాత్రం నిధులు మంజూరు కాలేదనడం ఎంతవరకు నిజమన్నారు. కాబట్టి అధికారులు ఈ విషయంపై స్పందించి కుమ్మరవీధి, చాకలివీధి, మగ్గివీధి, రాగూర్ వీధిలకు మంచినీటి కొళాయిలను వెంటనే వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటనాయుడు, అధిక సంఖ్యలో నర్సిపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ విధ్యాధికారికి ఘన సత్కారం

గరివిడి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



జిల్లాస్థాయి ఉత్తమ విద్యాశాఖాధికారిగా అవార్డు పొందిన గరివిడి మండల విద్యాశాఖాధికారి పి. రామారవాఉకి శుక్రవారం సాయంత్రం గరివిడలో ఘన సత్కారం చేశారు. మండలంలో గల యుటిఎఫ్, ఎపిటిఎఫ్, పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘాలు నేతృత్వంలో జరిగిన సత్కార కార్యక్రమంల ఉపాధ్యాయ సంఘాలు తరపున జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఎంపిపి మీసాల విశ్వేశ్వరరావు, ఎంఇఒ రామారావుకి దుశ్శాలువ కప్పి సత్కరించి సేవలను కొనియాడారు. గరివిడి కీర్తిని చాటిచెప్పిన రామారావు సేవలు నిరుపమానమని వక్తలన్నారు. తమకు జరిగిన సన్మానానికి ఉత్తమ అధికారి రామారావు కృతజ్ఞతలు తెలిపారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## బెల్లం ఊట ధ్వంసం నాటుసారా స్వాధీనం

సాలూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మండలంలోని నేరళ్లవలస గ్రామం వద్ద బెల్లం ఊట ధ్వంసం చేసి నాటుసారాను స్వాదీనం చేసుకున్నామని రూరల్ ఎస్ఐ ఎం.వెంకటరమణ స్థానిక విలేకర్లకు తెలిపారు. శుక్రవారం ఆయన చరవాణి వాట్సప్ ద్వారా అందించిన వివరాల ప్రకారం నేరెళ్లవలస గ్రామం సరిహద్దులో నాటుసారా తయారు చేస్తున్నారని సమాచారం వచ్చిందని వెంటనే ఆ గ్రామానికి సిబ్బందితో చేరుకుని నాటుసారా తయారు చేస్తున్న కేంద్రాలను గుర్తించి దాడులు నిర్వహించనున్నారు. అందులో భాగంగా సారా తయారీకి ఉపయోగించిన 4,200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామని అలాగే 40 లీటర్ల నాటుసారాను స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## సుజల స్రవంతి భూ నిర్వాసితుల సదస్సులో మాజీ ఎమ్మెల్యే

శృంగవరపుకోట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త




మండల పరిధిలో తాటిపూడి గ్రామంలో శివాలయం వద్ద సుజల స్రవంతి భూ నిర్వాసితుల సదస్సులో నిపుణుల కమిటీతో ఎలైన్మెంట్స్‌ను మార్పు చేసి కాలువను నిర్మించాలని 2013 చట్టం ప్రకారం భూసేకరణ చేయాలని ప్రదాన డిమాండ్‌లతో కూడిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి భూ నిర్వాసితుల కమిటీ, ఏపీ రైతే సంఘం నాయకులు వారు శుక్రవారం తాటిపూడిలో నిర్వహించిన సుజల స్రవంతి భూ నిర్వాసితుల సదస్సులో ఎస్‌కోట టీడీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి భూ నిర్వాసితుల కమిటీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ప్రతిపాదించిన ప్రదాన డిమాండ్‌లకు తాటిపూడి కాలువ నిర్మాణానికి తెలుగుదేశంపార్టీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి భూ నిర్వాసితుల కమిటీ ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు, ఏపీ రైతు సంఘం జల్లా సహాయ కార్యదరిశ మద్దిల రమణ, సీపిఎం కన్వీనర్ చల్లా జగన్, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాల్లో ఎమ్మెల్యే, ఎంపి

రామభద్రపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మహిళా సాధికారత లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, ఎం.పి బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం రామభద్రపురం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వైసిపి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాడునిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాలుగున్నర ఏళ్ళ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2014 ఎన్నికల్లో డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీ చేస్తానని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలను నిలువునా మోసం చేశారని ఆరోపించారు. 2019 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సిపి అధికారంలోకి రాగానే మహిళలకు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని హామీ ఇచ్చిన మాటకు కట్టుబడి నాలుగు విడతలుగా మహిళా డ్వాక్రా రుణాలను మాఫీ చేశారన్నారు. ఆయన చేతుల మీదుగా డ్వాక్రా మహిళలకు నమూనా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, వైస్ ఎంపిపిలు బెల్లాన ప్రసాద్, పెంకి శేఖర్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర రాయలు, మండల పార్టీ అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మునాయుడు, మండల జెసిఎస్ కన్వీనర్ చింతల సింహచలం, మండల యువత అధ్యక్షుడు పత్తి గుళ్ల ఏనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు మోడల్ స్కూల్ మహిళలు ఎంపిక

దత్తిరాజేరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



దత్తిరాజేరు ఆడుదాం ఆంధ్రా నిర్వహించే క్రీడ పోటీల్లో జిల్లాస్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయిలో నిర్వహించే క్రికెట్ క్రీడా పోటీలకు షికారు గంజి మోడల్ స్కూల్ అమ్మాయిలు పాల్గొంటారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మి తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఐదో తేదీన విశాఖపట్నం జరిగే క్రీడల్లో పోటీల్లో పాల్గొంటారన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడా మహిళలకు మూడవ తేదీన జిల్లా కేంద్రంలో బహుమతులు ప్రదానం చేశారు. గెలుపొందిన క్రీడాకారులని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, సర్పంచ్ సుంకరి వెంకటరమణ, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

## ప్రజా సేవ చేసేందుకే టీడీపీలోకి

మక్కువ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



సాలూరు నియోజకవర్గం తరపున తెలుగుదేశం పార్టీ టిక్కెట్టు ఆశిస్తూ ఉపాధ్యాయ వృత్తిని వదులుకుని వచ్చానని అందరి ఆశీస్సులు నాకు కావాలని ముజూరు తేజోవతి మండల కేంద్రంలోని శుక్రవారం మండల మాజీ ప్రెసిడెంట్ పెంట తిరుపతిరావు ఆధ్వర్యంలో టీడీపీ సర్పంచ్‌లు నాయకులు వృత్తి చాలా సర్వీసు ఉన్నప్పటికీ వదులుకుని ప్రజాసేవ చేయడానికి వృత్తిని వదులుకున్నానని పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తిరుపతిరావు నేతృత్వంలో కార్యక్రమాల్లో పాల్గొంటున్నానన్నారు. పార్టీ టికెట్టు ఇచ్చిన ఇవ్వకపోయిన పార్టీ కోసం తాను పని చేస్తానన్నారు. పార్టీ శ్రేణులు అందరూ పార్టీకి తనకు సహకరించాలన్నారు.

## నూతన తహశీల్దార్‌గా సి.హెచ్.వి.రమేష్

గజపతినగరం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



గజపతినగరం నూతన తహశీల్దార్‌గా సి.హెచ్.వి.రమేష్ శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈయన విశాఖపట్నం జిల్లా బీమిలి తహశీల్దార్‌గా పనిచేసి, బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేసిన అరుణకుమారి బదిలీపై అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండల తహశీల్దార్‌గా వెళ్ళారు తహశీల్దార్ రమేష్‌ను కార్యాలయ సిబ్బంది విఆర్‌ఓలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఏపి స్టేట్ జనరల్ సెక్రటరీగా వి.జగదీష్

పార్వతీపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఏపి స్టేట్ జనరల్ సెక్రటరీగా వి.జగదీష్ నియమితులయ్యారు. ఈయన మన్యం జిల్లా వీరఘట్టం మండలం తలవరం గ్రామానికి చెందిన వ్యక్తి ఈయన గతంలో ఉత్తరాంధ్ర హ్యూమన్ రైట్స్‌ఎసిడెంట్‌ఆ చేసిన సేవలు ఈ గౌరవం లభించంది. నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ముజాహిద్ ఈ నియామక పత్రాలు అందజేశారు.

## ఇండియా స్టోన్ మార్ట్ 2024లో ఈఎల్‌జీఐ

టెక్కలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ప్రపంచంలో ప్రముఖ ఎయిర్ కంప్రెసర్ ఉత్పత్తిదారులలో ఒకటైన ఈఎల్‌జీఐ ఎక్విప్‌మెంట్స్ పీజీ 550-215 అనే సరికొత్త ట్రాలీ మౌంటెడ్ పోర్టబుల్ స్క్రూ ఎయిర్ కంప్రెసర్‌ను ఆవిష్కరించింది. రాజస్థాన్‌లోని జైపూర్ ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్ (జెఈసీసీ)లో జరుగుతున్న ఇండియా స్టోన్ మార్ట్ 2024 12వ ఎడిషన్‌లో దీన్ని పరిచయం చేసింది. అవుట్‌డోర్ మెషినరీ ఏరియా బిలోని ఈఎల్‌జీఐ బూత్ 6వద్ద మైనింగ్ పరిశ్రమ కోసం ఈఎల్‌జీఐ వారి విద్యుత్ ఆధారిత పీజీ 110 ఈ, పీజీ55 ఈ, పీజీ 75 ఈ పోర్టబుల్ ఎయిర్ కంప్రెషనర్లను కూడా ప్రదర్శించారు. ఇంటర్నేషనల్ స్టోన్ ఇండస్ట్రీ ట్రేడ్ ఫెయిర్ 2024 ఎడిషన్‌కు ప్రపంచ వ్యాప్తంగా రాతి పరిశ్రమ నుంచి 30వేలు మందికి పైగా సందర్శకులు, కీలక నిర్ణయాలు తీసుకునేవారు హాజరవుతారని భావిస్తున్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన పీజీ 550-215 నిర్మాణ, మైనింగ్ రంగాల్లో వినియోగదారులకు మెరుగైన పనితీరు, విశ్వసనీయత, డ్రిల్లర్ అనుకూల కార్యకలాపాలకు వీలుగా ఉంటుంది. కంప్రెసర్ 3 దశల ఎయిర్ ఫిల్టరేషన్ సిస్టమ్ సరైన పనితీరును అందిస్తుంది. ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ ప్యానెల్ మెరుగైన భద్రత, విశ్వసనీయత, డ్రిల్లర్ అనుకూల కార్యకలాపాలకు వీలుగా ఉంటుంది.

## కొండలను వదలని ఘనులు

### సంగమయ్య సన్నిధిలో యథేచ్ఛగా కంకర తరలింపు



ఆముదాలవలస, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

అధికార పార్టీ నాయకుల అండతో అక్రమార్కులు పెట్రేగిపోతున్నారు. అనుమతులు లేకుండా పచ్చని కొండలను పిండి చేస్తున్నారు. చెట్లను అడ్డుగోలుగా నరికేస్తున్నారు. ప్రస్తుతం కంకరకు డిమాండ్ ఉండడంతో అంతా మా ఇష్టం అనే రీతిలో దందాకు పాల్పడుతున్నారు. ట్రాక్టర్ లోడు 2వేలు నుంచి 2500 వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. పైలాడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 183లో 230 ఎకరాలకు పైగా కొండ ఉంది. కొందరికి స్థానిక ప్రజాప్రతినిధులు దందాకు సహకరిస్తున్నారు. అధికారులకు తెలిసినా చర్యలు తీసుకోకుండా మిన్నకుండిపోతుండడంతో విమర్శలు వస్తున్నాయి. ఈ కొండను సంగమేశ్వర స్వామి కొండ అని పిలుస్తారు. ఈ కొండ చుట్టు గాజుల కొల్లివలస, ఆర్ఆర్‌కాలనీ, బిట్టివలస, సైలాడ, కుమ్మరిపేట గ్రామాలకు అనుసరించి కొండ ఉంది. ఈ కొండ పరిసర ప్రాంతం మొత్తం ఒక ప్రక్క ఎ ర్ర కొండ, మరోపక్క నల్లకొండగా పిలుస్తారు. ఈ రెండు కొండలకు ఎటువంటి అనుమతులు లేకుండా కొంత మంది అధికార పార్టీ నాయకులే గుత్తేదారులుగా అవతారమెత్తి రెరండు కొండలను గుట్టువప్పుడు కాకుండా కంకర తవ్వించి విక్రయిస్తున్నారు. కొండకు నలువైపులా పలు గ్రామాలు ఉన్నాయి. అన్ని చోట్ల నుంచి మట్టి, కంకర, రాళ్ల అక్రమంగా తరలిస్తున్నారు. ఈ కొండ నుంచి నియోజకవర్గ నలుమూలల నుంచి ఇక్కడ కంకర అవసరాలకు కోసం వస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు సమాచారమిచ్చే సచివాలయ వాలంటీర్లు, అలాగే కొండకు కూతవేటు దూరంలో ఉన సచివాలయ వ్యవస్థ అక్కడే ఉండడంతో ఏమీ చేయలేని నిస్సహాస్థితిలో ఉంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఇక్కడ కంకరను అక్రమంగా తరలించుకుపోతున్నా అక్రమదారులపై కొరడా ఝుళిపించాలని పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## 4న ఆపోటా సమావేశం

కంచిలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

కంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (ఆపోటా) సర్వసాధారణ సమావేశం నిర్వహించబడుతుందని ఆపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దొళాయి తెలిపారు. ఈ సమావేశంలో ఆపోటా నూతన కార్యవర్గం ఎన్నిక జరుగుతుందని, అలాగే ఒడియా విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యలపై చర్చ జరుగుతుందని తెలిపారు. కావున జిల్లాలో ఆపోటా మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు, ఒడియా ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు.

## ఆదర్శ విద్యార్థుల పారిశ్రామిక పర్యటన

పాతపట్నం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



పాతపట్నం ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్మీడియెట్ విద్యార్థులు ఒకేషనల్ శిక్షణలో భాగంగా శుక్రవారం పారిశ్రామిక సందర్శనకు వెళ్లారు. ఒకేషనల్ శిక్షకులు ఎస్.రాంప్రసాద్, వై.నరేష్, కంప్యూటర్ శిక్షకులు తేజేష్ ఆధ్వర్యంలో పాతపట్నంలోని మారుతి సుజుకి ఆటో మొబైల్ వర్క్‌షాప్‌ను సందరి ్శంచారు. వర్క్‌షాప్ ప్రతినిధులు విద్యార్థులకు కార్ల విడిభాగాలు, ఇంజన్ పనితీరు, వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఆటోమొబైల్ కోర్సు శిక్షణలో భాగంగా ఈ సందర్శన చేసినట్లు ప్రిన్సిపాల్ రత్నకుమారి తెలిపారు.

## దశాబ్దాల కల జగనన్నతో నెరవేరింది

### బి.గోపాలపురం కాజ్‌వేపై వైసీపీ నాయకులు వెల్లడి



పాతపట్నం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండలంలో గంగువాడ పంచాయతీ బి.గోపాలపురం వద్ద కాజ్‌వే ఈ ప్రాంతం వారి దశాబ్దాలకల అని పాతపట్నం వైసీపీ నాయకులు వ్యక్తం చేశారు. బి.గోపాలపురం వద్ద కాజ్‌వే నిర్మాణం కానున్న ప్రాంతాన్ని శుక్రవారం పరిశీలించారు. జిల్లా మినరల్ ఫౌండేషన్ నిధుల నుంచి 40లక్షల రూపాయలు మంజూరుచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి విశేష కృషి చేసి నిధులు మంజూరు చేయించిన పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతికి మండల వైసీపీ నాయకులు మరియు గంగువాడ పంచాయతీకి చెందిన ప్రజలు, వైసీపీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ కాజ్‌వే లేకపోవడం వల్ల వర్షాకాలంలో కృష్ణసాగరం నీరు వరదలు రావడంతో ఈ ప్రాంతంలో జనజీవనం స్తంభించిపోయేదని ఇప్పుడు ఎంతో ఆనందంగా ఉందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కాజ్‌వే నిర్మాణం కానున్న ప్రాంతాన్ని పరిపాలించిన నాయకుల్లో పిఎసిఎస్ అధ్యక్షులు ఎం.శ్యామసుందరరావు, మండల పార్టీ అధ్యక్షులు సవిరిగాన ప్రదీప్, ఎంపిపి దొర సావిత్రమ్మ, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, జెఎస్‌సి కన్వీనర్ ఏనుగుతల సూర్యం, వైసీపీ విభాగ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గురాడి అప్పన్న, మండల యువజన విభాగం అధ్యక్షుడు గోకవలస రాము, సర్పంచ్‌లు పనుకు మోహనరావు, చవితి కమల, వైస్ సర్పంచ్ పోతల శ్రీనివాసరావు, సిహెచ్ సి డైరెక్టర్లు మజ్జి వరదరాజు, సచివాలయ కన్వీనర్లు టంకాల ఢిల్లేశ్వరరావు, పడాల రంజిత్‌కుమార్, బెజ్జిపల్లి శ్రీధర్, పిఎసిఎస్ డైరెక్టర్ బట్టి సూర్యనారాయణ, లక్ష్మణరావు, చంటి, నూకయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వడ్డివాడ రైల్వే గేటు వద్ద ట్రాక్ పనులు

### 6 గంటల పాటు నిలిచిపోయిన రాకపోకలు ఇబ్బందులలో వాహన చోదకులు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం వడ్డివాడ రైల్వేగేటు వద్ద ముందస్తు సమాచారం లేకుండా రైల్వేట్రాక్ పనులు నిర్వహించడంతో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి మార్గంలో రూటులో సుమారు 6 గంటల పాటు రాకపోకలు నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణీకులు ఇలా ఇబ్బందులు పడ్డారు. రైల్వేట్రాక్ మరమ్మతులు జరుగతాయని తెలియకపోవడంతో సుదూరం నుంచి పోలాకి, బోరుభద్ర వెళ్లాల్సిన వాహన చోదకులు వెళ్లేందుకు అవకాశం లేక చుట్టుతిరిగి వెళ్లాల్సి వచ్చింది. అలాగే ఈ రూటులో బస్సులు, ఆటోలలో తిరగకపోవడంతో ప్రయాణీకులు తీవ్ర అవస్థలు పడ్డారు. పాఠశాలలకు వెళ్లాల్సిన ఉపాధ్యాయులు కాకరాపల్లి, రైల్వేగేటు, కోటబొమ్మాళి రైల్వేస్టేషన్ గేట్ మీదుగా చుట్టు తిరిగి వెనక్కి వెళ్లిపోయారు. మరికొందరు ప్రయాణీకులు వెనక్కి వెళ్లలేక గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది.

## సిమెంట్ రోడ్డు నిర్మాణం



కంచిలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండలం పెద్దశ్రీరాంపురం పంచాయతీలోని శ్రీరామలింగేశ్వర గుడి దారి దగ్గర నుంచి సిందుపోలమ్మ అమ్మవారి గుడి దగ్గర తోట వరకు ఎంపీ రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే అశోక్‌ల సహకారంతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. రామారావు, విద్యా సాగర్ సంజీవరావు, రంగారావు, భుజంగరావు, బుద్దు సురేష్, జాని, సతీష్, సిద్దు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ విజయోత్సవ బైక్‌ర్యాలీ



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

జైశ్రీరామ్ విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ సంతబొమ్మాళి మండల టీం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం సంతబొమ్మాళి శ్రీరామాలయం నుంచి అయోధ్య శ్రీబాలరాముని ప్రాణప్రతిష్ట మహోత్సవం సందర్భంగా శ్రీరామ విజయోత్సవ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం భజరంగ్‌దళ్ సంయోజక్ రావాడ రాజశేఖర్ మాట్లాడుతూ అయోధ్య ఉద్యం అయోధ్య భవ్య మందిర నిర్మాణం కోసం అలాగే మండల స్థాయిలో జరగబోయే కార్యక్రమాలు కోసం వివరించారు. అలాగే విశ్వహిందూ పరిషత్ జిల్లా ధర్మ ప్రసార ప్రముఖ్ సురప్పడు మాట్లాడుతూ మత మార్పిడిలు వాటి వలన గ్రామాల్లో జరిగే ఇబ్బందులు కోసం వివరించారు. ఈ శ్రీరామ శోభాయాత్ర సంతబొమ్మాళి, నవరపేట, వల్లేవలస, వడ్డివాడ, బోరుభద్ర, శ్రీకృష్ణాపురం, పాలతలగాం, ఉదయపురం, కొల్లిపాడు, మరువాడ మీదుగా చొక్కారవానిపేట శ్రీవేణుగోపాలస్వామి దేవాలయం వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు వెంకటరమణశర్మ, అధ్యక్షులు రాజశేఖర్, ఉపాధ్యాయులు రట్టి పెరుమాళ్లు, కార్యదర్శి చొక్కార గణపతిస్వామి, గురుస్వామి పప్పురాజు, వడ్డివాడ శ్రీను, స్వామి, మాజీ సర్పంచ్ పక్కల ధర్మరాజు, మేఘవరం ఎంపీటీసీ సూరాడ రాజారావు, అడ్ల తేజారావు, నరసింహస్వామి, లబ్బ సన్యాసి, ఆనందస్వామి, భజరంగ్‌దళ్ శివారెడ్డి, గిరిరాజు, మండల విశ్వహిందూ పరిషత్ భజరంగ్‌దళ్ సభ్యులు మరియు హిందూ బంధువులు అన్ని గ్రామాల్లో మాతృమూర్తులు స్వామివారికి హారతులు, శోభాయాత్రను జయప్రదం చేయడం జరిగింది.

## నాడు నేడు బిల్లులు ఇవ్వలేదని స్కూల్‌కు తాళాలు

### పోలీసుల చొరవతో తాళాలు తీసివేత

ఆమదాలవలస, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ఆమదాలవలస మండలంలో వెదళ్లవలస ఉన్నత పాఠశాలలో గత కొన్ని రోజుల నుంచి హెచ్‌ఎంకు నాడునేడు పనులు చేస్తున ్న కాంట్రాక్టర్ మధ్య వర్గ విబేధాలు వల్ల పాఠశాలకు వచ్చే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటికి తోడు హెచ్‌ఎం బి.ఈశ్వరరావుకు ఉపాధ్యాయులు మధ్య గత కొన్ని రోజుల నుంచి వార్ జరుగుతుంది. వీటి వలన విద్యార్థులు చాలా ఇబ్బందులు పడవల్సి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని రోజుల క్రిందట అదనపు గదులు నిర్మాణ విషయంలో రాయితో పునాదులు నిర్మించకుండా కాంట్రాక్టర్ కట్టడంతో హెచ్‌ఎం ఈశ్వరరావు అభ్యంతరం తెలిపి పనులు నిలిపేశారు. అప్పటి నుంచి హెచ్‌ఎంకు పనులు చేయిస్తున్న గుత్తేదారుల మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. అప్పటి నుంచి హెచ్‌ఎంను టార్గెట్ చేస్తూ పలు విబేధాలు సృష్టిస్తున్నారని హెచ్‌ఎం ఈశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఉపాధ్యాయులు కూడా వచ్చి మధ్యలో వెళ్లిపోతున్నారని వారిని కట్టడి చేయడం వలన ఉపాధ్యాయులు విద్యార్థులను రెచ్చగొట్టి తనపై విబేధాలు సృష్టిస్తున్నారని హెచ్‌ఎం ఆరోపిస్తున్నారు. శుక్రవారం ఆ గ్రామానికి చెందిన వ్యక్తులు గేటుకు తాళాలు వేసిన వెంటనే హెచ్‌ఎం పోలీసులకు ఫోన్ చేసి విషయం చెప్పడంతో పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి తాళాలు తీసి విద్యార్థులు పాఠశాలలోనికి పంపించారు. ఈ విషయంపై హెచ్‌ఎం బుడుమూరు ఈశ్వరరావును వివరణ కోరగా పాఠశాలలో ఉన్న చెట్లును గ్రామస్తులు నరకడానికి వచ్చారని, పాఠవాలలో ఉన్న చెట్లును నరకడానికి వీలు లేదని చెప్పడంతో నా మీద కక్ష పెంచుకుని గ్రామ నాయకులతో పాటు ఉపాధ్యాయులను, విద్యార్థులను నాపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను క్రమశిక్షణ పద్ధతిలో ఉంచడం వల్ల నాపై ఇటీవల భౌతిక దాడులు కూడా చేశారని తెలిపారు. ఈ విషయంపై డీఈఓ, ఎంఈఓకు తెలిపానని వివరించారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత

ఆముదాలవలస, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



తొగరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా అందిస్తున్న ట్యాబ్‌లను వైకాపా మండల పార్టీ అధ్యక్షులు ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, గ్రామ సర్పంచ్ తమ్మినేని వాణిశ్రీ ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ కనిమెట్టరాఘవాచార్యులు, ప్రధానోపాధ్యాయులు ఎం.పోలినాయుడు, ఉపాధ్యాయులు పేడాడ కృష్ణారావు, బొడ్డేపల్లి సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జలుమూరు ఎస్సైగా మధుసూదనరావు



జలుమూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలీస్ శాఖలో భారీ స్థాయిలో బదిలీలు ప్రక్రియ కొనసాగింది. దీనిలో భాగంగా జలుమూరు ఎస్సై ఎస్.పారినాయుడు కాశీబుగ్గ ఎస్సై 1గా బదిలీపై వెళ్లారు. ఈ క్రమంలో ఎస్సైగా సంతబొమ్మాళి నుంచి జలుమూరు పోలీస్‌స్టేషన్‌కు కె.మధుసూదనరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యోగులకు సికెల్‌సెల్ ఎనీమియా పరీక్షలు



సీతంపేట,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

సీతంపేట ఐటిడిఎ కార్యాలయ సిబ ్బందికి సికెల్‌సెల్ ఎనీమియా పరీక్షలను నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ విజయపార్వతీ ఆధ్ వర్ యంలో వైద్యసిబ్బంది ఉద్యోగులకు రక్షపరీక్షలు చేపట్టారు. ఐటిడిఎ పీవో కల్పనకుమారి ఆదేశాల మేరకు 79మంది ఉద్యోగులకు ఈ పరీక్షలు నిర్వహించారు. ఐటిడిఎ పరిధిలోని గిరిజనసంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుళాలతో పాటు గిరిజన గ్రామాల్లో కూడ ఈ సికెల్‌సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డిఎంఅండ్‌హెచ్‌ఏ విజయపార్వతీ తెలిపారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

పాతపట్నం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



పాతపట్నం మండలం పెద్దసిద్ధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను టెక్కలి ఏబీవీపీ కార్యకర్తలు సందర్శించి విద్యార్థులతో మార్చి 18వ తేదీ నుంచి జరుగుతున్న పబ్లిక్ పరీక్షలపై ఏబీవీపీ స్టేట్ ఎగ్జిక్యూట్ మెంబర్ కొన్ని మురళి అవగాహన కల్పిస్తూ పరీక్షలకు కావల్సిన సామాగ్రిని ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెవర రామ్మూర్తి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే పాఠశాలలో ఉన్న సౌకర్యాలపై విద్యార్థులతో మాట్లాడి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొన్ని మురళి, మదన్, అరవింద్, విశ్వ, సంతోష్, సుమంత్, ఏబీవీపీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్‌తో మెరిసిన భూమిక

నరసన్నపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని అష్టలక్ష్మి ఆలయం వేదికగా జనవరి 28న శివ పంచాక్షరి నాట్య బృందంచే ప్రదర్శించబడిన జయజయ కూచిపూడి కార్యక్రమాన్ని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ వారు నమోదు చేసుకున్న సందర్భంలో పోలాకి మండలం గొల్లలవలస గ్రామానికి చెందిన చిరంజీవి నీలం రాజు భూమిక వండర్ బుక్ ఆఫ్ రికార్డులో ప్రతిభను కనబర్చి స్థానం సంపాదించుకుందని ఆమె నాట్య గురువు డాక్టర్ సిహెచ్ అజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. భూమిక వారణాశి, షిరిడి, రామేశ్వరం, విజయవాడ, కేరళలో జరిగిన జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఎన్నో బహుమతులు అందుకుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భూమిక చదువుకుంటున్న సెంట్ క్లారిటీ స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది, భూమిక తల్లిదండ్రులు నీలంరాజు, శరత్‌కుమార్ తృష్ణకుమారి దంపతులు ఆనందం వ్యక్తం చేశారు.



## ఉపాధిహామీ రోడ్డుకు భూమిపూజ

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండపల్లి పంచాయతీ ఉపాధిహామీ పథకం కింద చేపడతున్న సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ పిట్ట శశిరేఖ భూమిపూజ చేశారు. ఇందిరమ్మ కాలనీలో 5లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో పిట్ట మామయ్యరెడ్డి, పాతిర్ల వెంకటేష్, పాతిర్ల భీమారావు, ఆశి పేరయ్య, ధర్మాన వెంకటరావు, తిప్పన కూర్మయ్య, చిరంజీవి, విస్సు, దుర్గాశి దానయ్య, పటాన జోగారావు, పాతిర్ల జోగారావు, జగన్‌రెడ్డి, ఆశి శ్రీను, నెయ్యిల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

25 Glorious years
శ్రీకాకుళం వార్త



## పార్టీ ఫిరాయింపు మాజీ ఎమ్మెల్యే మాటలు నమ్మొద్దంటూ మహిళలకు పిలుపు

కొత్తూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ప్రజాతీర్పు పట్టకుండా పార్టీని ఫిరాయించి గెలిచిన పార్టీని మోసం చేసిన పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మీ దగ్గరకు ఓట్లు ఆడగడానికి వస్త ప్రతి ఒక్కరూ సూటిగా నిలదీయాలని స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠవాల ఆవరణలో స్వయం సహాయక సంఘాల మహిళలతో ఏర్పాటు చేసిన నాల్గవ విడత ఆసరా నిధుల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె గట్టిగానే ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తూరు మండలానికి సంబంధించి 1061 సంఘాలకు 1038 మంది సభ్యులకు 5.98 కోట్ల రూపాయల నాల్గవ విడత ఆసరా నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా వైకాపా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అలాగే నియోజకవర్గం పరిధిలో 125 కోట్ల రూపాయల ఆసరా నిధులు విడుదల చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో 23.98 కోట్ల రూపాయలు కొత్తూరు మండలానికి ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళా సంఘ సభ్యుల సమక్షంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.విద్యాసాగర్ ఎంపీడీఓ పి.తివిక్రమరావు, జెడ్పీటీసీ కామక భాగ్యవతి, పిఎసిఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, జిల్లా వైకాపా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావులతో సహా పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కొత్తూరు, పాతపట్నం, వైకెపి ఎపిఎంలు జనార్ధన్, మనోరత్నం, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఒక అవకాశం ఇవ్వండి.. రాజాం రూపురేఖలను మారుస్తా : తలే రాజేష్



రాజాం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

రాజాం మండలం అంతకాపల్లి గ్రామంలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని తలే రాజేష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ముందుగా గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తూ అంతకు మించి సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా తమ ఖాతాలో జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రి అని కొనియాడారు. అలాగే మరో మూడు నెలల్లో జరగబోయే ఎన్నికల్లో రాజాం నియోజకవర్గం వైసీపీ తరపున బరిలోకి దిగబోతున్న తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే రాజాం రూపురేఖలు మారుస్తానని తెలిపారు. అనంతరం 8 కోట్ల 73లక్షలరూపాయలతో నాలుగో విడత ఆసరా చెక్కులను ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చేతుల మీదుగా డ్వా క్రా మహిళలకు అందజేశారు. అనంతరం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాజాం వైసీపీ పట్టణ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, జెడ్పీటీసీ, ఎంపీపీలు, ఎంపీటీసీలు, వైఎస్సార్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేసిన సేవలే ఉద్యోగులకు గుర్తింపునిస్తాయి : ఎంపీపీ

జలుమూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ఎమ్మార్వో బి.సత్యం జలుమూరులో పని చేస్తూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బదిలీపై విజయనగరం జిల్లా గరివిడి ఎమ్మార్వోగా వెళ్లారు. చేసిన సేవలు ఉద్యోగులకు గుర్తింపునిస్తాయని ఎంపీపీ వాన గోపి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ దామోదరరావు, ఈఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు, డిటి శ్రీనివాస్, ఆర్ఐ సతీష్, నాగేశ్వరరావు, విఆర్వో రామారావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అనాథ చిన్నారులకు చేయూత



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

తేలుకుంచి గ్రామానికి చెందిన మల్లార్పు వెంకటలక్ష్మి ఇటీవల ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. ఇద్దరు ఆడపిల్లలు అనాథలుగా మిగిలారు. బెల్లుపడ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్థిక సాయం అందజేసింది. 5వేల రూపాయల నగదు, దుస్తులు, బియ్యం మరియు కిరాణా సామాగ్రిని అందజేశారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
టెక్కలి బ్రాంచ్, దోకి అనురాధ షాపింగ్ కాంప్లెక్స్, ఇందిరా గాంధీ జంక్షన్, టెక్కలి-532201.

**ఋణగ్రహీత కొరకు నోటీసు**

(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

ఋణగ్రహీత : శ్రీ తమడ మణికంఠ, తండ్రి. వాసదేవ రావు, ఇంటి నెం. 12-153, రెడ్డిక వీధి, సీతానగరం, కాస్పా నౌపద పోస్ట్, సంతబొమ్మాళి మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532211.
సహ-ఋణగ్రహీత : శ్రీ తమడ వాసుదేవ రావు, తండ్రి. లేటు రామన్న, ఇంటి నెం. 12-153, రెడ్డిక వీధి, సీతానగరం, కాస్పా నౌపద పోస్ట్ సంతబొమ్మాళి మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532211.
విషయము : మా బ్యాంక్ ఆఫ్ బరోడా, టెక్కలి బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా నుండి మంజూరు చేయబడిన ఖాతా నెం.59350600000248

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-3 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా తేది.04.01.2024 న మీకు తిరుగు రశీదులతో కూడిన డిమాండ్ నోటీసు మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మీరు చిరునామాలో లేనందున తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.26.12.2023 నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము తేది.03.01.2024 నాటికి రూ.19,40,057/- ప్లస్ వర్తించని వడ్డీ రూ.3,008.28 పై ప్లస్ జమకూడని వడ్డీ రూ.61,948.59 పై ప్లస్ తేది.04.01.2024 నుండి వర్తించని వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు పైన పేరా 1లో పేర్కొన్న విధంగా బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు**

ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, టెక్కలి నుండి పూండి రోడ్డు యొక్క ఉత్తరం వైపున, సంతబొమ్మాళి మండలం, కాస్ప నౌపడ, సీతానగరం గ్రామం యొక్క సర్వే నెం.487/19 వద్ద గల గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులోని ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ నివాసయోగ్యమైన శ్రీ తమడ వాసుదేవ రావు గారి పేరున కలదు. (రిజిష్టర్డ్ గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 2786/2018 ప్రకారం కొలతలు : తూర్పు నుండి పడమర : 24 అ॥లు ఉత్తరం వైపున & దక్షిణం వైపున - 12 అ॥లు, ఉత్తరం నుండి దక్షిణం : తూర్పు వైపున 165 అ॥లు & పడమర వైపున - 195 అ॥లు. మొత్తం విస్తీర్ణం : 360 చ॥గ॥లు. హద్దులు : తూర్పు : నీలాపు కుమార్ గారి స్లాబ్ ఇల్లు & ఖాళీ స్థలం, దక్షిణం : టెక్కలి నుండి పూండి రోడ్డు, పడమర : యగ్నరావు లింగుడు గారి జిసిబి రూఫ్ షాప్ భవనం, ఉత్తరం : నీలాపు ఆనంద్ గారి ఖాళీ స్థలం.

తేది : 02.02.2024
ప్రదేశం : టెక్కలి

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

3-2pg10exH.qxd:3-2pg10exH.qxd 1/1/02 5:47 AM Page 1



# రెండోటెస్ట్ తొలిరోజు చెలరేగిన జైస్వాల్



## 179 పరుగులతో జట్టును ఆదుకున్న యువ క్రికెటర్

## తొలిరోజు ఆరువికెట్ల నష్టానికి 336 పరుగులు

**విశాఖపట్టణం:** ఇంగ్లండ్‌తో భారత్ జట్టు ఢీకొన్న తొలిరోజు రెండో టెస్టుమ్యాచ్‌లో యువ క్రికెటర్ యశస్విజైస్వాల్ చెలరేగిపోయాడు. అద్భుతమైన సెంచరీ సాధించి జట్టుకు స్కోరు పెంచాడు. విశాఖ వేదికగా ప్రారంభం అయిన రెండో టెస్టులో మొత్తం బ్యాటర్లు సమిష్టిగా రాణించారు. భారత్‌ను ఓపెనర్ జైస్వాల్ ఆదుకున్నాడు. ఇతర బ్యాటర్లు త్వరగానే ఔట్ అవుతున్నా నిలబడి జట్టుస్కోరును 300 దాటించాడు. ఇతర బ్యాటర్లు కనీసం 35 పరుగులు కూడా చేయలేకపోయినా 22 ఏళ్ల జైస్వాల్ ఇదే పిచ్‌పై 179 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. తొలిరోజు ఆటముగిసే సరికి భారత్ ఆరువికెట్ల నష్టానికి 336 పరుగులుచేసింది. ఈమ్యాచ్ కోసం భారత్ తుదిజట్టులో మూడు మార్పులతో బరిలోకి దిగింది. కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, మహమ్మద్ సిరాజ్‌స్థానాల్లో రజత్‌పటీదార్, ముకేష్‌కుమార్, కుల్దీప్ యాదవ్‌లు సైతం జట్టులోకి వచ్చారు. ఓపెనర్లు రాణించడంతో డ్రింక్స్ సమయానికి భారత్ 40/0తో నిలిచింది. ఆ తర్వాత వెంటనే రోహిత్‌శర్మ 14 పరుగులకే ఔట్ అయ్యాడు. ఇతర బ్యాటర్లు సైతం ఇన్నింగ్స్‌ను షురూచేసినా భారీ స్కోర్లు చేయలేకపోయారు. శుభమన్‌గిల్ 34, శ్రేయస్ అయ్యర్ 27, రజత్‌పటీదార్ 32, అక్షర్‌పటేల్ 27, శ్రీకర్‌భరత్ 17పరుగులుచేసి త్వరత్వరగా ఔట్ అయిపోయారు. భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. ఇతర బ్యాటర్లు విఫలం అవుతున్నా యశస్వి మాత్రం బాధ్యతాయుతంగా బ్యాటింగ్‌చేసాడు. 151 బంతుల్లోనే మూడంకెల స్కోరుచేసిన జైస్వాల్ చివరకు అదేజోరు కొనసాగించాడు. మొత్తంగా తొలిరోజు మొత్తం ఈ యంగ్‌ప్లేయర్ క్రీజులోనే ఉన్నాడు.
257 బంతులు ఎదుర్కొని సుమారు 70కిపైగా స్ట్రైకరేటుతో 179 పరుగులుచేసాడు. తొలిరోజు ఆటముగిసేసమయానికి ఆరువికెట్ల నష్టానికి భారత్ 336 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్‌తోపాటు రవిచంద్రన్ అశ్విన్ ఐదు పరుగులతోక్రీజులో ఉన్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్‌బషీర్ రెండు, రెహాన్ అహ్మద్ రెండు జేమ్స్ ఆండర్సన్ ఒకటి, టామ్ హార్ట్లీ ఒక వికెట్‌తీసారు.



## అండర్19లో టీమిండియా క్రికెటర్ల జోరు!

**బ్లూఫోంటీన్:** దక్షిణాఫ్రికాలో జరుగుతున్న అండర్19 ప్రపంచకప్ టీమ్‌లో భారత్ ఆటగాళ్లు జోరు చూపిస్తున్నారు. మెగా టోర్నీలో ఇప్పటివరకూ అజేయంగా కొనసాగుతున్న భారత్‌నేపాల్‌తో శుక్రవారం జరిగిన సూపర్‌సిక్స్ మ్యాచ్‌లో కూడా చెలరేగింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ కెప్టెన్ ఉదయ్ సహారన్ 100, సచిన్‌దాస్ 116 సెంచరీలతో కదం తొక్కడంతో నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 297 పరుగులుచేసింది. భారత ఇన్నింగ్స్‌లో ఆదర్శసింగ్ 21, అర్షిన్‌కులకర్ణి 18, ప్రియాన్షు మోలియా 19 పరుగులుచేసి ఔట్‌కాగా ఈ టోర్నీలో రెండు సెంచరీలు ఒకఅర్ధసెంచరీచేసి లీడింగ్‌రన్ స్కోరర్‌గా కొనసాగుతున్న చిచ్చరపిడుగు ముషీర్‌ఖాన్ తొమ్మిది పరుగులతో అజేయంగా నిలిచాడు. నేపాల్ బౌలర్లలో గుల్షన్‌షా మూడు వికెట్లు తీయగా ఆకాశ్‌చాంద్ ఒక వికెట్‌తీసాడు. ఈమ్యాచ్‌లోగెలిస్తే యువభారత్ దర్జాగా సెమీస్‌కు చేరుతుంది. మరో రెండు సూపర్‌సిక్స్ మ్యాచ్‌ల్లో దక్షిణాఫ్రికా, శ్రీలంక, ఆస్ట్రేలియా వెస్టిండీస్‌జట్లు తలపడుతున్నాయి. శ్రీలంకతో జరుగుతునన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత ఓవర్లలో ఎనిమిది వికెట్లనష్టానికి 232 పరుగులుచేసింది. ప్రిటోరియస్ 71, రీలే నార్టన్ 41 నాటౌట్‌గా రాణించారు. లంక బౌలర్లలో విశ్వలాహిరు, తిరుపతి, వడుగే తలోరెండు వికెట్లు తీసారు. విండీస్‌తో జరుగుతున్న మరో సూపర్‌సిక్స్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 227 పరుగులుచేసింది. సామ్ కొన్‌స్టాస్ 108తో కదం తొక్కాడు. విండీస్ బౌలర్లలో ఎడ్వర్డ్స్ 3, థోర్న్ రెండు వికెట్లుతీసారు.



## ఇద్దరు దిగ్గజ ఫుట్‌బాలర్ల
# జట్లమధ్య ఫ్రెండ్లీ మ్యాచ్

**రియాద్:** ఫుట్‌బాల్‌లో ఇద్దరుదిగ్గజాలు ప్రాతినిధ్యం వహిస్తున్న క్లబ్‌లమధ్య నిన్న ఫ్రెండ్లీమ్యాచ్ జరిగింది. రియాద్‌లోజరిగిన ఈమ్యాచ్‌లో ఆర్జెంటీనా స్టార్ లియోనల్ మెస్సీ, పోర్చుగల్ ఐకాన్ క్రిస్టియానో రొనాల్డోప్రాతినిధ్యం వహిస్తున్న ఇంటర్‌మయామీ(అమెరికా) అల్‌నస్రన్(సౌదీ అరేబియా) జట్లు పోటీపడ్డాయి. ఈ మ్యాచ్‌లో రొనాల్డోజట్టు ఆల్‌నస్ర్ మెస్సీ జట్టు ఇంటర్ మయామీపై 6-0 గోల్స్‌తేడాతో విజయం సాధించింది. గాయం కారణంగా క్రిస్టియానో రొనాల్డో ఈమ్యాచ్ మొత్తంలో పాల్గొనలేదు. మెస్సీ మాత్రం కాసేపు అభిమానులను అలరించాడు. సమయపరిమితి నిబంధన కాంణంగా మెస్సీగేమ్ చివరిలో కొద్దినిమిషాలు మైదానంలో కనిపించాడు.
రొనాలోనడమెస్సీ ఆడకపోయినా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఫుట్‌బాల్‌ఫ్యాన్స్ ఈమ్యాచ్‌ను ఎంతో ఆసక్తితో తిలకించారు. రొనాల్డో స్టాండ్స్‌లో కూర్చుని మ్యాచ్‌వీక్షించాడు. మ్యాచ్ జరుగుతున్న సమయంలో రొనాల్డో మెస్సీ ముఖాల్లోని హావభావాలకు సంబంధించిన విడియోలు ఫోటోలు నెట్‌లో హాల్‌చల్‌చేసాయి. ఈమ్యాచ్‌లో అల్‌నస్ర్ ఆటగాడు బ్రెజిల్‌కు చెందిన టలిస్క హ్యాట్రిక్‌గోల్స్ సాధించగా టెల్లెస్ ఆక్టేవియో, లాపోర్టే తలో గోల్ కొట్టారు.

## ఒలింపిక్స్ టార్చ్‌బేరర్‌గా
# అభినవ్‌బింద్రా



**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్‌లో బంగారు పతకంతో చరిత్రసృష్టించిన షూటర్ అభినవ్‌బింద్రాకు అరుదైన గౌరవం దక్కింది. ఈఏడాది పారిస్ విశ్వ క్రీడల్లో బింద్రా భారత టార్చ్ బేరర్‌గా ఎంపికయ్యాడు. ప్రస్తుతం అథ్లెట్స్ కమిషన్ ఆఫ్‌ది ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ సభ్యుడిగా ఉన్న బింద్రా ఒలింపిక్‌జ్యోతిని వెలిగించనున్నాడు. ఈ గౌరవం దక్కడంతో ఈ మాజీ షూటర్ పట్టలేనంత సంతోషంలో ఉన్నాడు. పారిస్ ఒలింపిక్స్‌లో టార్చ్ బేరర్‌గా ఎంపికయినందుకు చాలా హ్యాపీగా ఉంది. ఒలింపిక్ జ్యోతి శాంతి పట్టుదలకు ప్రతీక. ఈ కాగడా మనందరి ఐక్యత, కలలకు ప్రతిరూపంగా ఉంటుంది.
ఈ గౌరవం నిజంగా చాలా గొప్పది అని బింద్రా తన సోషల్‌మీడియా హ్యాండిల్‌పై పోస్టుపెట్టాడు. ఈజ్యోతిని ఒలింపియాలో మొదట వెలిగిసానతరు. తర్వాత ఆదేశంలో ముగిసాక ఆజ్యోతిని సముద్ర మార్గం గుండా పెద్ద ఓడలో ఫ్రాన్స్‌కు తరలిసానతరు. ఏప్రిల్ 16 నుంచి జులై 26 వరకూ ఒలింపిక్ టార్చ్ రిలే జరగనుంది. ఈ రిలేలో బింద్రా ఒలింపిక్ కాగడానున వెలిగించనున్నాడు. 68 రోజులపాటు జరిగే ఈ రిలే వివిధ దేశాలకు చెందిన పదివేలమంది అథ్లెట్లు పాల్గొంటారు. 2018 బీజింగ్ ఒలింపిక్స్‌లో బింద్రా రికార్డుసాధించాడు. 10 మీటర్లఎయిర్‌పిస్టల్ విభాగంలో స్వర్ణపతకంతో మువ్వన్నెల జెండాను రెపరెపలాడించాడు. వెండిపతకంతో రాజ్యవర్ధన్‌సింగ్‌రాతోడ్ నెలకొల్పిన రికార్డునుబ్రేక్‌చేసాడు. జులై 26వ తేదీన పారిస్‌లో ఒలింపిక్స్ షురూ అవుతున్నాయి. ఆగస్టు 11వ తేదీ ఈ మెగా టోర్నీ ముగుస్తుంది.

## ఆమూడు టెస్టులకూ కోహ్లీ అనుమానమే!



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో తొలి రెండు టెస్టులకు వ్యక్తిగత కారణాలతో దూరమైన టీమిండియా స్టార్ బాసయటర్ విరాట్‌కోహ్లీ మిగిలిన మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడా అన్నది సందేహంగానే ఉంది. కోహ్లీప్రస్తుతం భారత్‌లో లేడని, చివరి మూడు టెస్టుల్లో ఆడేది అనుమానమేనని ఫ్యాన్స్ చెపుతున్నారు. ఇంగ్లండ్‌తో తొలి టెస్టులో ఓటమి, మరోవైపు గాయాల బెడద టీమిండియాను కలవర పెడుతున్నాయి. ఇప్పటికే కెఎల్‌రాహుల్, జడేజాలు జట్టుకు దూరం అయ్యారు. కోహ్లీ మిగతా మ్యాచ్‌లకు అందుబాటులోకి రాకపోతే టీమిండియాకు పెద్ద లోటే. తొలిరెండు టెస్టులకు గాయం వల్లఎంపికకాని షమీ ఎప్పుడూ అందుబాటులోకి వచ్చేదీ తెలియడంలేదు. మిగిలిన సిరీస్‌కోసం జడేజా తిరిగి జట్టులోకి రావడం కూడా అనుమానమే అని అంటున్నారు. ఇంగ్లండ్‌తో రెండో టెస్టు విశాఖలోనరపారంభం అయింది. తుదిజట్టులో సర్ఫరాజ్‌కు అవకాశం దక్కలేదు. రజత్‌పటీదార్ అరంగేట్రంచేసాడు. యశస్వి సెంచరీతో ఆకట్టుకున్నాడు. తొలిటెస్టులో ఓటమి పాలయిన టీమిండియా సిరీస్‌లో వెనకబడి పోకుండా ఉండాలంటే ఈ టెస్టులో గెలిచి తీరాలి.

# వాణిజ్యం

## ఈక్విటీల్లో ఒక్కనెలలోనే 3.01 బిలియన్ డాలర్లు విత్‌డ్రా

**ముంబై, , ఫిబ్రవరి 2:** స్టాక్ మార్కెట్లలో జనవరి నెలలోనే 301 కోట్ల డాలర్ల ఈక్విటీ వాటాలను విక్రయించడం వల్ల మార్కెట్లలో ఒత్తిడిపెరిగింది. ఇన్వెస్టర్లు జాగ్రత్తగా ట్రేడింగ్ చేస్తూ లాభాల స్వీకరణకే మొగ్గుచూపిస్తున్నారు. మొత్తంగా చూస్తే ఇన్వెస్టర్లు 2023లో 21.4 బిలియన్ డాలర్ల విలువైన వాటాలకు పెట్టుబడులు పెట్టారు. గడచిన మూడేళ్లలో అత్యంత ఎక్కువ మొత్తం ఈక్విటీ మార్కెట్లలోకి వచ్చింది. దీన్నిబట్టి చూస్తే 40శాతం విదేశీ పెట్టుబడులు చివరి రెండునెలల్లోనే వచ్చినట్లు తెలుస్తోంది. బెంచ్‌మార్క్ సెన్సెక్స్ కూడా 19శాతానికిపైగా లాభాలబాటన పడింది. వరుసగా ఎనిమిదో సారి మార్కెట్లు భారీ ఎతున లాభాలు చవిచూసాయి. చైనాకు విదేశీ నిధుల రాక తగ్గడం ఆ ప్రభావం కాస్తా భారత్ మార్కెట్లకు వరంగా మారడంతోజనవరిలో పెట్టుబడులు కొన్ని విత్‌డ్రా అయినా ఏడాది మొత్తంగా చూసుకుంటే విదేశీ పెట్టుబడులు భారీగా సమకూరాయి. విదేశీ ఇన్వె స్టర్లు ఒక్క జనవరి నెలలో మాత్ర మే అమ్మకాలు జరిపారు. ఎందుకంటే అమెరికా ట్రెజరీ రాబడులు పెరుగుతున్నాయి. అందు లోనూ యుఎస్ ఫెడ్ రిజర్వు మార్చిలో వడ్డీరేట్ల కోత ఉండవచ్చన్న అంచనా లతో పెట్టుబడులన్నింటినీ ఇతర విభాగాలకు మళ్లించారు. వీటికితోడు భౌగోళిక ఉద్రిక్తతలు కూడా ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ట్రేడింగ్ జరిపేందుకు కారణం అవు తున్నాయి. డిసెంబరులో కొంత మేర పెట్టుబడులు తగ్గినా విదేశీ ఇన్వెస్టర్లు 66,135 కోట్లవరకూ పెట్టుబడులు ఏడాది మొత్తంగా ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టడంతో కొంతమేర రికవరీ అయింది. సంస్థాగత విదేశీ ఇన్వెస్టర్లు 25,744 కోట్లరూపాయలు జనవరిలో విత్‌డ్రా చేసారు. ఒక ఏడాదిలో ఇంత పెద్దభారీ మొత్తం విత్‌డ్రాచేయడం ఇదే మొదటి సారని జాతీయ సెక్యూరిటీ డిపాజిటరీ నివేదికలు చెపుతున్నాయి. విదేశీ ఇన్వెస్ట ర్లు గడచిన రెండేళ్లుగా ఒక్క జనవరిలో నే పెట్టుబడులను విత్‌డ్రా చేస్తున్నారు. ఎఫ్‌పిఐలు 28,252 కోట్ల రూపాయల వరకూ గత ఏడాది జనవరిలో విత్‌డ్రా చేసారు. అదే ధోరణి 2022లో కూడా కొనసాగింది. ఆ ఏడాది 33,303 కోట్లు ఈక్విటీ మార్కెట్లనుంచి విత్‌డ్రాచేసా రు. ఇతరవర్ధమాన మార్కెట్లతో పోలిస్తే భారత్‌లోనే జనవరిలో ఎక్కువ పెట్టు బడులను విత్‌డ్రా చేసుకున్నారు. ఒక్కనెలలోనే 3.14 బిలియన్ డాలర్లవరకూ విత్‌డ్రా అయినట్లు మార్కెట్ నిపుణులు అంచనావేసారు. వాస్తవానికి భారత్‌కు విదేశీపోర్టుఫోలియో పెట్టుబడులు భారీమొత్తంలో వస్తుంటాయి. థాయిలాండ్, ఫిలిప్పైన్స్, ఇండోనేసియా, మలేసియా, వియత్నాం దేశాల్లో విదేశీ ఇన్వె స్టర్లు ఎక్కువశాతంవాటాలు విక్రయిస్తుంటారు. కరెన్సీ మార్కెట్లలో ఎఫ్‌పిఐలు ఎక్కువ విక్రయిస్తున్నారు. ఆటోమొబైల్, ఆటో విడిభాగాలు, మీడియా వినోదరంగం, ఐటి రంగాల్లోనే ఎక్కువ విత్‌డ్రాచేసుకుంటున్నారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 440 పాయింట్లు పెరిగి 72,085 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 156పాయింట్లు పెరిగి 21,853 పాయింట్ల వద్ద నిలిచింది. బిఎస్‌ఇ 30 ఇండెక్స్‌లో పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, టిసిఎస్, జెఎస్‌డబ్ల్యూ, విప్రో, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, సన్ ఫార్మా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, నెస్లే ఇండియా, టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఏసియన్ పెయింట్స్, ఎస్‌బిఐఎన్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐసిఐసిఐ బాంకు, మారుతి సుజుకి, టైటాన్ కంపెనీ, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అలాగే వాహనాల ధరలను కూడా పెంచింది. టాటా మోటార్స్ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో నికరలాభం, ఆదా యంలో బలమైన వృద్ధిని చూసే అవకాశం ఉండడంతో టాటా మోటార్స్ షేర్లు పెరిగాయి. అక్టోబరు-డిసెంబరు కాలానికి ఎంఫాసిస్ ఏకీకృత నికర లాభం రూ.373.6 కోట్ల రూపాయలుగా నమోదు చేసింది. బలహీనమైన ఆపరేటింగ్ నంబర్ల కారణంగా గత త్రైమాసికంతో పోలిస్తే 4.7శాతం పడిపోయింది. ఈ త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం వరుసగా 1.9శాతం పెరిగి 3,338 కోట్ల రూపాయలకు చేరుకుంది. పేటిఎం షేర్లు శుక్రవారం కూడా భారీగా పడిపోయాయి. స్టాక్ 20శాతం పడిపోయి లోయర్ సర్క్యూట్‌కు చేరింది. డాలర్, ట్రెజరీ దిగుబడులు తిరోగమించడంతో శుక్రవారం బంగారం ధరలు పెరిగాయి. స్పాట్ బంగారం 0.1 శాతం పెరిగి ఔన్స్‌కు 2,056కి చేరుకుంది. బులియన్ ఈ వారంలో ఇప్పటి వరకు దాదాపు రెండు శాతం పెరిగింది.



## కేంద్రానికి ఆర్‌బిఐ రూ.87వేల కోట్ల డివిడెండ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** కేంద్ర ప్రభుత్వానికి యేటా భారీ డివిడెండ్ చెల్లించేందుకు ఆర్‌బిఐ బ్యాంకు ఆఫ్ ఇండియా ముందుకొస్తునే ఉంటుంది. తమ వద్ద ఉన్న మిగులు నిధుల నుంచి రూ.87,416 కోట్లు డివిడెండ్‌గా చెల్లించేందుకు ఆర్‌బిఐ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ బృందం గతేడాది మే నెలలో ఆమోదం తెలిపింది. 2022తో పోలిస్తే ఈ మొత్తం మూడింతలు అధికం కావడం విశేషం. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనూ ఆర్‌బిఐ, ప్రభుత్వ ఫైనాన్షియల్ సంస్థలనుంచి రూ.1.02 లక్షల కోట్ల డివిడెండ్ రానుందని బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో రూ.1.04 లక్షల కోట్ల డివిడెండ్ ఆదా యాన్ని ప్రభుత్వం పొందే అవకాశం ఉంది. ఇది కిందటేడాది బడ్జెట్‌లో వేసిన అంచనా రూ.48వేల కోట్ల కంటే చాలాఎక్కువ. సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ (సిపిఎస్‌ఇ)ల నుంచి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.43 వేల కోట్ల డివిడెండ్ ఆదాయం వస్తుందని బడ్జెట్ అంచనా వేసింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బిఐ, ప్రభుత్వ ఫైనాన్షియల్ సంస్థల నుంచి రూ.39,961 కోట్ల డివిడెండ్‌ను కేంద్రం అందుకుంది. మొత్తంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్‌బిఐ, ప్రభుత్వ బ్యాంకులు, ఇతర గవర్నమెంట్ కంపెనీల నుంచి కేంద్రానికి రూ.1,54,407 కోట్ల డివిడెండ్ ఆదాయం రాబో తుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం 2024-25లో ఈ మొత్తం డివిడెండ్ రూ.1.50 లక్షల కోట్లు అందుతుందని తెలిసింది.



## ఆటోమొబైల్ సేల్స్‌లో మారుతి హవా!

**ముంబై,, ఫిబ్రవరి 2:** ప్యాసింజర్ కార్ల అమ్మకాల్లో జనవరి నెలలో వివిధ కంపెనీలు కొంతమేర మెరుగుపడ్డాయి.. దేశంలోనే అతిపెద్ద కంపెనీగా ఉన్న మారుతి సుజుకి 13.2శాతం అమ్మకాలు పెంచుకోగలిగింది. అమ్మకాలు పెరగడాన్ని బట్టిచూస్తే వినియోగదారుల్లో ఎక్కువ కొనుగోలు ఆసక్తి పెరుగుతున్నట్లు తెలుస్తోంది. సుమారు 50శాతానికిపైగా కార్ల కొనుగోళ్లపై ఆసక్తి పెరిగిందని దీనివల్ల ఆటోమొబైల్ రంగంలో ఆర్థిక పరిపుష్టి కూడా పెరుగుతున్నట్లు ఈ రంగ నిపుణులు చెపుతున్నారు. జనవరి నెలలో మారుతిసుజుకి విక్రయాలు 13.2శాతం పెరిగి 1,66,802 యూనిట్లు దేశీయ మార్కెట్లలోనే నవిక్రయించింది. పోటీ సంస్థ హుండై కూడా 14శాతం అమ్మకాలు పెంచుకోగలిగింది. 57,115 యూనిట్లను విక్రయించింది. అదేవిధంగా టాటా మోటార్లు కూడా 12శాతం అమ్మకాలు పెంచుకుంది. జనవరిలో 54,033 యూనిట్లు విక్రయించినట్లు ప్రకటించిన సంస్థ గత ఏడాది ఇదే జనవరిలో 48,289 యూనిట్లు విక్రయించింది. అలాగే మహీంద్రా అండ్ మహీంద్ర ఎస్‌యువి ప్రత్యేకత ఉన్న కంపెనీ మొత్తంగా అమ్మకాలు 31శాతం పెరిగాయి. 43,068 యూనిట్లకు పెరిగింది. టయోటా కిర్లోస్కర్ మోటార్స్ కూడా నెలవారీ యూనిట్లు 92శాతం పెరిగాయి. 24,609 యూనిట్లు విక్రయించింది. ఈ ఏడాది మార్కెట్లను మరింతగా విస్తరించాలని చూస్తోంది. దీర్ఘకాలిక వృద్ధిపై కంపెనీ ఎక్కువ ఫోకస్ పెంచింది. హోండా కార్లలో అమ్మకాలు 11శాతం వార్షిక వృద్ధిని నమోదుచేసింది. 8681 యూనిట్లు విక్రయించింది. కొత్తమోడళ్ల రాక తమకు మార్కెట్ వాటాను పెంచిందని కంపెనీ అధిపతులు పేర్కొంటున్నారు. గత ఏడాదితోపోలిస్తే ఈ ఏడాది జనవరిలో మొత్తంగా కీలకమైన ఆటోమొబైల్‌కంపెనీలన్నీ కూడా కార్ల అమ్మకాల్లో వృద్ధిని నమోదుచేసాయని ఆటోమొబైల్ ఉత్పత్తిదారుల సంఘాల సమాఖ్య సియామ్ పేర్కొంటోంది.



## 'పేటిఎం పనిచేస్తోంది'..యూజర్లకు సంస్థ సిఇఒ భరోసా..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆంక్షల వల్ల పేటిఎం కార్యకలాపాలపై ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో సంస్థ వ్యవస్థాపకుడు విజయ్‌శేఖర్ శర్మ స్పందించారు. పేటిఎం పనిచేస్తోందని, ఫిబ్రవరి 29 తర్వాత యధావిధిగా కొనసాగుతుందని శుక్రవారం 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. 'పేటిఎంకు మద్దతుగా నిలుస్తున్న ప్రతి వినియోగదారుడికీ సెల్యూట్ చేస్తున్నా. ప్రతి సవాల్‌కూ ఓ పరిష్కారం ఉంటుంది. నిబంధనలకు లోబడి దేశానికి సేవ చేసేందుకు కట్టుబడి ఉన్నాం. చెల్లింపుల వ్యవస్థలో భారత్ తీసుకొస్తున్న వినూత్న ఆవిష్కరణలకు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు లభిస్తూనే ఉంటాయి' అని విజయ్ శేఖర్ వ్యాఖ్యా నించారు. ఈ నెల 29 తర్వాత డిపాజిట్లు స్వీకరిం చొద్దని, వాలెట్‌లు- ఫాస్ట్ ట్యాగ్‌లు టాప్‌అప్ చేయొద్దంటూ పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. అయితే దీనివల్ల ప్రస్తుతం రుణాలు, బీమాపంపిణీ, ఈక్విటీ బ్రోకింగ్ లాంటి ఆర్థిక సేవలపై ప్రభావంఉండదని పేటిఎం గురువారం స్పష్టం చేసింది. పేటిఎం క్యూఆర్, పేటిఎం సౌండ్ బాక్స్, పేటిఎం కార్డుమెషీన్ లాంటి ఆఫ్‌లైన్ మర్చంట్ పేమెంట్ నెట్‌వర్క్‌సేవలు యధాతథంగానే కొనసాగుతా యని, కొత్త ఆఫ్‌లైన్ మర్చంట్స్‌ను నియమించుకుంటామని తెలిపింది. పిపిబిఎల్‌పై ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో వన్97 కమ్యూనికేషన్స్ షేరు వరుసగా రెండోరోజు శుక్రవారం కుదేలైంది. బిఎస్‌ఇలో 20శాతం క్షీణించి రూ.487.05 వద్ద లోయర్ సర్క్యూట్‌కు చేరింది. ఎన్‌ఎస్‌ఇలోనూ 20శాతం క్షీణించి రూ.487.20కి చేరింది. ఫలితంగా పేటిఎం మార్కెట్ విలువ 30,941.15 కోట్ల రూపాయలకు పరిమిత మైంది.



## శాంసంగ్‌ను దాటేసిన ఆపిల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** ఆపిల్ సంస్థ తాజాగా త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ఈ సందర్భంగా కంపెనీ సిఇఒ టిమ్ కుక్ భారత్‌లో కంపెనీ పనితీరుపై స్పందించారు. ఆదాయపరంగా గత త్రైమాసికాల రికార్డును అధిగమించినట్లు తెలిపారు. ఇది భారత్‌లో ఆపిల్ ఉత్పత్తులకు పెరుగుతున్న ఆదరణను సూచిస్తుందన్నారు. ఆదాయంలో శాంసంగ్‌ను ఆపిల్ దాటేసిందని కొద్దిరోజుల క్రితం కౌంటర్ పాయింట్ అనే టెక్నాలజీ మార్కెట్ రీసెర్చ్ సంస్థ వెల్లడించింది. దీనిపై తాజాగా టిమ్ స్పందించారు. 'అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో కంపెనీ రెండెంకెల వృద్ధిని సాధిస్తోంది. మలేసియా, మెక్సికో, ఫిలిప్పీన్స్, పోలండ్, తుర్కియే, ఇండోనేషియా, సౌదీ అరేబియా, చిలీ సహా భారత్‌లోనూ డిసెంబరు త్రైమాసికంలో ఆపిల్ అమ్మకాలు రికార్డుస్థాయిలో జరిగాయి' అని తెలిపారు. గత యేడాదిలో కోటి యూనిట్ల సరఫరాతో తొలిసారిగా ఆదాయపరంగా అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. కొన్నేళ్లుగా భారత్ మార్కెట్‌పై దృష్టిసారించిన ఆపిల్ ఢిల్లీ, ముంబై నగరాల్లో స్టోర్‌లను ప్రారంభించింది. 2027 నాటికి మరో మూడు చోట్ల ఏర్పాటు చేయనుంది. అమెరికా, యూరప్ తర్వాత ఆసియా ప్రాంతంలో ఆపిల్ రిటైల్ మార్కెట్‌ను విస్తరించాలనే లక్ష్యంతో వీటిని నెలకొల్పనున్నట్లు కంపెనీ తెలిపింది.



## ఇండిగో నికరలాభం రూ.2998 కోట్లు

**ముంబై, ఫిబ్రవరి :** ప్రైవేటు రంగంలోని విమానయాన సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ నికరలాభాలు వరుసగా మూడో త్రైమాసికంలో మార్కెట్ నిపుణుల అంచనాలు అధిగమించాయి. ఇండిగో నికరలాభం 19శాతం పెరిగి 2998 కోట్ల రూపాయలు నమోదయింది. మార్కెట్ నిపుణులు అంచనాలప్రకారం చూస్తే 2519 కోట్ల రూపాయలు ఉంటుందన్న అంచనాలు మరింతపెరిగి 2998కోట్లకు లాభాలను చేర్చింది. రాబడులు 30శాతం పెరిగి 19,452కోట్లకు చేరాయి. అదే మార్కెట్‌సర్వేల్లో 18,266 కోట్ల వరకూఉన్నాయి. పన్నుల చెల్లింపులకుముందు లాభాలు 40శాతం పెరిగి 5200కోట్లుగా ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.